ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
సోమవారం 28 ఆగస్టు 2017 | 16



పట్టపగలే దందా ఇసుక లూటీ



- ముద్దుర్తి వద్ద పెనాలతో తరలింపు
- పలు గ్రామాల నుంచి యథేచ్ఛగా రవాణా
- అధికారుల హెచ్చరికలు బేఖాతర్

ముద్దుర్తి వద్ద శారద నుంచి పెనాలతో ఇసుక తరలిస్తున్న దృశ్యం

చోడవరం: ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామంటూ జిల్లా యంత్రాంగం చేస్తున్న హెచ్చరికలు క్షేత్రస్థాయిలో గాలిలో కలిసిపోతున్నాయి. ఒక పక్క జిల్లాలో అధికారులు ఇసుక తవ్వకాల నిరోధానికి సమావేశాలు నిర్వహిస్తుంటే మరోవంక ... మిగతా 6వ పేజీలో



గవరవరం వద్ద టైరుబండ్లతో ఇసుక తవ్వుతున్న దృశ్యం

అనకాపల్లిలో కోర్టు భవన సముదాయం ప్రారంభం



అనకాపల్లిలో కోర్టుల ప్రారంభోత్సవానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డికి గౌరవ వందనం సమర్పిస్తున్న దృశ్యం

.... వివరాలు 3వ పేజీలో

పరిహారం.. పరిహాసం..



విశాఖ-చెన్నై కారిడార్ కోసం ప్రభుత్వం సేకరించిన జిరాయితీ భూములివే


భూములిచ్చి 13 నెలలు

- అడిగితే ఇదిగో అదిగో అంటున్నారు
- కారిడార్ కోసం భూములిచ్చిన రైతులు గగ్గోలు
- అప్పులకు వడ్డీ కట్టలేకపోతున్నామంటూ ఆవేదన
- ఇంకా రూ.250 కోట్ల బకాయిలు
- ఒక రొయ్యల పరిశ్రమ భూములపై అధికారుల అమితాసక్తితో పరిహారం పంపిణీ
- నిధులు మంజూరుకాకపోవడం వల్లే ఆలస్యం : ఎస్‌డీసీ సత్తిబాబు

విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఓ పరిహాసంగా మారింది. తమకు జీవనాధారమైన భూములను పరిశ్రమల కోసం ధారపోసి 13 నెలలుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. అధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. చెల్లించిన వారికి చెల్లించగా ఇంకా 1360 ఎకరాలకు సంబంధించి దాదాపు రూ.250 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉంది. ... సెంటర్‌స్ప్రెడ్‌లో

కొరవడిన చైతన్యం





ఫలించని స్పెషల్ డ్రైవ్

- ముందుకు రాని యువత
- జిల్లాలో మందగించిన ఓటర్ల నమోదు
- 35,150 మంది మాత్రమే దరఖాస్తు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం) జిల్లాలో ఓటరు నమోదుకు స్పందన కొరవడింది.. యువ ఓటర్లను జాబితాలో చేర్చేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌కు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదనే చెప్పాలి. జిల్లాలో పెద్ద సంఖ్యలో యువ ఓటర్లున్నా జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడం లేదని ఎన్నికల కమిషన్ గుర్తించింది. జిల్లాలో నగరంతోపాటు మొత్తం 43 మండలాల్లో మొత్తం 1.10 లక్షల మంది ... మిగతా 6వ పేజీలో

ఇద్దరు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయి అవార్డు



వై.జి.ఎస్. చక్రవర్తి

5న రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరణ 14



గొట్టేటి రవి

లై డిటెక్టర్‌పైనే ఆశలు

- రికార్డుల ట్యాంపరింగ్, పాస్ పుస్తకాల తయారీపై నోరు విప్పని సర్వేయర్ గణేశ్వరరావు
- పాలీగ్రాఫ్ పరీక్షలకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి దర్యాప్తు అధికారుల లేఖ
- విశాఖలో తొలి ప్రయోగం
- నేటితో ముగియనున్న సిట్ గడువు
- మరో నెల, రెండు నెలలు పొడిగించే అవకాశం?

6



గణేశ్వరరావు

అన్ని రంగాలకు విశాఖ అనుకూలం

ప్రసంగిస్తున్న సయ్యద్‌నా ముఫద్దాల్ సైపుద్దీన్

విశాఖపట్నం : విశాఖ నగరం ఆధ్యాత్మికతతోపాటు అన్ని రంగాలకూ అనుకూలమని బొహ్రా మతస్థుల గురువు సయ్యద్‌నా ముఫద్దాల్ సైపుద్దీన్ పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా విశాఖ విచ్చేసిన సైపుద్దీన్ ఆదివారం ముబారక్ కాలనీలోని మొహ్మదీ మసీద్‌లో ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ నగరాల్లో ఒకటిగా విశాఖపట్నం నిలుస్తుందని తెలిపారు. సహజ సిద్ధమైన పోర్టు, వ్యాపార అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు పుష్కలమైన అవకాశాలున్నాయని, దీనిని బొహ్రా కమ్యూనిటీ వినియోగించుకోవాలని సూచించారు. దేశంలో విశాఖ క్లీన్ సిటీగా పేరుగాంచిందని గుర్తుచేశారు. దేశంలో వున్న బొహ్రాలు విశాఖలో పెట్టుబడులు పెట్టాలని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకం కావాలని సూచించారు. అనంతరం బొహ్రా మతస్థులు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ముబారక్ కాలనీలో వున్న పలువురు ఇళ్లలో ఏర్పాటు చేసిన ప్రార్థనా కార్యక్రమాల్లో సైపుద్దీన్ పాల్గొన్నారు.

అవి బదిలీలు కావు...

నాన్‌ఫోకల్ మార్పులు

విశాఖపట్నం: విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనిమిది మందిని ఒకేసారి బదిలీ చేసినట్టు పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని, ఎవరినీ బదిలీ చేయలేదని రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ టి.సరోజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల శాఖలో బదిలీలపై నిషేధం వుందని ఆమె వివరించారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు చేసినపుడు రూ.2.21 లక్షల నగదు దొరకడం, కేసు నమోదు కావడం, ఈ కార్యాలయంలో అవినీతిపై పత్రికల్లో సీరియల్ వార్తలు రావడంతో సిబ్బందిని బదిలీ చేయడానికి ప్రత్యేక అనుమతి కోరుతూ ఉన్నతాధికారులకు లేఖ రాశామన్నారు. అక్కడి నుంచి ఎటువంటి ఉత్తర్వులు రాకపోవడం, ఇక్కడ రోజువారీ కార్యక్రమాల నిర్వహణ ఇబ్బందిగా మారడంతో తప్పనిసరి స్థితిలో ఎనిమిది మందిని వేర్వేరు ప్రాంతాల్లో నాన్‌ఫోకల్ ఏరియాకు తాత్కాలికంగా మారుస్తూ చర్యలు తీసుకున్నామన్నారు.

ఈపీడీసీఎల్ పొదుపు మంత్రం

ఈపీడీసీఎల్ పొదుపు మంత్రాన్ని జపిస్తోంది. వినియోగదారుల్లో చైతన్యాన్ని పెంపొందించడమేకాక విద్యుత్ పొదుపు చేసేందుకు అవసరమైన ఉపకరణాల సరఫరా కూడా ప్రారంభించింది. ముఖ్యంగా లైట్లు, ఫ్యాన్లు వంటి అత్యవసర వినియోగసాధనాల అమ్మకానికి ప్రత్యేక స్టోర్ నడుపుతోంది. ప్రముఖ కంపెనీల ఉత్పత్తులను అమ్మడమే కాక గ్యారంటీ కూడా లభిస్తుండడంతో వినియోగదారులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు.

విద్యుత్ ఆదా చేసేందుకు మార్గాల అన్వేషణ



విద్యుత్ ఉపకరణాల పంపిణీ ప్రయత్నం ప్రారంభం ● లైట్లు, ఫ్యాన్లు అమ్మకానికి ప్రత్యేక స్టోర్

కంపెనీ ఉత్పత్తుల విక్రయంతో మంచి డిమాండ్ ● గ్యారంటీ కూడా లభిస్తోందని ప్రకటన ● సద్వినియోగం చేసుకోవాలని అధికారుల సూచన

సీతమ్మధార, ఆగస్టు 23: విద్యుత్ పొదుపు ఇప్పుడు ప్రతి ఒక్కరి నినాదం. ఓ వైపు వినియోగించే గృహోపకరణాల సంఖ్యతోపాటు విద్యుత్ వినియోగం పెరుగుతోంది. దీంతో నెలయ్యేసరికి బిల్లు మోత తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో వీలైనంత వరకు విద్యుత్ పొదుపు ఒక్కటే మార్గంగా అంతా భావిస్తున్నారు. ఇందుకు సహకరించేలా ఈపీడీసీఎల్ పలు గృహోపకరణాలను విక్రయిస్తోంది. ముఖ్యంగా ప్రతిఒక్కరూ వినియోగించే ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, బల్బుల స్థానంలో ఎల్ఈడీ పరికరాల అమ్మకానికి ప్రత్యేక స్టోర్ నడుపుతోంది. విద్యుత్ ఆదాతోపాటు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు ఫ్యాన్లు, బల్బులు అందించడమేకాకుండా విద్యుత్‌ను చాలావరకు ఆదా చేసుకోవచ్చు. సీతమ్మధార ఈపీడీసీఎల్ కార్యాలయం పక్కనే ఉన్న సెక్షన్ ఆఫీస్‌లో ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అమ్మకాలను నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటుచేసి విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. నిత్యం ఇంటిలో ఉపయోగించే ఫ్యాన్ కంటే ఈఈఎస్ఎల్ అందించే ఫ్యాన్లను వినియోగిస్తే 33 శాతం, ఎల్ఈడీ బల్బులు వినియోగిస్తే 80 శాతం, ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ వినియోగిస్తే 50 శాతం విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు.



నగరంలోని ఈపీడీసీఎల్ కార్యాలయంలో ఎనర్జీ ఎఫిషియంట్ ఫ్యాన్‌లు, ఎల్ఈడీ లైట్ల అమ్మక కేంద్రం

లభించే సెంటర్లు

నగరంలోని సీతమ్మధారలో గల ప్రధాన కార్యాలయం, పందిమెట్ట గ్రీన్‌పార్క్ వద్ద కార్యాలయం, గోపాలపట్నం, మధురవాడ, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం ఈపీడీసీఎల్ కార్యాలయాల్లో లైట్లు, ఫ్యాన్లు అందుబాటులో ఉంచారు.



ఫ్యానులు, బల్బులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

సర్వీస్ సెంటర్‌లు కూడా తెరుస్తాం



ప్రభుత్వమే ఈఈఎస్ఎల్ కంపెనీ ద్వారా విద్యుత్ ఆదా చేసే ఫైవ్‌స్టార్ ఫ్యాన్లు, ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు, బల్బులను అందుబాటులోకి తెచ్చింది. మార్కెట్‌లో లభించే వాటికంటే వీటి ధర తక్కువ కాకుండా విద్యుత్ కూడా ఆదా అవుతుంది. ప్రస్తుతం ఎటువంటి సమస్యలు రావు, వచ్చినా ఈ కేంద్రంలోనే పరిష్కరిస్తాం. భవిష్యత్తులో వీటికోసం ప్రత్యేకంగా సర్వీస్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా సమస్య వస్తే టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా కాల్‌సెంటర్‌కు తెలియజేసినా పరిష్కరిస్తారు. ఉజల స్కీమ్ ద్వారా ఎస్ఎన్ఆర్ ఈ-దేట్స్ వెండర్‌తో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, బల్బులు అందుబాటులో ఉంచుతున్నారు. ఒక సర్వీస్‌పై విద్యుత్ బిల్లు చూపించి పది వరకు పొందవచ్చు.

-శ్రీనివాస్, ఈఈఎస్ఎల్ ఇంజనీర్

విద్యుత్ ఆదా అవుతుంది



ఇంటిలో అన్ని ఎల్ఈడీ బల్బులే వాడుతున్నందున విద్యుత్ గణనీయంగా ఆదా అవుతుంది. ప్రభుత్వం ఉజల స్కీమ్ ద్వారా ఎల్ఈడీ బల్బులను, ట్యూబ్‌లైట్లను, ఫ్యాన్లను అందుబాటులో ఉంచడం మంచి నిర్ణయం. ఈ వస్తువులకు గ్యారంటీ కూడా ఉన్నందున నిరభ్యంతరంగా కొనుక్కోవచ్చు. ప్రభుత్వమే బాధ్యత వహిస్తున్నందున ఇబ్బంది ఏమీ ఉండదు. ప్రైవేటు దుకాణాల్లో కొంటే కంపెనీ సర్వీస్ సెంటర్‌కి వెళ్లాల్సిందిగా చెబుతారు. చాలాసార్లు తిరగాల్సి రావచ్చు. బల్బులకు మార్పిడి అవకాశం ఉన్నందున ఇబ్బంది లేదు. ఇది మంచి అవకాశమనే భావిస్తున్నాను.

-పోలిరాజు, కొనుగోలుదారుడు



ఫైవ్ స్టార్ ఫ్యాన్లు

ఈఈఎస్ఎల్ ఆధ్వర్యంలో ఫైవ్‌స్టార్ సీలింగ్ ఫ్యాన్లు తక్కువ ధరకు అందుబాటులో వుంచారు. ఒక్కో ఫ్యాను రూ.11 వందల మొత్తానికి లభిస్తోంది. ఈ ఫ్యాను 50 వాట్స్ ఉంటుంది. బయట లభించే సీలింగ్ ఫ్యాన్ 70 వాట్స్ నుంచి లభిస్తాయి. అందువల్ల విద్యుత్ బిల్లు ఆదా అవుతుంది. అంతేకాకుండా మార్కెట్ ధర కంటే దీని ధర తక్కువ ఉంటుంది. ఈ ఫ్యాన్ కొనుగోలు చేసే రోజు నుంచి రెండున్నర సంవత్సరాలు గ్యారంటీ వుంటుంది. ఈ ఫ్యాను వినియోగించడం వల్ల ఏడాదిలో దాదాపు రూ.500 బిల్లు ఆదా అవుతుంది. క్రాంప్టెన్, మార్క్ కంపెనీల ఫ్యాన్లు అందుబాటులో ఉంచారు.

రూ.70కే ఎల్ఈడీ బల్బు

మార్కెట్‌లో లభించే ఎల్ఈడీ బల్బు కంటే తక్కువ ధరకు ఈఈఎస్ఎల్ ఎల్ఈడీ బల్బులను అందుబాటులో వుంచింది. మార్కెట్‌లో రూ.120 నుంచి లభించే ఎల్ఈడీ బల్బు ఇక్కడ రూ.70కే లభిస్తుంది. ఈ బల్బు వాడకం వల్ల 80 శాతం విద్యుత్ ఆదా చేసుకోవచ్చు. ఈ బల్బు మొత్తం 25 వేల గంటలపాటు పనిచేస్తుంది. మూడేళ్ల గ్యారంటీ కూడా ఉంటుంది. ఒకవేళ గ్యారంటీ సమయం కంటే ముందుగానే పాడైతే బల్బును రీప్లేస్ చేస్తారు. ఈ బల్బు వాడడం వల్ల ఏడాదికి విద్యుత్ బిల్లులో రూ.300 నుంచి రూ.400 వరకు ఆదా చేసుకోవచ్చు. ఫిలిప్స్, ఎవర్‌రెడీ, క్రాంప్టన్ కంపెనీల బల్బులు అందుబాటులో ఉంచారు.



రూ.220కే ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ సెట్



ఇంటిలో వాడే ట్యూబ్‌లైట్ మాదిరిగానే ఎల్ఈడీ ట్యూబ్‌లైట్‌ను వాడితే 50 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. మార్కెట్ ధర కంటే తక్కువకే అంటే రూ.220కే ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ సెట్ కూడా లభిస్తోంది. ఈ ట్యూబ్‌లైట్‌కు మూడేళ్ల గ్యారంటీ ఉంటోంది. ఏడాదిలో దాదాపు రూ.300 వరకు విద్యుత్ బిల్లు ఆదా చేసుకోవచ్చు. ఈ ట్యూబ్‌లైట్ కూడా 25 వేల గంటలు పనిచేస్తుంది. ఫిలిప్స్, కాంప్టన్ కంపెనీల ట్యూబులైట్లు అందుబాటులో ఉంచారు.

ఫిర్యాదులు, సమస్యలు తెలిపేందుకు...

ఈపీడీసీఎల్ స్టోర్‌లో కొనుగోలు చేసిన ఎల్ఈడీ ట్యూబ్‌లైట్, ఫైవ్‌స్టార్ ఫ్యాన్, ఎల్ఈడీ బల్బుల్లో ఏదైనా సమస్య ఏర్పడినా, పాడైనా వాటి వివరాలు తెలిపి సహాయం పొందేందుకు టోల్‌ఫ్రీ నంబర్ (18001803580)ను అందుబాటులో ఉంచారు. దీంతో ఎటువంటి సమస్య వచ్చినా పాడైన వాటిని ఎక్కడికి తీసుకువెళ్లాలో టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు.

అనకాపల్లిలో మరో రెండు కోర్టులు



నూతన కోర్టును ప్రారంభిస్తున్న జస్టిస్ నాగార్జున రెడ్డి

● అందుబాటులోకి తెచ్చిన హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జున రెడ్డి

అనకాపల్లిటౌన్, ఆగస్టు 27: స్థానిక కోర్టుల సముదాయంలో మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, 13వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులను ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జునరెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక న్యాయమూర్తి పర్యవేక్షణలో కొనసాగుతున్న రెండు కేసుల విచారణను ఆయన తిలకించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు చిరు కానుకగా ఒక జ్ఞాపికను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యతిర్మయికి అందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.తిలక్ కోర్టులు ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బీబీ నాగేంద్ర రావు, జేవీవీ సత్యనారాయణమూర్తి, వై.గోపాలకృష్ణ, ఎల్.శ్రీనివాసరావు, పి.వాసు, రమణగుప్తా, ఎస్. శ్రీనివాసరావుతో పాటు జిల్లాకు చెందిన పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అడిషనల్ పీపీ మళ్ల జయరామ్, ఏజీపీలు బుద్ద ప్రభాకర్, రాజు, న్యాయవాదులు రాజ్‌గోపాల్, ఆర్.తిలక్, కొయిలాడ గంగాధరరావు, జోగయ్య, రామచంద్ర రావు, శివ, కె.చంద్రశేఖర్, భవానీ ప్రసాద్, కేపీ నాయుడు పాల్గొన్నారు.

నూకాంబిక సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

స్థానిక నూకాంబిక అమ్మవారిని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జునరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సుజాత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డిని ఎమ్మెల్యే పీలా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అలాగే జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయికి సహాయ కమిషనర్ సుజాత చీర, జాకట్టు, పసుపు కుంకుమలు ప్రసాదం అందించారు. అమ్మవారిని దర్శించుకున్న న్యాయమూర్తులు అందరికీ ఆలయ సంప్రదాయంలో భాగంగా అమ్మవారి చిత్రపటాలు, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, ఆడారి జగన్నాథ రావు , తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న జస్టిస్ నాగార్జున రెడ్డి

‘స్వయం షోషక’ చట్టాన్ని వ్యతిరేకించాలి

నెల్లూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నం

నర్సీపట్నం రూరల్ : రాష్ట్రంలో పాఠశాల విద్యను కార్పొరేట్ వ్యవస్థకు ధారాదత్తం చేసే.. స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని నెల్లూరు ప్రాంత ఉపాధ్యాయ ఎంఎల్‌సీ వి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం సాయంత్రం ఎన్జీవో హోంలో నిర్వహించిన విద్యా సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం అంటూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని చిన్నాభిన్నం చేసేందుకు యత్నిస్తోందన్నారు. వినియోగదారులుగా తల్లిదండ్రులు, విద్యార్థులకు ఉండే కనీస హక్కులను కాలరాసే విధంగా రూపొందించిన ఈ చట్టానికి ప్రజల ఆమోదం కోసమంటూ విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఉంచారన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధం లేని ఢిల్లీకి చెందిన ఒక కన్సల్టెన్సీ కంపెనీ రూపొందించిన ఈచట్టానికి ఫిక్కీ వంటి పారిశ్రామిక సంస్థలు అండగా నిలవడం శోచనీయమన్నారు.

ఈ బిల్లు చట్టంగా ఆమోదం పొందితే ప్రైవేటు విద్యా సంస్థలు ఫీజులను వారి ఇష్టారాజ్యంగా వసూలు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సిలబస్‌తో సంబంధం లేకుండా వారికి నచ్చిన పాఠ్యాంశాలను బోధించేందుకు వీలు కలుగుతుందన్నారు.

విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులలో కేవలం ఐదుశాతం మాత్రమే పాఠశాల యాజమాన్యం వినియోగించుకోవాలనే నిబంధన ఈ చట్టం ద్వారా ఇక అమలుకాదన్నారు. విద్యారంగానికి చెందిన అన్నివర్గాల ప్రజలతో సమగ్ర సమీక్ష జరిపిన అనంతరమే కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ సదస్సులో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘం ప్రతినిధి జి.బంగార్రాజు, సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జి.సింహాద్రప్పడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎంఎస్‌విఎస్‌పీ వర్మ, పి.రాధారాణి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జి.నాథ్, యూటీఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు ప్రసంగించారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎంఎల్‌సీ వి.బాలసుబ్రహ్మణ్యం

చెర్లోపలి కాలువ గట్టు కోత

తుమ్మపాలలో 20 ఎకరాల వరిపైరు మునక

అనకాపల్లి, ఆగస్టు 27: మండలంలోని తుమ్మపాల గ్రామం మీదుగా ప్రవహిస్తున్న చెర్లోపలి కాలువ గట్టు శుక్రవారం కోతకు గురైంది. ఉధృతంగా వచ్చిన నీరు తూమునుంచి వరిపైర్లు వేసిన భూమిలోనికి ప్రవేశించింది. ఆ నీరు ఉధృతికి బలహీనంగా ఉన్న గట్టును కొట్టేయడంతో గండి పడింది. దీంతో సుమారు 20ఎకరాల వరి పైర్లు వేసిన భూములు నీట మునిగాయి. తుమ్మపాల గ్రామంలో చెర్లోపలి కాలువ పక్కన ఉన్న ఈ భూముల్లో ఇటీవలే వరినాట్లు వేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెర్లోపలి కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. కాలువకు గండి కొట్టడంతో వరదనీరు పంటపొలాల్లోకి పోయి నీట మునిగిపోయాయి. అయితే ఈ భూములను గతంలో ఇటుకబట్టీలకు ఇచ్చారు. ఇటుకబట్టీల వారు మట్టిని తరలించేశారు. దీంతో ఈ భూములు లోతుగా తయారయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇక్కడ కాలువ గట్టుకు గండి పడింది. లోతట్టుగా ఉండడం వలన నీరు బయటకు పోయే అవకాశం లేదు. దీంతో వరిపైరు పూర్తిగా పనికిరాకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆళ్ల నర్సింగరావు, పెతకంశెట్టి పెద బాబు, మళ్ల ఈశ్వరరావు, మళ్ల నూకునాయుడు, మళ్ల బాలాజీ, సీహెచ్ రామారావు, సీహెచ్ మహలక్ష్మినాయుడు, చదరం నూకరాజు, రమణబాబు, సూరిబాబు, కన్నయ్య నాయుడులకు చెందిన భూములు మునిగిపోయాయి.

గరిష్ఠ స్థాయికి పెద్దేరు నీటిమట్టం

● 500 క్యూసెక్కుల నీరు విడుదల



నీటితో కళకళలాడుతున్న పెద్దేరు జలాశయం

మాడుగుల రూరల్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పెద్దేరు జలాశయం నీటి మట్టం గరిష్టస్థాయికి చేరువవుతోంది. గరిష్ట నీటిమట్టం 137 మీటర్లు కాగా ప్రస్తుతం 136.50 మీటర్లకి చేరువయ్యింది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి సుమారు 500 క్యూసెక్కుల నీటిని జలాశయం గేటు తెరచి దిగువకు విడిచిపెట్టారు. ఏజెన్సీ ప్రాంతాల్లోను, జలాశయం పరిసరాల్లోను అడపాదడపా వర్షాలు కురవడంతో పాటు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా వర్షపు నీరు ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో జలాశయంలో నీటినిల్వలు గణనీయంగా పెరిగాయి. కాగా జూలై 24న జలాశయం నీటిని ఆయుకట్టు రైతులకు కాలువ ద్వారా జలాశయం అధికారులు విడిచిపెట్టారు. అయినప్పటికీ జలాశయంలో నీటి నిల్వలు తగ్గలేదు. వర్షాలు పడుతుండడంతో నీటినిల్వలు గరిష్టస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటివరకు 0.25టీఎంసీల నీటిని ఆయుకట్టు రైతులకు కాలువ ద్వారా విడిచిపెట్టామని జలాశయం ఏఈ రమేష్ తెలిపారు. ప్రస్తుతం 300 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తోందన్నారు.

14 తులాల బంగారం అపహరణ

విశాఖపట్నం: వన్‌టౌన్‌లోని చెంగల్రావు పేటలో పీఎస్‌ఎస్ లక్ష్మీపతి శర్మ (పురోహితుడు) భార్య, తల్లిదండ్రులతో నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి 1.30 గంటల వరకు దంపతులు మెలుకువగానే ఉన్నారు. వారు పడుకునే ముందు భార్య వెండి సామగ్రిని నీటితో శుభ్రం చేసి బీరువాలో ఉంచింది. బీరువా తాళాలు వేయకుండా వదిలి పెట్టారు. శర్మ బీరువా పక్కనే ఉన్న మంచంమీద పడుకున్నారు. తెల్లవారు జాము 4 గంటలకు లేచారు. పనులు చేసుకుని తెల్లవారు 5.30 గంటలకు బీరువాలోని దుస్తులు కిందపడి ఉండడాన్ని గమనించారు. వెంటనే పరిశీలించగా, బీరువాలో ఉంచిన 14 తులాల బంగారం, అర కిలో వెండి, రూ.3వేల నగదు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జాగిలాలతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వన్‌టౌన్ సీఐ ఉమాకాంత్ దర్యాప్తు చేస్తున్నారు.



నీట మునిగిన పొలాలు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

అరకులోయ	94408 67497	డుంబ్రిగుడ	94918 02681
అరకు రూరల్	94401 13448	హుకుంపేట	8500097775
అనంతగిరి	73828 27555	ముంచంగిపుట్టు	94928 19993
అనంతగిరి రూరల్	94411 79874	పెదబయలు	94923 44301

మరుగుదొడ్ల లబ్ధిదారులకు చెల్లింపుల్లో అక్రమాలు

పెదలబుడు పంచాయతీలో రూ. 43.99 లక్షల అవినీతి

సీపీఎం ఆరోపణ ● క్రిమినల్ కేసులకు డిమాండ్

అరకులోయ, ఆగస్టు 27 : మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెల్లించాల్సిన మొత్తంలో భారీ అవకతవకలు కొందరు పాల్పడ్డారని.. సీపీఎం అరకు డివిజన్ కార్యదర్శి కిల్లో సురేంద్ర ఆరోపించారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న పంచాయతీ పెదలబుడులోనే మొత్తం రూ.43.99 లక్షల మేర అవినీతికి పలువురు పాల్పడ్డారన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఒక్క రూపాయి చెల్లించకుండా వేరొకరి బ్యాంకు ఖాతాలో రూ.లక్షలు జమ చేసిన వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

గిరిజన భవన్‌లో లబ్ధిదారులతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలను ఆదివారం వెల్లడించారు. ముఖ్యమంత్రి దత్తత పంచాయతీ పెదలబుడు పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారుల సొమ్ము తమ వద్ద ఉన్న లెక్కల ప్రకారం రూ.41.47 లక్షలు నిధులు శెట్టి వెంకటరావు, కె.రవిరాజ్ కుమార్, గుమ్మ శివక్రిష్ణల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ అయ్యాయని సురేంద్ర, మండల సీపీఎం కార్యదర్శి



మాట్లాడుతున్న సీపీఎం ప్రతినిధులు, లబ్ధిదారులు

బాలదేవ్‌లు స్పష్టం చేశారు. శెట్టి వెంకటరావు ఖాతాలో రూ.28,76,000, కె.రవిరాజ్‌కుమార్ ఖాతాలో రూ.12,30,000, గుమ్మ శివకృష్ణ ఖాతాలో రూ.41,606 జమ అయ్యాయని రికార్డులు చెబుతున్నాయన్నారు. అదే విధంగా పిట్టమామిడివలస, గంజాయిగుడ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు చెందిన రూ. 1,08,586 నిధుల్లో శెట్టి వెంకటరావు బ్యాంకు ఖాతాకు 9 మంది లబ్ధిదారులకు చెందిన డబ్బులు రూ.83,640, కె.రవిరాజ్‌కుమార్ అనే వక్తి ఖాతాలో ఆరుగురికి చెందిన సొమ్మును రూ.18,000, గుమ్మ శివకృష్ణ అనే వ్యక్తి ఖాతాలో ముగ్గురు లబ్ధిదారులకు చెందిన రూ.41,606 జమ అయ్యాయని పత్రాలను చూపించారు. వాస్తవానికి ఈ గ్రామంలో మంజూరైన లబ్ధిదారులే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఈ నిధులన్నీ లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయకుండా టెక్నికల్ అసిస్టెంట్‌లుగా వ్యవహరించిన వారు తమ బంధువుల పేరుపైన ఉన్న ఖాతాలకు మరుగుదొడ్ల సొమ్ము జమ చేసి అవినీతికి పాల్పడ్డారన్నారు.

సీఎంకు ఫిర్యాదు చేస్తాం

గుంజాయిగుడకు చెందిన లబ్ధిదారులు బిస్సోయ్ లింగమూర్తి, బోయి అప్పారావు, బోయి జెత్యాలు మాట్లాడారు. తమ ఖాతాలకు జమ కావాల్సిన నిధులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఏడాది కావస్తున్నా బిల్లులు కాలేదన్నారు.

బిల్లులు వస్తాయని నమ్మబలికిన ఉపాధి హామి పథకం అధికారులు ఇలా వేరొకరి ఖాతాలకు ఎలా జమ చేశారో అరకు ఏపీడీ భ్రమరాంబ సమాధానం చెప్పాలన్నారు. తమకు చెందాల్సిన మరుగుదొడ్లు డబ్బులు తక్షణం తమ ఖాతాలకు జమ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలపై కలెక్టర్‌కు, సీఎం డ్యాష్ బోర్డుకు ఫిర్యాదు చేస్తామన్నారు.

పార్వతీ తనయా..దండాలయ్యా

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న గణపతి మహోత్సవాలు



అరకులోయ మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద భక్తుల పూజలు

అరకులోయ: అరకులోయ పట్టణంలో వినాయక చవితితో సందడిగా ఉంది. ఏ వీధిలోకి వెళ్లినా సాయంత్రం సంధ్యావేళలో గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు చేస్తూ మండపాల్లో పండగ సందడి కనిపిస్తోంది. ప్రతీ రోజూ సాయంత్రం రోజుకో విధంగా పూజ కార్యక్రమాల్లో మహిళలు పాల్గొంటూ భక్తి శ్రద్ధలతో పూజలను చేపడుతున్నారు. మండపాల వద్ద బాధ్యత వహిస్తున్న వారంతా పిల్లలకు, మహిళలకు ప్రోత్సాహరంగా పలు రకాల ఆటల, పోటీలను చేపడుతున్నారు. మెయిన్ రోడ్‌లో పంచాయితీ ఆఫీస్‌కు ఎదురుగా గణేష్ యువజన సంఘం, మ్యూజియం మెయిన్‌గేట్ సమీపంలో వాయుపుత్ర మోటారు యూనియన్ వారు, మయూరి సిల్క్‌హౌస్ రోడ్‌లో సిద్ధివినాయక యువజన సంఘం, కళాశాల రోడ్‌లో ,కొండవీది, సరబగుడ కాలణీ ఇలా ప్రతీ వీధిలో గణపతి ఉత్సవ పందిళ్లు వెలిశాయి.

ఘనంగా వినాయక విగ్రహ ఊరేగింపు

హుకుంపేట: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం అన్నసమరాధన అనంతరం.. డప్పు వాయిద్యాలు, ఇతర మ్యూజికల్, ధింసా నృత్యాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పలువీధుల్లో ప్రతిష్టించిన వినాయకుడిని రాళ్లగెడ్డ, చీడిపుట్టు గెడ్డల వద్ద నిమజ్జనం చేశారు. అలాగే గడుగుపల్లి, తడిగిరి, శోభకోట, మొట్టుజోరు తదితర ప్రాంతాల్లోని విగ్రహాలు తడిగిరి గెడ్డ వద్ద నిమజ్జనం చేశారు.



ఊరేగింపులో నృత్యాలు

పెదబయలు పరిసర ప్రాంతాలలో..



ఊరేగింపులో భక్తులు

పెదబయలు: మండల కేంద్రంలో పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదబయలు, సీకరి, వెళపాలెం, రోగులపేట, సీత్రాయిపుట్టు, కిత్తుకొండ, రూడకోట, ఈదులపుట్టు, గలగండ, బొయితిలి, గంపరాయి, సుద్రిపుట్టు, బొండాపల్లి, తదితర గ్రామాల్లో అన్నసమరాధన అనంతరం పెదబయలు, గంపరాయి మత్స్యగెడ్డలో నిమజ్జనం చేశారు.

డుంబ్రిగుడలో ..

డుంబ్రిగుడ: మండల కేంద్రం డుంబ్రిగుడలోని స్థానిక జీసీసీ తూనిక కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమకి నిమజ్జనం చేశారు. స్థానిక ఎంపీపీ వి.జమున దంపతుల ఆధ్వర్యంలో దేశం పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, పెదబయలు పెట్రోల్ బంకు మేనేజర్ దామోదార్, పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ధింసా నృత్యాలతో డుంబ్రిగుడ వీధులతో పాటు స్థానిక మూడు రోడ్ల జంక్షన్ మీదుగా చాపరాయిలోని గెడ్డ వరకు ఊరేగింపు జరిపారు. అనంతరం చాపరాయి గెడ్డలో నిమజ్జనం చేశారు. ఈ ఊరేగింపులో అల్లూరి యూత్ కమిటీ సభ్యుడు ఎం.అర్జున్ వినాయక కమిటీ సభ్యులు ఎం.బాలరాజు, టి.రాజు, శెట్టి అఖిల్, కె.అనిల్, కె.సూర్య, తుడుము రాజు, కె.గురు, కె.ప్రవీణ్, రాంబో తదితరులు పాల్గొన్నారు.

29 ప్రధానోపాధ్యాయుల అత్యవసర సమావేశం

హుకుంపేట: మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 29న అత్యవసర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంఈవో రామచంద్రరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యార్థుల వివరాలు, మధ్యాహ్నం భోజన పథకం వివరాలతో పాటు పాఠశాలల్లో సమస్యల వివరాలతో హాజరు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నాని ఆయన తెలిపారు. ప్రతీ ఒక్క ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే కిడారి

హుకుంపేట:త గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న విలేకరుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అరకునియోజకవర్గ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లాస్థాయి యూనియన్ సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పాడేరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల నూతన వర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా హుకుంపేట సాక్షి విలేకరి కొండబాబు, ప్రధాన కార్యదర్శిగా పాడేరు సాక్షి విలేకరి దుర్గారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాడేరు ప్రెస్‌క్లబ్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, నాగరాజు, ప్రభుదాస్, వెంకటేశ్వర్లు, మహేష్, హుకుంపేట విలేకరులు శంకర్, గణేష్, బాలరాజు, చిరంజీవి, గంగాధర్, మిగతా మండలాల విలేకరులు పాల్గొన్నారు.

ప్రతీ పనిని రికార్డుల్లో నమోదు చేయాలి

ఉపాధిహామి పథకం డ్వామా సూపరిండెంట్ జేవీల్ మూర్తి

ముంచంగిపుట్టు: ఉపాధి హామి పథకం ద్వారా జరుగుతున్న ప్రతీ పనిని రికార్డుల్లో నమోదు చేయాలని ఉపాధిహామి జిల్లా డ్వామా సూపరిండెంట్ జేవీఎల్ మూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉపాధి హామి పథకం కార్యాలయంలో సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా వీఆర్పీలకు సంబంధించిన ఏడు గ్రామ పంచాయతీల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని వీఆర్పీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



వీఆర్పీలతో మాట్లాడుతున్న జేవీల్ మూర్తి

అయితే రికార్డులు పరిశీలన ఉందని ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ గైర్హాజరైన జర్జుల , రంగబయలు, జోలాపుట్టు, జర్రెట, పంచాయతీల వీఆర్పీలపై జిల్లా కల్టెర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ బృందాలు వచ్చే నెల మండలంలో పర్యటించనున్నాయని ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులు పర్యవేక్షిస్తారని రికార్డులు పరిశీలిస్తారని, అయినా వీఆర్పీలు విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉండడం, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయకపోవడం సరైనా పద్ధతికాదని ఆయ వీఆర్పీలకు సూచించారు. కేంద్ర బృందాలు వచ్చే సమయంలో అందరూ అందుబాటులో ఉండాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రభాకర్‌రావు, ఏపీవో డి.ధనుంజయ్, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు హర్షనీయం

డుంబ్రిగుడ: గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్న ఆర్‌ఎంపీ వైద్యులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు నిచ్చి చట్టబద్ధత ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్‌ఎంపీ వైద్యులు అధ్యక్షుడు నరశింగరావు ఆధ్వర్యంలో అరకు సంతబయలులో ర్యాలీ చేస్తూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఆర్‌ఎంపీ వైద్యుల సేవలు మెరుగు పడేందుకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించుకుని మేలైనా వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. మందుల షాపుల్లో కాలం చెల్లే మందులను సరిగ్గా చూసి గిరిజనులు కొనుగోలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీ వైద్యులు చిన్నంనాయుడు, నారాయణరావు, ప్రసాద్‌రావు, రమేష్, రామకృష్ణ, కామేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ఆర్‌ఎంపీ వైద్యులు




పద్మాపురం గార్డెన్‌కు వెళ్లే రహదారి, అరకులోయ ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో సిమ్మెంట్ ర్యాంప్ పనులు

మెరుగుపడుతున్న అరకు ప్రధాన రహదారులు

● ఎస్‌డీఎఫ్ నిధులతో వివిధ రోడ్లకు కొనసాగుతున్న పనులు

అరకులోయ: అందాల అరకులోయలో పర్యాటక ప్రాంతాలకు, రిసార్టులకు వెళ్లే రెండు ప్రధాన రెండు రహదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బంది కరంగా ఉండేవి. వీటిపై ప్రత్యేక దృష్టి సారించిన ఐటీడీఏ పీవో ఎస్‌డీఎఫ్ నిధులను మంజూరు చేశారు. వీటిలో అరకులోయలో ఆర్టీసీ కాంప్లెక్స్, ఐటీడీఏ గోస్తనీ అతిథి గృహం, మయూరి రిసార్టుకు వెళ్లే రహదారి గతుకుల మయం కావడంతో ఆ రహదారిని పూర్తిగా మరమ్మతులు చేపడుతున్నారు. ఇప్పటికే తారు రోడ్డు పనులు పూర్తి చేశారు. అవసరమైన చోట సిమ్మెంట్ ర్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రాజధాని జంక్షన్ నుంచి పద్మాపురం గార్డెన్‌వైపు వెళ్లే రహదారి మరమ్మతులకు రూ.24 లక్షలు మంజూరు చేశారు. ముఖ్యంగా సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ వసతి గృహం సమీపంలో రోడ్డు పెద్ద పెద్ద గోతులమయంగా ఉండేది. అ ప్రాంతంలో పక్కాగా శాశ్వత ప్రాతిపదికన సిమ్మెంట్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన రోడ్డంతా తారు కోటింగ్ వేశారు. ప్రస్తుతం సిమ్మెంట్ రోడ్డు పనులు రహదారిలో సగభాగం పూర్తి చేశారు. వేసిన సగభాగం పూర్తిగా వాటరింగ్ అనంతరం, రెండో వైపు రహదారిని సిమ్మెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసే పనులను చేపట్టనున్నారు. అలాగే అరకులోయ మెయిన్ రోడ్డు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, ఐటీడీఏ గోస్తనీ అతిథి గృహం వరకు తారురోడ్డు వేయగా మధ్యలో నీరు నిల్వ ఉండే చోట ఆ సిమ్మెంట్ ర్యాంప్‌ను పక్కాగా వేసే పనులను చేపడుతున్నారు. ఈ పనులన్నింటనీ పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణలో చేపడుతున్నారు.

హుకుంపేటలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిడారి

హుకుంపేట: మండల కేంద్రంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి గాను మురుగు కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి పర్చేందుకు టీడీపీ పాటు పడుతుందన్నారు. స్థానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరైందన్నారు. అలాగే మండలంలోని 33 పంచాయతీలకు రోడ్లు, తాగునీరు, మురుగుకాలువల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ.కోట్లు నిధులు విడుదలవుతుందని, వాటన్నింటిని సద్వినియోగించుకునేలా తగు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న ఫలాలను లబ్ధిదారులకు అందేలా టీడీపీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలను నాయకులు తెలుసుకుని తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్య మాధవి, జడ్పీటీసీ సభ్యురాలు సాగరి వసంతకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, జిల్లా నాయకురాలు సాగరి సత్యవతి, సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణుడు, స్థానిక సర్పంచ్ ఎం.కాంతమ్మ, టీడీపీ మండల అధ్యక్షురాలు, సూర్యకాంతం, అధ్యక్షుడు తులసీరావు, సర్పంచ్‌లు రమేష్, కామేశ్వరావు, కామేష్, ఎంపీటీసీ సభ్యుడు గోపాల్, కాసులమ్మ, తదితరులు పాల్గొన్నారు

30 ఎన్ఆర్ఎస్‌టీ సెంటర్లు

పాఠశాలలు లేని గ్రామాలకు ప్రయోజనం
డీఎడ్, బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఆహ్వానం
ముంచంగిపుట్టు ఎంఈవో కె.సింహాచలం

పెదబయలు: పెదబయలు మండలంలో బడి ఈడు పిల్లల ఉన్నప్పటికీ.. పాఠశాలలు లేని 30 గ్రామాలకు ఎన్ఆర్ఎస్‌టీసీ (నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్లు) మంజూరు అయ్యాయని ఎంఈవో కె.సింహాచలం తెలిపారు. అరడకోట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో కైరుపల్లి, తురకలవలస స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో చీడిపుట్టు, పెదగొంది, సీకరి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో బల్లపురాయి, కిలుములు, బొండాపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో బొండాపల్లి, గొడ్డిపుట్టు, లింగేరిపుట్టు, సీమకొండ, కిముడుల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో చీపురుగొంది, సావడిమామిడి.

అదే విధంగా రూడకోట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో అంబిరిపాడు, గజ్జెడి, గూనలోవ, సుజ్జలి, తగ్గుపాడు, పిట్టలబొర్ర, సాలేబులు, పెదలోవ, పెదకొండ, బర్జుల,పెదపాడు, జాలంపల్లి, సరియాపల్లి, గాదెగుంట, డి.కొత్తూరులో ఈ కేంద్రాలు మంజూరయ్యాయన్నారు. ఆయా కేంద్రాల పరిధిలో 698 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ కేంద్రాలకు వలంటీర్లు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. డీఎడ్, బీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈనెల 30వ తేదీ లోపు ఎంఈవో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

సకాలంలో రుణాలు అందించరూ

ట్రైకార్ అధికారులకు నిరుద్యోగుల మొర
నేడు మరో విడత ఇంటర్వ్యూలు

ముంచంగిపుట్టు: నిరుద్యోగులు స్వయం ఉపాధి అభివృద్ధి చేసేందుకు న్విహిస్తున్న ట్రైకార్ రుణాలకోసం దరఖాస్తులు పెట్టుకుంటున్న నిరుద్యోగులకు నిరాశ ఎదురవుతుంది. పలు దఫాలు దరఖాస్తులు పెట్టుకోవడమే తప్పా రుణాలు మంజూరులో అధికారులు, బ్యాంకర్లు ఆలస్యం చేస్తూనే వస్తున్నారు. 2016- 17 సంవత్సరంలో 405 మందికి పైగా రుణాల కోసం దరఖాస్తులు పెట్టుకుంటే నేటికీ ఒక్కరికీ కూడా రుణాలు అందకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.

బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

అధికారులుఎంపిక చేసిన నిరుద్యోగులను బ్యాంకర్లు పలు సాకులు చెబుతూ బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తూనే ఉన్నారు. అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేస్తామని ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్న స్థాయి అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నా ఆచరణలో పూర్తి భిన్నమైన వాతావరణం నెలకొంది. గతంలో నిర్వహించిన ట్రైకార్ రుణాలు మంజూరు ఇంటర్వ్యూల్లోనే నేటికీ ఒక్కరికీ రుణం మంజూరు కాలేదని, మరో విడత ట్రైకార్ రుణాల ఇంటర్వ్యూలు సోమవారం మొదలు కావడం నిరుద్యోగులు నవ్వాలో ఏడవాలో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు అంటున్నారు.

నేడు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

డుంబ్రిగుడ: మండలంలోని లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని స్థానిక తహసీల్దార్ బాబుసుందరం ఆదివారం తెలిపారు. గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు చేతుల మీదుగా అందజేస్తారన్నారు. మండలంలోని మొత్తం 13వేల మంది దరఖాస్తులు చేసుకోగా, వీరిలో మొదటి విడతగా 1260 మందికి ఉచితగ్యాస్ మంజూరయ్యాయని, మిగితా వారికి మరో విడతలో మంజూరవుతాయని తెలిపారు. కావునా ఉచిత గ్యాస్ మంజూరైన లబ్ధిదారులంతా మండల కేంద్రానికి చేరుకుని గ్యాస్ కనెక్షన్లను పొందాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినిగించాలన్నారు.

ముంచంగిపుట్టులో భారీ వర్షం



గొడుగు నీడలో నడిచి వెళుతున్న పిల్లలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఆదివారం ఏకధాటిగా భరీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. చిన్నపిల్ల కాలువలు సైతం వరద నీటితో ఉధృతంగా ప్రవహించాయి.

మాకవరం, దోడిపుట్టు, వనుగుమ్మ, లక్ష్మపురం, బరడ పంచాయతీల్లో వర్షంతో పంట పొలాల్లో భారీగా వరద నీరు చేరింది. కొన్ని గ్రామాల్లో పొలాల్లోకి మట్టి దిబ్బలు సైతం కొట్టుకొచ్చి పంట నష్టం కలిగించాయి. మధ్యాహ్నం మూడు నుంచి ఏకధాటి వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షంతో మత్స్యగెడ్డలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

ఇసుక లూటీ



గవరవరం వద్ద రాత్రి సమయంలో ఇసుక లోడింగ్

... మొదటి పేజీ తరువాయి

దిగువ స్థాయిలో తవ్వకాలు, రవాణా అడ్డూ అదుపూ లేకుండా సాగిపోతున్నాయి. గ్రామీణప్రాంత మండలాలకు కేంద్రమైన చోడవరంలో మరీ ఇసుకాసురుల పెట్రేగిపోతున్నారు. పోలీసులు ఒక పక్క ఒకటీ అరా లారీలు పట్టుకుంటున్నా, ఇసుక రవాణా ఏమాత్రమూ ఆగడం లేదు. మండలంలోని ముద్దుర్తిలో పట్టపగలు శారద నది నుంచి ఇసుక తవ్వకాలు, రవాణా సాగుతున్నా అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్రకే పరిమితమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముద్దుర్తి నుంచి రోజూ భారీ సంఖ్యలో లారీలు ఇసుక రవాణా చేస్తున్నాయి. అలాగే గవరవరం, లక్కవరం ప్రాంతాల నుంచి రోజూ రాత్రివేళల్లో లారీలు చోడవరం మీదుగానే అనకాపల్లి, విశాఖపట్నం ప్రాంతాలకు తరలిపోతున్నాయి. ఇక అధికారుల దాడులు హెచ్చరికలతో సంబంధం లేకుండా గోవాడ ప్రాంతం నుంచి నిత్యం ఇసుక రవాణా జరుగుతోంది.

ఇసుక అక్రమ తవ్వకాల నిరోధానికి అధికార యంత్రాంగం భారీ జరిమానాలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా వాస్తవానికి పట్టుబడిన ఇసుక లారీలపై కేసులు నమోదు కావడం లేదనే చెప్పాలి. ఒకటి రెండు రోజులు పోలీస్ స్టేషన్ వద్ద, లేదంటే తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఉంచడం ఆ తరువాత వాటిని విడిచిపెడుతుండడంతో ఇసుక రవాణా నిరాఘాటంగా సాగిపోతోంది. స్థానిక అవరాలకు ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును ఇసుక వ్యాపారులు అప్పనంగా అందిపుచ్చుకుని వ్యాపారం సాగిస్తున్నారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై మాత్రమే ఇసుక రవాణాకు ప్రభుత్వం అనుమతించినప్పటికీ, శారద, పెద్దేరు, బొడ్డేరు నదుల నుంచి రోజూ వందల సంఖ్యలో టైరు బండ్లు ఇసుకను డంపింగ్ చేస్తుంటే, ట్రాక్టర్లు, లారీలు చోడవరం ప్రాంతం నుంచి ఇసుక తరలిస్తున్నాయి. అయినా అధికార యంత్రాంగం అడపాదడపా తనిఖీలకే పరిమితమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కొరవడిన చైతన్యం

... మొదటి పేజీ తరువాయి

అర్హత గల వారు ఓటు నమోదు చేసుకోలేదని ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పల్స్ సర్వేలో తేలింది. ఇందులో సుమారు 92 వేల మంది 18 నుంచి 19 సంవత్సరాలు నిండినవారే ఉన్నట్లు తేల్చారు. దీంతో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఓటు నమోదుకు దూరంగా వున్న యువ ఓటర్లను కొత్తగా ఓటరుగా చేర్పులకు, మార్పులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేదుకు ఎన్నికల కమిషన్‌ను అనుమతి కోరారు. కమిషన్ అనుమతించడంతో జూలై 1 నుంచి నెల రోజులపాటు జిల్లాలో 925 పంచాయతీలలో కొత్త ఓటరు నమోదు, తొలగింపు, తప్పుల సవరణ వంటివి చేపట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినా ఫలితం రాలేదు. వాస్తవానికి గ్రామస్థాయిలో కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు చేయించేందుకు ప్రయత్నించినా ఆశించిన స్థాయిలో యువకులు నమోదు చేయించుకోలేదు. జిల్లాలో 92,000 మంది 18, 19 ఏళ్ల వయస్సున్న యువకుల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేశారు. జిల్లాలో 140కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్, ఇతరత్రా కళాశాలల యాజమాన్యాలను యువకులను ఓటర్లుగా నమోదు చేయించడంలో కీలకపాత్ర పోషించాలని స్వయంగా కలెక్టర్ కోరినా పట్టించుకున్నవారే కరువయ్యారు. జిల్లాలో జూలై నెలాఖరు నాటికి మొత్తం కొత్తగా ఓటు నమోదుకు 35,150 మంది ఫారమ్ 6 అందజేయగా 18, 19 వయస్సు గలవారు కేవలం 12,946 మంది మాత్రమే ఓటు నమోదు చేయించుకున్నారు. ఇంకా అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో 92 వేలమందిలో 79,954 మంది యువకులు ఓటు నమోదుకు దూరంగానే ఉండిపోయారు. వాస్తవానికి యువకులను ఓటర్లుగా నమోదు చేయాలన్న లక్ష్యంతోనే జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాగా ఓటరు జాబితా నుంచి తొలగింపు కోరుతూ ఫారమ్ 7 కింద 19,154 మంది దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా ఓటరు జాబితాలో తప్పుల సవరణ కోరుతూ 11,002 మంది ఫారమ్ 8 సమర్పించారు. ఒక ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి ఓటరు జాబితాలో పేరు బదిలీకి ఫారమ్ 8ఎ దరఖాస్తులు 2,062 అందాయి. దీంతో జిల్లాలో పెద్ద సంఖ్యలో ఇంకా యువకుల పేర్లు నమోదు జరగాల్సి వుందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. మరోసారి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా కొంతకాలం పాటు ఆన్‌లైన్ విధానంలో ఓటు నమోదుకు అన్ని కళాశాలల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

గాజువాక నియోజకవర్గంలో తక్కువ నమోదు...

జిల్లాలో నగరంతో పాటు 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 5 వేల మంది నుంచి 8 వేలమంది వరకు యువకులు ఓటు నమోదు చేయించుకోవాల్సి ఉన్నా తక్కువ సంఖ్యలోనే దరఖాస్తులందాయి. జూలైలో జిల్లా ఎన్నికల విభాగం నిర్వహించిన ఓటరు నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గంలో కేవలం 268 మంది మాత్రమే ఓటు నమోదుకు ముందుకొచ్చారు. అనకాపల్లి 282, విశాఖ నార్త్ 286 మంది, విశాఖ సౌత్ 301, విశాఖ ఈస్ట్ 344, విశాఖ వెస్ట్ 537, అరకు 723, పెందుర్తి 669, భీమిలి 791, పాడేరు 898, చోడవరం 926, మాడుగుల 913, పాయకరావుపేట 1679, ఎలమంచిలి 1875, నర్సీపట్నం నియోజకవర్గం నుంచి 2,454 దరఖాస్తులు మాత్రమే అందాయి.

ఎమ్మెల్సీలు స్వతంత్రులుగా వ్యవహరించాలి

నెల్లూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం

నర్సీపట్నం: ఉపాధ్యాయులు, పట్టభద్రులు వంటి విద్యావంతులు ఎన్నుకున్న శాసన మండలి సభ్యులు స్వతంత్రులుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) నాయకుడు, నెల్లూరు ప్రాంత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం ఇక్కడి విలేకరులతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎనిమిది మంది ఉపాధ్యాయ, ఐదుగురు పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఉన్నారని, వీరిలో కొందరు అధికార పార్టీకి అనుబంధ సభ్యులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. విద్యావంతులైన ఓటర్లు ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిలో ఓట్లు వేసి గెలిపిస్తే రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉండడం సరికాదన్నారు. పీడీఎఫ్‌లో సభ్యులుగా ఉన్న ఎమ్మెల్సీలు తటస్తంగానే ఉంటున్నారన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఆమోదం మేరకే కమిటీ అనేక అంశాలు చర్చించిందని, ఈ నెలాఖరులోగా బహిరంగ చర్చ, అభిప్రాయ సేకరణ అనంతరం తుది ఆమోదం తెలుపుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగాని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలుగాని ఉండకూడదని టీడీపీ ప్రభుత్వం కోరుకోవడం తగదన్నారు. శాసనమండలిలో తమకు మాట్లాడే అవకాశం కల్పించినా, తాము చెప్పే అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందా? లేదా? అనేది చెప్పలేమన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయ జెవీవీ సంఘాల నాయకులు జి.సింహాద్రప్పుడు, పి.రాధారాణి, ఎంఎస్‌వీఎస్‌పీ వర్మ, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలసుబ్రమణ్యం

లై డిటెక్టర్‌పైనే ఆశలు

రికార్డుల ట్యాంపరింగ్, పాస్ పుస్తకాల తయారీపై నోరు విప్పని సర్వేయర్ గణేశ్వరరావు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

అక్రమార్కులు తెలివి మీరిపోతున్నారు. చట్టానికి దొరక్కుండా నేర్పరితనం ప్రదర్శిస్తున్నారు. వీరి నుంచి నిజాలు కక్కించడానికి పోలీసులు నానా పాట్లు పడుతున్నారు. విశాఖ భూ కుంభకోణంలో అరెస్టయిన సర్వేయర్ గణేశ్వరరావు పోలీసులకు చుక్కలు చూపెడుతున్నాడు. నోరు విప్పి ముక్క చెప్పడం లేదు. ఇక లాభం లేదని సిట్ 'పాలీగ్రాఫ్' పరీక్ష నిర్వహించి వాస్తవాలు రాబట్టాలని నిర్ణయించింది. ప్రస్తుతానికి దానిపైనే ఆశలు పెట్టుకుంది.

సర్వేయర్ గణేశ్వరరావు సుమారు రూ.4 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారంలో కీలక నిందితుడు. అతని దగ్గర వంద మంది రెవెన్యూ అధికారుల సంతకాలతో కూడిన ఆల్బమే లభించింది. మరో 350 మంది బినామీల ఫొటోలు దొరికాయి. కలర్ ప్రింటర్, ఇతర సాంకేతిక పరికరాల సహాయంతో ఎవరి సంతకమైనా ఇట్టే ఫోర్జరీ చేసి ఏకంగా పట్టాదారు పాస్ పుస్తకం తయారుచేసి ఇచ్చేశాడు. తన దగ్గర పనిచేసిన డ్రైవర్‌కి, సొంత కుమారుడితో షార్ట్ ఫిల్మ్ తీసిన వ్యక్తికి, కుమారుడి గర్ల్‌ఫ్రెండ్ తల్లికి, ఇలా ఒకరికేమిటి...తాను ఎవరికి అనుకుంటే వారికి ప్రభుత్వ భూములకు డాక్యుమెంట్లు సృష్టించి ఇచ్చేశాడు. రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌పై ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'ప్రత్యేక దర్యాప్తు బృందం' (సిట్) గణేశ్‌ను హైదరాబాద్‌లో పట్టుకుంది. అయితే పోలీసులు అడిగిన ఒక్క ప్రశ్నకు గణేశ్వరరావు సమాధానం చెప్పలేదు. ఇక లాభం లేదని రిమాండ్‌కు పంపించేశారు. ఆ తరువాత ప్రశ్నించడానికి కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. ఆరు రోజులు కస్టడీకి తీసుకుని ప్రశ్నించారు. ఆశించిన ఫలితం రాలేదు. అతను నోరు విప్పితే అనేక విషయాలు బయటకు వస్తాయి. కానీ ఒక్క ముక్క కూడా చెప్పడం లేదు. ఏమి అడిగినా తనకు తెలియదనే చెబుతున్నాడు. ఈ నేపథ్యంలో 'పాలీగ్రాఫ్' పరీక్ష నిర్వహించి వాస్తవాలు రాబట్టాలని సిట్ నిర్ణయించింది. ఇందుకు అవసరమైన అనుమతుల కోసం ప్రభుత్వానికి లేఖ రాసింది. అనుమతి రాగానే పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తుంది.

పాలీగ్రాఫ్ పరీక్ష ఎందుకు చేస్తారు?

ఒక వ్యక్తి కావాలనే వాస్తవాలు దాస్తున్నాడని అనుమానం వచ్చినపుడు, అబద్ధాలు చెబుతున్నాడనే విషయం నిర్ధారించుకోవడానికి, అసలు విషయం రాబట్టడానికి అధునాతన సాంకేతిక పరికరాల సాయంతో 'పాలీగ్రాఫ్' పరీక్ష నిర్వహిస్తారు. దీనినే లై డిటెక్టర్ పరీక్ష అని కూడా అంటారు. వీటి ద్వారా 90 శాతం వరకు ఫలితాలు వస్తున్నాయి. అందుకే న్యాయస్థానాలు ఈ పరీక్షను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. పాలీగ్రాఫ్ పరీక్షను పోలీసులు చేయరు. ప్రత్యేక నిపుణులు చేస్తారు. వివరాలు రాబట్టాల్సిన వ్యక్తికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అన్నీ నిర్ధారించుకున్నాక పాలీగ్రాఫ్ చేస్తారు.

ఎలా చేస్తారు?

- నిందితుడిని ప్రత్యేకమైన కుర్చీలో కూర్చోబెడతారు.
- సెన్సర్లు కలిగిన రబ్బరు గొట్టాలను ఛాతీపైన, పొట్ట పైన అమరుస్తారు.
- రక్తపోటు తెలుసుకోవడానికి చేతికి రబ్బరు బ్యాండ్ వేస్తారు.
- చేతులకు చెమటలు ఏ స్థాయిలో పడుతున్నదీ తెలుసుకోవడానికి రెండు చేతులను మెటల్ ప్లేట్లకు అనుసంధానం చేస్తారు. వేలికి రింగులు తొడుగుతారు.
- శరీరంపై అమర్చిన అన్ని పరికరాలను ల్యాప్‌టాప్‌కు అనుసంధానం చేస్తారు.
- ల్యాప్‌టాప్ ద్వారా విశ్లేషించిన సమాచారం ఓ పేపరుపై గ్రాఫ్ రూపంలో ప్రింట్ అవుతుంది. దాని ఆధారంగా నిందితుడు చెబుతున్నది అబద్ధమా? నిజమా? అని నిర్ధారించుకుంటారు.

ఏమిటి కీలకం..?

- పాలీగ్రాఫ్ పరీక్ష చేస్తున్నప్పుడు శరీరంలో కలిగిన మార్పులే కీలక సమాచారం అందిస్తాయి. ప్రశ్నకు సమాధానం చెబుతున్నపుడు ఆ వ్యక్తి స్పందిస్తున్న తీరు సాధారణ శైలికి భిన్నంగా వుంటే అందులో అవాస్తవం వున్నట్టు భావిస్తారు.
- ప్రధానంగా ఊపిరి తీసుకునే విధానం, నాడి కొట్టుకునే తీరు, రక్తపోటు, గుండె వేగం, చేతులకు పట్టే చెమటను పరిగణనలోకి తీసుకుంటారు.
- నిందితుడికి ముందు ట్రయల్ పరీక్ష నిర్వహిస్తారు. అప్పుడు అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించిన తీరును రికార్డు చేస్తారు. ఆ తరువాత అసలైన పరీక్ష ప్రారంభిస్తారు. అప్పుడు కూడా మొదటి మూడు ప్రశ్నలు సాధారణమైనవే అడుగుతారు. వాటికి ఎంత కూల్‌గా సమాధానం చెబుతున్నాడో గుర్తిస్తారు. ఆ తరువాత కీలక సమాచారం రాబట్టడానికి అవసరమైన ప్రశ్నలు వేస్తారు. అప్పుడు అతడు ఉద్వేగానికి లోనైతే...గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఊపిరి తీసుకోవడంలో తేడా వస్తుంది. చేతులకు చెమటలు పడతాయి. రక్తపోటు పెరుగుతుంది. ఇవన్నీ గుర్తించి అతడు ఏమి చెబుతున్నాడనేది ఒక అంచనాకు వస్తారు.
- పాలీగ్రాఫ్‌లో నిపుణులు అడిగే ప్రశ్నలన్నీ 'అవును/కాదు' అని సమాధానం ఇచ్చేలానే వుంటాయి. సుదీర్ఘంగా సమాధానం ఇచ్చే ప్రశ్నలు సాధారణంగా వుండవు.
- పోలీసు అధికారుల ఎదుట పాలీగ్రాఫ్ నిపుణులు ఈ పరీక్ష నిర్వహించినప్పుడు అంతా వీడియో రికార్డింగ్ చేస్తారు. ఆ తరువాత దర్యాప్తులో ఈ సమాచారాన్ని ఉపయోగించుకుంటారు.
- విశాఖపట్నం పోలీసులు ఒక కేసుకు సంబంధించి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించడం ఇదే తొలిసారి. ఇందులో ఎంతవరకు ఫలితాలు వస్తాయనేది వేచి చూడాల్సిందే.

సిట్‌కు గడువు పొడిగింపు?

ఇదిలావుండగా సిట్ దర్యాప్తు గడువు (రెండు నెలలు) సోమవారంతో ముగిసిపోతోంది. ఇంకో రెండు నెలలు గడువు ఇస్తే తప్ప వచ్చిన ఫిర్యాదులన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేయలేమని, సిట్‌కు నాయకత్వం వహిస్తున్న డీఐజీ బ్రిజ్‌లాల్ ప్రభుత్వానికి లేఖ రాశారు. రెండు నెలలు కాకపోయినా కనీసం నెల రోజులైనా గడువు ఇస్తారని ఆయన భావిస్తున్నారు. అదే సమయంలో సర్వేయర్ గణేశ్‌కు పాలీగ్రాఫ్ పరీక్షకు కూడా అనుమతి వస్తుందని ఆశిస్తున్నారు.

జూనియర్ కళాశాలల్లో

బయోమెట్రిక్ సాధ్యమేనా?

- జిల్లావ్యాప్తంగా అమలుపై సందేహాలు
- నిధులే అసలు సమస్య



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాలో అన్ని జూనియర్ కళాశాలల్లో బయోమెట్రిక్ అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి చోట ఈ విధానం అమలుచేయాలంటే నిధులు సమస్య ఉత్పన్నమవుతుంది. ప్రతి రోజు హాజరుశాతం బోర్డుకు పంపాలంటే బయోమెట్రిక్ యంత్రాలతో పాటు కంప్యూటర్లు కావాల్సి వుంది. ప్రస్తుతం జిల్లాలో ఆరు ప్రభుత్వ కళాశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు అమర్చారు. విద్యార్థులకు సంబంధించి ప్రతి 100 మందికి ఒకటి సమకూర్చారు.

నగరంలో కృష్ణ, మహిళా జూనియర్ కళాశాలల్లో గత ఏడాది నుంచి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్తులకు అందుబాటులో యంత్రాలు తీసుకువచ్చారు. ఇప్పటి వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పనిచేస్తున్నాయి. రూరల్‌లో ఎలమంచిలి, వడ్డాది, చోడవరం, చింతపల్లిలో బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో యంత్రాలు ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించారు. ప్రభుత్వం సూచించిన కంపెనీల నుంచే యంత్రాలు కొనుగోలుచేయాలని ఇప్పటికే బోర్డు ఆదేశించింది. ఇంత వరకు బాగానే వున్నా ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్ యంత్రాలు కొనుగోలు చేయాలంటే నిధులు కావాలి. యంత్రాలు ఒక్కటి కొంటే సరిపోదు..రోజువారీ వివరాలు బోర్డుకు పంపాలంటే కంప్యూటర్లు అవసరం. జిల్లాలో ఎక్కువ కళాశాలలకు కంప్యూటర్లు లేవు. సొంత నిధులుంటే రూ.రెండు లక్షలు వెచ్చించి కంప్యూటర్లు కొనుగోలు చేసుకోవచ్చని ఇంటర్‌బోర్డు ఆదేశించింది. ఇక్కడ కూడా ప్రభుత్వం సూచించిన సంస్థల నుంచి మాత్రమే కంప్యూటర్లు తీసుకోవాలి. ఆధార్ అనుసంధానం కలిగిన బయోమెట్రిక్ యంత్రాలు, కంప్యూటర్లు రెండింటికీ సరిపడే నిధులు జూనియర్ కళాశాలల వద్ద లేవని పలువురు ప్రిన్సిపాళ్లు చెబుతున్నారు. నగరంలో బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయడానికి అనువుగా నెట్‌వర్క్ వ్యవస్థ పనిచేస్తోందని.. గ్రామీణ, ఏజెన్సీలో అటువంటి సౌకర్యం వుండదని వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు కూడా విధిగా బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించినా క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో మొత్తం 1.2 లక్షల మంది విద్యార్థులు వరకు చదువుతున్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ హాజరు బయోమెట్రిక్ ద్వారా వేయాలంటే ఎక్కువగా యంత్రాలు అవసరం. అంత మేర నిధులు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు భరించకపోవచ్చునని బోర్డు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి 100 మందికి ఒక యంత్రం సమకూర్చాలని బోర్డు చెప్పినా వారంతా హాజరు వేయడానికి కనీసం గంట సమయం పడుతుందని మరో అధికారి వ్యాఖ్యానించారు. మొత్తం హాజరు ఆధార్ అనుసంధానం మేరకు సీఎం డ్యాష్‌బోర్డుకు వెళ్లేలోగా సర్వర్లు జామ్ అవుతున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

యాజమాన్యాల తంటాలు..

పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు పూర్తిగా విఫలమయ్యాయి. 80 నుంచి 90 శాతం యంత్రాలు పనిచేయకపోవడం, సిగ్నల్స్ అందకపోవడంతో మూలపడేశారు. అటువంటి పరిస్థితి జూనియర్ కళాశాలల్లో ఎందుకు ఎదురుకాదని సీనియర్ అధ్యాపకుడొకరు ప్రశ్నిస్తున్నారు.

ఆధార్ అమలు సరే... జ్ఞానభూమి వెబ్‌సైట్‌కు విద్యార్థుల వివరాలు అందించడానికి రెండు నెలల నుంచి కళాశాలల యాజమాన్యాలు నానా తంటాలు పడుతున్నాయి. ఒక విద్యార్థి వివరాలు అప్‌డేట్ చేయాలంటే అరగంట సమయం పడుతుంది. ఒక్కొక్కసారి సర్వర్ మొరాయిస్తోంది. ఇంటర్ ప్రథమ ఏడాది విద్యార్థులలో ఇంకా 30 శాతం మంది జ్ఞానభూమి పోర్టల్‌కు అనుసంధానం కాలేదని కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. దీనికే ఇంత ఇబ్బంది వుంటే బయోమెట్రిక్ అమలుచేయాలంటే ఇంకెన్ని తిప్పలు పడాలో అని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

పలకరింపులు.. పులకరింతలు

ఉత్సాహంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం





హాజరైన పూర్వ విద్యార్థులు...జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న ప్రిన్సిపాల్ ఫణీంద్రకుమార్

విశాఖపట్నం: కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం కళాశాలలో ఉల్లాసంగా జరిగింది. కళాశాలలో వివిధ సంవత్సరాల్లో చదువు పూర్తి చేసుకున్న వారంతా ఒకచోట కలుసుకుని జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వీరంతా కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ ఈ సమావేశాన్ని ప్రారంభించి కళాశాల సాధించిన విజయాలను వివరించారు. దేశవిదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా కళాశాల అభివృద్ధికి చేయూత నివ్వాలని కోరారు. సుమారు 300 మంది విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు.

రాజకీయాలకు అతీతంగా గిరిజనాభ్యిద్ధి

ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న సర్వేశ్వరరావు

విశాఖపట్నం: రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించిన నాడే గిరిజనులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తారని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. భెల్-హెచ్‌పీవీపీ కళాభారతి లో ఆదివారం సాయింత్రం జరిగిన అంతర్జాతీయ గిరిజన దినోత్సవానికి కిడారి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అభివృద్ధి సాధించకపోవడం విచారకరమన్నారు. గిరిజనులు విద్యావంతులైతేనే హక్కుల తోపాటు ప్రభత్వ పథకాలపై అవగాహన కలుగుతుందన్నారు.

భెల్-హెచ్‌పీవీపీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భెల్‌లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయడంలో ఆటంకాలు ఉండబోవన్నారు. సమావేశంలో డీజీఎం కె.సృజన, సంఘం నాయకులు సైదులు, ఆదినారాయణ దొర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గిరిజనుల ధింసా నృత్యం అలరించింది.

రహదారి కోసం ఆందోళన



రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

అనకాపల్లి రూరల్: అనకాపల్లి-సబ్బవరం రహదారి అధ్వానంగా ఉండడంతో మండలంలో పలు గ్రామాలకు చెందినవారు హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. సీహెచ్‌ఎన్ అగ్రహారం జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. దీంతో సుమారు గంట సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ ఈ రహదారి మొత్తం పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. నాణ్యత లోపం కారణంగా రోడ్డు మరమ్మతులకు గురైందని పేర్కొన్నారు. . ఆందోళన విషయం తెలుసుకున్న అనకాపల్లి రూరల్ సీఐ రామచంద్రరావు, ఎస్ఐ ఆదినారాయణరెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళతామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

ఊపందుకున్న వరినాట్లు



చోడవరం : గవరవరంలో వరినాట్లు వేస్తున్న రైతులు



నక్కపల్లి : ఉద్దండపురంలో నాట్లు పూర్తయిన దృశ్యం

చోడవరం/నక్కపల్లి: మండలాల్లో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయి. నిన్నమొన్నటి వరకూ వర్షాభావంతో అల్లాడిపోయిన రైతుల్లో ఈ వర్షాలు హర్షాన్ని నింపాయి. పొలంబాట పడ్డారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో వరినారు పోసిన రైతులు ఆకుతీత పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఆకుతీత పూర్తి చేసిన వారు నాట్లు వేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో దమ్ములు ముమ్మరంగా సాగుతున్నాయి. కొన్ని చోట్ల పొలాలు నీటితో నిండి చెరువులను కూడా తలపిస్తున్నాయి. ఒక్కసారిగా పుష్కలంగా వర్షాలు పడడంతో అన్ని చోట్లా ఒకేసారి దమ్ములు, నాట్లు ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభంలో జూన్‌లో వర్షాలు ఆశించిన స్థాయిలో పడినప్పటికీ, జూలై ముఖం చాటేశాయి. జూన్‌లో కురిసిన వర్షాలతో విత్తనాలు చల్లుకున్న రైతులు జూలైలో వానలు పడకపోవడంతో ఆకుమడులను కాపాడుకోవడానికి నానా పాట్లూ పడ్డారు. తీరా ఈ నెలలో నాటు వేద్దామని ప్రయత్నించినా, దమ్ములకు సరిపడా వానలు లేకపోవడంతో నాట్లు వేయలేని నిస్పహాయ స్థితిలో మునిగిపోయారు. ఈ నెల మూడోవారం వరకూ మండలాల్లో 65శాతం లోటు వర్షపాతం నమోదైంది. చోడవరం, మాడుగుల సబ్ డివిజన్‌ల పరిధిలోని మండలాల్లో ఏటా ఆగస్టు నెలాఖరునాటికి 90శాతం నాట్లు పూర్తికావలసి ఉండగా, ఒక్క మాడుగుల మండలం మినహా మిగిలిన మండలాల్లో కనీసం 15శాతం కూడా వరినాట్లు పడలేదు. మరోవంక వరినారు ముదిరిపోతుండడంతో రైతుల్లో ఆందోళన కూడా అంతేస్థాయిలో పెరిగింది. ఈ ఏడాది వ్యవసాయానికి అదను దాటిపోయిందనుకుంటున్న తరుణంలో, వచ్చిన అల్పపీడనం రైతులకు ఊపిరిపోసిందనే చెప్పాలి. దీని ప్రభావంతో అన్ని మండలాల్లో భారీగానే వర్షం పడడంతో పంటపొలాల్లో భారీగా నీరు చేరింది. ప్రత్యేకించి ప్రస్తుతం కురుస్తున్న వానలు మెట్ట ప్రాంతాల రైతులకు ఎక్కడలేని ఊరటనిచ్చాయనే చెప్పాలి. వర్షాలు ఆశాజనకంగానే ఉండడంతో గ్రామాల్లో ఒకపక్క వరినాట్లు, దమ్ములతో రైతులు బిజీ అయ్యారు.

నక్కపల్లి మండలంలో వర్షాధారం వున్న ప్రాంతాల్లో కేవలం 120 హెక్టార్లలో మాత్రమే మొదటి వారంలో వరి నాట్లు పడ్డాయి. వారం రోజులుగా ఓ మోస్తరుగా వర్షాలు పడుతుండడంతో వరి నాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటి వరకూ మండలంలో సుమారు 1350 హెక్టార్లలో రైతులు వరినాట్లు వేశారు. వర్షాల్లేక వరి నారుమడులు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో రెండో వారం నుంచి వర్షాలు మొదలయ్యాయి. దీంతో అన్నదాతలు ఊపిరిపీల్చుకున్నారు. వ్యవసాయ కూలీలు కూడా బిజీగా కన్పిస్తున్నారు. కొన్ని చోట్ల పొలం పనులకు వ్యవసాయ కూలీల కొరత కూడా ఏర్పడింది.

భూములిచ్చి 13 నెలలు

- అడిగితే ఇదిగో అదిగో అంటున్నారు
- కారిడార్ కోసం భూములిచ్చిన రైతులు గగ్గోలు
- అప్పులకు వడ్డీ కట్టలేకపోతున్నామంటూ ఆవేదన
- ఇంకా రూ.250 కోట్ల బకాయిలు
- ఒక రొయ్యల పరిశ్రమ భూములకు అధికారులు అమితాసక్తితో పరిహారం పంపిణీ
- నిధులు మంజూరుకాకపోవడం వల్లే ఆలస్యం : ఎస్‌డీసీ సత్తిబాబు

చందనాడ గ్రామం



పరిహారం.. పరిహాసం..

గ్రామాల్లో జిరాయితీ భూములివే..	
చందనాడ	847.10 ఎకరాలు
రాజయ్యపేట	700.99
డీఎల్‌పురం	452.90
వేంపాడు	309.61

ప్రభుత్వ భూములివే .....

గ్రామాలు	ఎకరాలు
రాజయ్యపేట, బోయపాడు	954.07
బుచ్చిరాజుపేట	192.12
చందనాడ	581.44
డీఎల్‌పురం	487.72
వేంపాడు,అమలాపురం	460.56
నల్లమట్టిపాలెం	31.26
ఎన్.నర్సాపురం	33.39

మొత్తం 2741.64 ఎకరాల ప్రభుత్వ భూముల్లో 1330.93 ఎకరాల డి.పట్టా భూములుగా నిర్ధారించారు. వీటి సర్వే కూడా పూర్తయింది.

(ఆంధ్రజ్యోతి/నక్కపల్లి)

విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ప్రభుత్వం వత్తిడి మేరకు భూములిచ్చిన రైతులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కాంగ్రెస్ పాలన నుంచి తమకు జీవనాధారమైన భూములను పరిశ్రమల కోసం ఇవ్వలేమంటూ భూసేకరణ వ్యతిరేక పోరాటకమిటీని రైతులు ఏర్పాటు చేసి భారీ ఉద్యమాన్ని నడిపించారు. ఎన్ని ఎత్తులు వేసినా ,ప్రాధేయపడినా, బతిమిలాడినా భూములిచ్చేందుకు రైతులు ముందుకురావడం లేదని అధికారులు ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. దీంతో టీడీపీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించింది. భూములివ్వడానికి రైతులను ఒప్పించి దారికి తెచ్చుకోవడం కోసం అధికార యంత్రాంగం, అధికారపార్టీ నాయకులు చేసిన నెట్‌వర్క్ వర్క్‌అవుట్ అయింది. 2009 నుంచి 2015వరకూ కలిసికట్టుగా వున్న భూసేకరణ వ్యతిరేక పోరాటకమిటీలో వున్న టీడీపీ నాయకులు,రైతులను ముందుగా ఒప్పించగలిగారు. రైతులు భూములివ్వమని తెగేసి చెప్పినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం విభజించి పాలించు అన్నట్టు రైతు ఉద్యమాన్ని అణగదొక్కడంలో విజయం సాధించింది. ఆరేళ్లపాటు పట్టువిడవకుండా ఏకబిగిన సాగిన భూ సేకరణ ఉద్యమం గత ఏడాది ఏప్రిల్ లో నీరుగారిపోయింది.

దీంతో రైతులు భూములివ్వకపోతే ఆ తరువాత భూములిచ్చినా పరిహారం కోసం ఏళ్ల తరబడి నిరీక్షించాల్సివుంటుందని, కోర్టుల ద్వారా పరిహారం పొందాలంటూ జిల్లా స్థాయి అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. టీడీపీకి చెందిన రైతు నాయకులు భూములిచ్చేందుకు వారిని తమ దారికి తెచ్చుకోవడంలో టీడీపీ నాయకులు పావులు కదిపారు. దీంతో అందరికంటే ముందుగానే భూములివ్వడానికి తాము అంగీకారమేనంటూ పలు గ్రామాలకు చెందిన టీడీపీ వర్గానికి చెందిన రైతులు,రైతు నాయకులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

చెప్పింది ఒకటి.. జరిగేది మరొకటి

ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతులు భూములిచ్చినా వారం లేదా పది రోజుల్లో పరిహారాన్ని చెల్లిస్తామని , అదీ కుదరకపోతే నెల రోజుల్లో ఆరు నూరైనా పరిహారం పూర్తిస్థాయిలో చెల్లిస్తామంటూ ఎస్‌డీసీలు సహా జిల్లా స్థాయి అధికారులంతా 2016 ప్రారంభంలో గ్రామాల్లో రైతులకు చెప్పారు. ఇందుకుగాను ప్రభుత్వం ఎకరా జిరాయితీ భూమికి రూ.18లక్షలు ధర నిర్ణయించింది. ఇదిగాక భూముల్లో వున్న పంటలు/తోటలు, ఇతర భవనాలు, కట్టడాలకు అదనపు పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఒకవేళ ఎవరైనా రైతులు భూములివ్వడానికి వెనుకడుగు వేస్తే , ఆ తరువాత పరిహారం పొందేందుకు నానా ఇబ్బందులు పడాల్సివుంటుందని రైతుల్లో అధికారులు ఒక భయాందోళన సృష్టించారు. ఇక అందరూ భూములిచ్చిన తరువాత తాము ఇవ్వకపోతే నిజంగా ఇబ్బందులు పడాలన్న ఉద్దేశంతో రైతులు ఓకే చెప్పేశారు.

ఏపీఐఐసీ అధికారుల పర్యవేక్షణలో భూ సేకరణ ప్రక్రియకు గత ఏడాది ఏప్రిల్ - మే నెలల్లో శ్రీకారం చుట్టారు. ఇందుకుగాను నలుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను భూ సేకరణ ,పరిహారం మంజూరు నిమిత్తం అప్పటి జిల్లా కలెక్టర్ యువరాజు నియమించారు. ఏపీఐఐసీ గుర్తించిన జిరాయితీ భూముల సేకరణను నిర్విఘ్నంగా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి చేయగలిగింది.

పూర్తయిన సర్వే

నక్కపల్లి మండలంలోని చందనాడ, రాజయ్యపేట, డీఎల్‌పురం, వేంపాడు రెవెన్యూ గ్రామాల పరిధిలో దాదాపుగా 2,310 ఎకరాల జిరాయితీ భూముల సర్వే ప్రక్రియను గత ఏడాది జూలై నెలాఖరునాటికి పూర్తి చేశారు. మొదట అధికారులు చెప్పినట్టే భూ సేకరణ జరిగిన తరువాత కొంతమంది రైతులకు పరిహారాన్ని ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. ఆ తరువాత మిగిలిన వారంతా పరిహారం కోసం ఎదురుచూస్తున్నా వారికి నిరాశే ఎదురైంది.

13 నెలలుగా పడిగాపులు

నక్కపల్లి మండలంలో 2,310 ఎకరాల జిరాయితీ భూములకు సంబంధించి ఎకరానికి రూ.18 లక్షలు చొప్పున దాదాపుగా 950 ఎకరాల భూములకు సంబంధించి పరిహారాన్ని సంబంధిత రైతులకు అందజేశారు.



చందనాడలోని భూములు

ఈ పరిహారం పొందిన వారిలో ఎక్కువగా ప్రభుత్వం,అధికారుల వద్ద పలుకుబడి వున్నవారితో పాటు, ఒక రొయ్యల పరిశ్రమ కూడా వుంది. చందనాడ రెవెన్యూ పరిధిలోని బోయపాడు పరిసర గ్రామాల్లో మూతబడిన ఒక హేచరీకి సంబంధించి సుమారు 180ఎకరాలకు సంబంధించి రూ.34 కోట్లు నేరుగా చెల్లించారు. ఈ రెవెన్యూ పరిధిలో మరో నలుగురైదుగురు రైతులకు మాత్రం పరిహారం చెల్లించి, మిగిలిన వారికి రేపు, మాపు అంటూ కాలం గడిపేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అంటే ఇంకా దాదాపు 1360 ఎకరాల భూములకు సంబంధించిన రైతులు 13 నెలల నుంచి పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు.

అప్పులు తీర్చలేక ,వడ్డీ కట్టలేక ...

కారిడార్ కోసం ఆరుమాసాల కిందట ఏపీఐఐసీకి భూములు అప్పగించిన రైతుల పరిస్థితి ఇప్పుడు కుడితలో పడిన ఎలుకలా తయారైంది. అధికారులు మాట విని నెల రోజుల్లోపు పరిహారం వస్తుందన్న ఆశతో కుటుంబ అవసరాలు, గృహనిర్మాణాలు,పంటల సాగు, పిల్లల చదువులు, వివాహాలకు సంబంధించి చాలా మంది రైతులు వడ్డీలకు అప్పులు చేశారు. ఆరు మాసాలు గడుస్తున్నా పరిహారం అందకపోవడంతో అప్పు తీరక, వడ్డీ కట్టలేక నరకయాతన పడుతున్నారు. మరి కొందరు రైతులు తమ పిల్లల పెళ్లిళ్లను కూడా డబ్బులేక వాయిదా వేసుకున్నారు.

అడ్వాన్సులు పోతాయన్న భయం ..?

తాము పూర్వం నుంచి నివసిస్తున్న గ్రామాల్లో భూములను ప్రభుత్వానికి ఇచ్చేయడంతో భూముల్లేకపోతే బతుకు లేదన్న ఆలోచనతో కొందరు రైతులు ఇతర ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేశారు. పరిహారం వచ్చిన తరువాత మొత్తం ఇచ్చేద్దామన్న ఆశతో నర్సీపట్నం, కోటవురట్ల, కొడవటిపూడి వెంకటాపురం, ఎలమంచిలి, ఎస్.రాయవరం, పరిసర ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్లకు ఆరు నెలల షరతుతో భూములు కొన్న రైతులు అప్పులు చేసి రూ.3 నుంచి రూ.5 లక్షలు చొప్పున ఒక్కో ఎకరానికి అడ్వాన్సులు చెల్లించారు. ఇలా నక్కపల్లికి చెందిన దాదాపు 85 మంది రైతులు ఈ రకమైన అడ్వాన్సులు ఇచ్చినట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్లకు గడువు ముగియడంతో కొందరు ఇచ్చిన అడ్వాన్సు సొమ్ముకూడా పోయిందని రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. మరికొందరు అడ్వాన్సులు కూడా పోతాయన్న భయం రైతులను వెంటాడుతోంది.

బడ్జెట్ లేకే పరిహారం ఇవ్వలేదు




నక్కపల్లి మండలంలో 2,310 ఎకరాల జిరాయితీ భూములను సేకరించిన మాట వాస్తవమే. ఇప్పటికి దాదాపు రూ.200 కోట్లు పరిహారం సుమారు 950 ఎకరాలకు సంబంధించి అందజేశాం.వేంపాడు పరిధిలో దాదాపు పరిహారం పంపిణీ పూర్తయింది. మరో రూ.250 కోట్లు పరిహారం రైతులకు ఇవ్వవల్సివుంది. నిధుల్లేక ఇవ్వలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే రైతులకు అందజేస్తాం.

- సత్తిబాబు, ఎస్‌డీసీ

అధికారుల మాటల్లో నిజం లేదు

మా అన్నదమ్ములందరికీ కలిసి 20 ఎకరాల భూములున్నాయి. ఎకరానికి రూ.18 లక్షలు పరిహారంతో పాటు కొబ్బరిచెట్లకు రూ.6వేలు, జీడి,మామిడి చెట్లకు రూ.4వేలు చొప్పున పరిహారం ఇస్తామని మొదట అధికారులు చెప్పారు. కాని ఆ తరువాత ఈ పరిహారం తగ్గించినట్టు చెబుతున్నారు. అధికారుల మాటలు విని భూములిచ్చి తప్పు చేశాం. నా సొంతంగా ఏడెకరాల భూమి వుంది. కేవలం 1.8 సెంట్లకు మాత్రమే పరిహారం అందజేశారు. మిగిలిన పరిహారం కోసం అడుగుతుంటే ఏడాది నుంచి 15 రోజుల్లో ఇస్తామని చెబుతున్నారు.

- తళ్లా అప్పలస్వామి, రైతు,చందనాడ



విశాఖ-చెన్నై కారిడార్ కోసం ప్రభుత్వం సేకరించిన జిరాయితీ భూములివే

బలవంతంగా లాక్కున్నారు



రైతులకు భూమిలివ్వడం ఇష్టం లేకపోయినా ప్రైవేట్ వ్యాపారస్తుల కోసం ప్రభుత్వం రైతుల భూములను బలవంతంగా లాక్కుని, వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోంది. భూములివ్వడం వల్ల రైతాంగం ,దానిపై ఆధారపడ్డ వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుంది. ప్రభుత్వం చెప్పే మాటలకు,చేసే పనులకు ఎక్కడా పొంతన వుండడం లేదు.భూములిచ్చిన రైతులు పరిస్థితి చేతులుకాలాక ఆకులు పట్టుకున్నట్టుగా వుంది. అప్పులకు వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు.

- గంటా తిరుపతిరావు, తమ్మయ్యపేట

బలవంతపు భూ సేకరణ



ఎకరానికి రూ.18 లక్షలు చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించి రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించింది. ఆ ధరకు వేరే చోట భూములు కొనాలంటే రావడం లేదు. భూముల్లేకపోతే ఎంత డబ్బున్నా ఏదొక అవసరం కోసం ఖర్చయిపోతుంటుంది. ఏ పరిశ్రమ ఎక్కడ వస్తుందో చెప్పకుండా, గ్రామసభలు నిర్వహించకుండా , బలవంతంగా భూములను లాక్కొంది. కేవలం ప్రభుత్వం భూ బ్యాంక్ కోసమే రైతుల ఉసురుతీసుకుంటుందని చెప్పాలి.

- ఎం.అప్పలరాజు, సీపీఎం డివిజన్ కన్వీనర్

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. శరీరంలోని అవయవాలన్నింటిలో నేత్రాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలన్నా...జీవనం సాఫీగా సాగాలన్నా కంటి చూపు ఎంతో అవసరం. అయితే చాలామంది చూపు లేక అంధత్వంతో జీవితాలను వెళ్లదీస్తున్నారు. జిల్లాలో సుమారు 30 శాతానికిపైగా ప్రజలు వివిధ రకాల కంటి సంబంధిత సమస్యలతోనూ, సుమారు పది శాతం మంది అంధత్వ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడం నేత్రదానంతోనే సాధ్యం. ప్రజల్లో నేత్రదానం, కంటి సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

అంధత్వంపై దృష్టి పెడదాం

- జిల్లాలో 10 శాతం మంది అంధత్వ సమస్యలతో సతమతం
- చూపు లేక జీవితాల్లో అంధకారం
- నేత్రదానంతోనే వెలుగులు
- అవగాహన లేక, అపోహలతో ముందుకురాని జనం
- ప్రజల్లో చైతన్యానికి స్వచ్ఛంద సంస్థల కృషి
- జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పక్షోత్సవాలు

నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా...





దేశంలో ఏటా సుమారు రెండు లక్షల మంది కంటి చూపును కోల్పోతున్నట్టు పలు సర్వేల్లో వెల్లడైంది. జిల్లాలో కూడా సుమారు 30 శాతం మంది వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 5-10 శాతం మంది ప్రజలు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు. అటువంటి వారికి దృష్టిని ప్రసాదించేందుకు నేత్రదానం ఒక్కటే మార్గం. అయితే ప్రజల్లో నేత్రదానం పట్ల అవగాహన లేకపోవడం తో జిల్లాలోని కొన్ని వందల మంది అంధత్వంతోనే జీవితాలను వెల్లదీస్తున్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పలు స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో నేత్రదానంపై అవగాహన కలిగిస్తూ చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాయి.


కార్నియా అంధత్వం అంటే..

కంటి చూపును కోల్పోయేలా చేస్తున్న వాటిలో ప్రధానమైనది కార్నియా అంధత్వం. కేటరాక్ట్, గ్లకోమా వంటి వాటి వల్ల కూడా చాలా మందిలో కంటిచూపు పోతున్నప్పటికీ నేత్రదానం ద్వారా కార్నియా అంధత్వంతో దృష్టిని కోల్పోయిన వారికి మాత్రమే దృష్టిని ప్రసాదించే అవకాశముంది. కనుపాపపై అద్దంలా ఉండే పొరని కార్నియా అంటారు. ఈ పొర ఏదైనా వ్యాధి వల్ల గానీ, గాయం వల్లగానీ పాడైతే కంటి చూపు తగ్గిపోయి పూర్తిగా దృష్టిలోపం వచ్చే అవకాశముంది. వీరికి నేత్రదానంతోనే తిరిగి దృష్టిని ప్రసాదించవచ్చు. పోషకాహార లోపం, అంటువ్యాధులు, రసాయనిక చర్యల వల్ల జరిగే ప్రమాదాలు, వంశపారంపర్యం, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా కార్నియా అంధత్వం బారినపడే అవకాశముంది. నేత్రదానం చేసిన వారి కార్నియా మార్పిడితోనే అటువంటివారిలో దృష్టిని తీసుకువచ్చే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

నేత్రదానంలో భాగస్వాములను చేసేలా..

జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏటా నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ నేత్రదానంలో భాగస్వాములను చేసేలా అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రధానంగా నేత్రదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను నివృత్తి చేయడంతో పాటు నేత్రదానం వల్ల ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్న విషయాన్ని తెలియజేస్తారు.

కార్నియా మాత్రమే సేకరణ



మృతి చెందిన వ్యక్తి నుంచి కార్నియాను మాత్రమే సేకరిస్తారు. కనుగుడ్డును కాదు. నేత్రదానం చేస్తే పూర్తిగా కంటిని తీసుకుపోతారేమోనని ప్రజల్లో అపోహలు ఉండడం వల్ల నేత్రదానానికి దూరంగా ఉంటున్నారు. దీనిని పూర్తిగా విడనాడాలి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఈ విధంగా ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడుతోంది. జిల్లాలో సుమారు 45 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలు, ఇతర కారణాల వల్ల ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. సంబంధిత కుటుంబ సభ్యులు నేత్ర బ్యాంకులకు సమాచారం అందిస్తే వారి ఆమోదం మేరకు శస్త్ర చికిత్సలను నిర్వహించి కార్నియా(నల్లగుడ్డు)ను సేకరిస్తారు. కంటికి ఎటువంటి గాట్లు పడవని, కుటుంబ సభ్యుల ఇష్టం మేరకు దాతల వివరాలను గోప్యంగా ఉంచడమో, బహిరంగపరచడమో చేస్తారు.

ఎవరైనా నేత్రదానం చేయొచ్చు

నేత్రదానం ఎవరైనా చేయవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. కళ్లజోడు పెట్టుకునేవారు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం వ్యాధులతో బాధపడేవారు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించు కున్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు. కార్నియా స్వచ్ఛంగా ఉన్న ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయవచ్చు.

నేత్ర పరీక్షలు తప్పనిసరి

జిల్లాలో అధిక శాతం పిల్లల్లో నల్లగుడ్డు సమస్యలు కనిపిస్తున్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు. టీవీని అధికంగా చూడడం, తలనొప్పితో బాధపడడం, ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చునేవారిలో కార్నియా (నల్లగుడ్డు) అంధత్వం వస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. 45 ఏళ్లు పైబడినవారు, కంటికి దెబ్బలు తగిలినవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

పెరుగుతున్న అవగాహన

గతంతో పోలిస్తే రెండేళ్లుగా జిల్లాలో నేత్రదానం చేస్తున్నవారి సంఖ్య కొంత పెరిగినట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు. ఏటా రెండు వేలకుపైగా కార్నియాలను సేకరిస్తున్నారు. మోహిసిన్ ఐ బ్యాంక్, ఇతర స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కలిగిస్తూ కార్నియాలను సేకరిస్తున్నాయి. నేత్రదానం చేయాలనుకునేవారు 0891-2552544, 2511238, 9849903068 నంబర్లను సంప్రతించవచ్చు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం



నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడుతున్నాం. పదిహేను రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలను కలిసి నేత్ర దానం గురించి వివరిస్తున్నాం. విద్యార్థులతో కలిసి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. జిల్లాలో 5-10 శాతం మంది కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు. అయితే ఆ స్థాయిలో నేత్రదానం చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రమాదాలు, ఇతర కారణాల వల్ల చనిపోతున్న వారిలో పది శాతం మంది నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చినా జిల్లాలో అంధత్వాన్ని నివారించవచ్చు. దీనిపై ప్రజల్లో అవగాహన పెరగాలి.

- డాక్టర్ వైవీఎల్ నరసింహం,
సూపరింటెండెంట్, ప్రాంతీయ కంటి ఆస్పత్రి

ఏడొంపుల ఘాట్... ప్రయాణమంటే హడల్

- ప్రమాదకరంగా మలుపులు
- రక్షణ గోడలు లేని కల్వర్టులు
- హెచ్చరిక బోర్డుల ఏర్పాటుపై అలక్ష్యం



ఘాట్‌రోడ్ పొడవునా అంచులు కోతకు గురైన దృశ్యం

కొయ్యూరు: ఈ ఘాట్‌రోడ్డుపై ప్రయాణమంటే హడలే.. ఎక్కడికక్కడ మలుపులు... పెద్దపెద్ద గోతులు... కోతకు గురైన అంచులు.. రక్షణ గోడలు కరువైన కల్వర్టులు.. అధికారుల నిర్లక్ష్యానికి... ప్రయాణికుల అసహనానికి అద్దం పడుతోంది ఏడొంపుల ఘాట్‌రోడ్డు. ఈ ఘాట్ నాలుగు కిలోమీటర్లు పొడవునా ఎక్కడా హెచ్చరిక బోర్డులు లేవు. రోడ్డు అంచులు కోతకు గురై ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే అవకాశం లేదు. రోడ్డు అంచులు అరడుగు లోతున కోతకు గురై ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునే అవకాశం లేకుండా ఉంది. ఈ ఘాట్‌లో ప్రమాదకర మలుపులు నాలుగు ఉన్నాయి. వాటివద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చెయ్యకపోవడంతో కొత్తవారు ఎవరైనా ఎక్కడ మలుపు ఉందో తెలియక తికమకపడాల్సిందే. ఘాట్ మధ్యలో మూడో మలుపు దాటాక ఓ ఇరుకు కల్వర్టు ఉంది. దీనికి రక్షణ గోడలు లేకపోవటంతో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనంతో సహా పక్కనే ఉన్న లోయలో పడిపోవాల్సిందే. ఘాట్ పొడవునా జంగిల్ క్లియరెన్సు చేపట్టకపోవటంతో రోడ్డు పక్కన తుప్పలు బలిసిపోయి కనీసం దారి కూడా కనిపించని పరిస్థితి. ఘాట్ ప్రారంభంలో చింతాలమ్మ గుడి దాటాక కొండవాగు ఉంది. ఇది దొంగ గెడ్డగా నానుడి. ఎప్పుడు ఇందులో నీరు ఉధృతంగా ప్రవహిస్తుందో తెలీకపోవడంతో ఒక్కోసారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంటుంది. వర్షాకాలంలో ఈ వాగు ఉధృతిలో చిక్కుకుని తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా ఈ ఏడొంపుల ఘాట్‌రోడ్డును విస్తరించే చర్యలు తీసుకోవాలని, మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, కల్వర్టులకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని, రోడ్డు పక్కన బలిసిపోయిన తుప్పలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ఛిద్రమైన రోడ్డు



హెచ్చరిక బోర్డులు లేని మలుపు

ఘనంగా 'షాలిని' ప్రీ రిలీజ్ వేడుకలు



షాలిని చిత్రం పోస్టర్ ఆవిష్కరిస్తున్న చిత్ర యూనిట్ సభ్యులు

నర్సీపట్నం టౌన్: పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాలులో షాలిన్ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆడియోకు సంబంధించిన తొలి క్యాసెట్‌ను 13వవార్డు కౌన్సిలర్ వర్రె శ్రీనివాసరావుకు అందజేశారు. బిచ్చగాడు చిత్రానికి పాటలు రాసిన భాష్యశ్రీ, చిత్ర నిర్మాణ పి.వి.సత్యనారాయణ, నర్సీపట్నం ప్రాంతానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్లు భవాని, రేఖా రామకృష్ణ తదితరులు సమావేశంలో ప్రసంగించారు. నర్సీపట్నంలో సినిమా నిర్మాణం ప్రారంభం, ఇతర వేడుకలు జరుపుకోవడానికి సెంటిమెంట్‌గా బాగా పనిచేస్తాయని దర్శకుడు షీరాజ్ అన్నారు. చిత్రంలోని నాలుగు పాటలు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంటాయన్నారు. చిత్రాన్ని హర్రర్ నేపథ్యంలో చిత్రీకరించినప్పటికీ ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయన్నారు. నర్సీపట్నం ప్రాంతానికి చెందిన వారు చిత్ర నిర్మాణానికి సహకరించినందున ఇక్కడ ఈకార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. చిత్రాన్ని సెప్టెంబర్ ఒకటో తేదీన విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. స్వర్ణ ప్రొడక్షన్స్ బ్యానర్ ఆధ్వర్యంలో చిత్ర నిర్మాణం జరిగిందన్నారు. చిత్రానికి సంగీతం నవనీత్ చారి, మాటల రచయిత బాలసురేష్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో హోంగార్డు మృతి

నర్సీపట్నం: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న పీలా శంకరరావు (40) అనే అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందాడు. విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో డ్యూటీ విషయమై శంకరరావును పదిరోజుల క్రితమే పట్టణ పోలీస్ అధికారులు పంపించగా తీవ్ర జ్వరం, పచ్చకామెర్లతో బాధపడుతున్న శంకరరావును శుక్రవారం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శంకరరావు మృతదేహానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబీకుల్లో ఎవరైనా అర్హులుంటే వారికి హోంగార్డు ఉద్యోగం ఇస్తామని, శాఖాపరంగా కొంత ఆర్థిక సహాయం అందుతుందని హోంగార్డుల విభాగం కమాండెంట్ రాజు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

అనంతగిరి: మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ దాసరితోట గ్రామానికి చెందిన చేపల సీత(36) అనే మహిళ ఆదివారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. సీత భర్త చనిపోయి మూడేళ్లవుతుందని, అప్పటి నుంచి తమ కుమారుడు పైడిరాజుతో కలిసి వుంటోంది. శనివారం రాత్రి ఏడున్నరగంటలకు జీలుగుపాడు గ్రామం నుంచి వచ్చిందని, ఉదయం లేచి చూసేకరికి వారి ఇంట్లోనే విగత జీవిగా పడి వుందని గ్రామస్థులు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

అనకాపల్లిటౌన్: స్థానిక జాతీయ రహదారిలోని ఉమ్మలాడ జంక్షన్ వద్ద ఆదివారం రాత్రి త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి తూర్పుగోదావరిజిల్లా వేమవరం వెళుతున్న పాల ట్యాంకర్ ఉమ్మలాడ జంక్షన్‌కు వచ్చే సరికి ఎడమ వైపు నుంచి అధిగమించాలనే ఉద్దేశంతో కారు డ్రైవర్ ముందుకు రావడంతో లారీ ముందు బంపర్ కారుకు తగిలింది. దీంతో కారు రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయింది. ఈ ఘటనలో కారులో ఉన్న నలుగురు గాయాలు లేకుండా బయటపడ్డారు. కారు కొంత దెబ్బతింది. ఈ ఘటనతో అనకాపల్లి నుంచి ఎలమంచిలి వైపు వెళుతున్న మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

పోలీస్‌స్టేషన్ ఎదుట మృతుడి బంధువులు, చినకందిపూడి గ్రామస్థుల ఆందోళన

నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపడతామని ఎస్ఐ హామీతో ఆందోళన విరమణ



అరుణ్‌కుమార్ మృతదేహం



పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న ప్రజలు

బుచ్చెయ్యపేట: తనపై దాడిచేసి కొట్టారన్న మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి భీముని అరుణ్‌కుమార్(17) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. చినకందిపూడి గ్రామానికిచెందిన భీముని అరుణ్‌కుమార్‌కి బుచ్చెయ్యపేటకు చెందిన తాటికొండ చిరంజీవినాయుడు, గాడి మహాలక్ష్మినాయుడు, కొల్లి రాముల మధ్య ఈనెల 16న వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇది కాస్త చినికి చినికి గాలివానగా మారడంతో అరుణ్‌కుమార్‌ను చిరంజీవి తదితరులు కొట్టారు. దీనిని అవమానంగా భావించిన అరుణ్‌కుమార్ ఈనెల 18న పురుగుల మందు తాగాడు. నోటి నుంచి నురుగులు రావడంతో విషయాన్ని గమనించిన తల్లి లక్ష్మి, కుటుంబ సభ్యులు చికిత్స కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. అరుణ్‌కుమార్ పరిస్థితి విషమంగా వుండడంతో కేజీహెచ్‌కు తరలించాలన్న వైద్యుల సిఫార్సు మేరకు కేజీహెచ్‌లో చేర్పించి చికిత్స అందించారు. చికిత్స పొందుతున్న అరుణ్‌కుమార్ 25వ తేదీన అపస్మారక స్థితి నుంచి కొద్దిగా కోలుకున్నాడు. తనను బుచ్చెయ్యపేటకు చెందిన చిరంజీవినాయుడు, రాము, మహాలక్ష్మినాయుడులు కొట్టి బెదిరించినందునే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని అరుణ్‌కుమార్ తెలిపినట్టు తల్లి లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 26న పరిస్థితి విషమించడంతో అరుణ్‌కుమార్ మృతిచెందాడు. ఈ మేరకు బుచ్చెయ్యపేట పోలీసులకు కేజీహెచ్ నుంచి సమాచారం అందడంతో ఎస్ఐ కృష్ణారావు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కృష్ణారావు తెలిపారు.

మృతుడి బంధువుల ఆందోళన

ఆత్మహత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ చినకందిపూడి గ్రామస్థులు, బుచ్చెయ్యపేటకి చెందిన మృతుడి బంధువులు ఆదివారం పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. నిందితులను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. నిందితులుగా ఆరోపణలున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని, నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపడతామని ఎస్ఐ కృష్ణారావు హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళన విరమించారు. వివాహేతర సంబంధం కారణంగానే అరుణ్‌కుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిసింది.

ఖండివరం పల్లెనిద్ర రసాభస



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సత్యనారాయణ



వాదోపవాదాలు చేసుకుంటున్న ఇరు వర్గీయులు

గ్రామ పంచాయతీ పాలనపై వాదోపవాదాలు

అడుగడుగునా నిలదీత

అధికారులు నచ్చజెప్పినా వినని వైనం

చీడికాడ: మండలంలోని ఖండివరంలో శనివారం రాత్రి జరిగిన పల్లెనిద్ర రసాభసగా మారింది. శనివారం సాయంత్రం మండల ప్రత్యేక అధికారి టి.సత్యనారాయణ, ఎంపీపీ కుచ్చు కళావతి, ఎంపీడీవో ఆర్ఎం.గ్లాడ్స్, తహసీల్దార్ భాగ్యవతి, పలువురు అధికారులు గ్రామంలోగల వీధుల్లో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాత్రి గ్రామ రామకోవెలలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. తొలుత గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకరి శ్రీనివాసరావు గ్రామ పంచాయతీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా వుందని, వీధులైట్లు వేయలేదని, పంచాయతీ సమావేశాలు నిర్వహించలేదని నిలదీయడంతో ఎంపీపీ కుచ్చు కళావతి కలుగజేసుకోగా కొంతసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం సర్పంచ్ ముత్యాలనాయుడు, సుంకరి శ్రీనివాసరావు వాదోపవాదాలు చేసుకున్నారు. మండల కోఆర్డినేటర్ శాంతింపజేస్తుండగా తాము అడిగిన సమస్యలకు సమాధానం చెప్పాల్సిందేనని నిలదీశారు. ఖండివరం గ్రామానికి ఆనుకొని మూడు పంచాయతీలు వున్నా ఇక్కడ పూర్తిస్థాయిలో లైన్‌మెన్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా మన్నారు. ఆయుష్ వైద్యాధికారి, కాంపౌండర్ కూడా లేరని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్థులు మూకుమ్మడిగా లేచి వాదోపవాదాలు చేసుకున్నారు. ఈ తరుణంలో ఎంపీపీ కుచ్చు కళావతి, మండల ప్రత్యేక అధికారి టి.సత్యనారాయణ కలుగజేసుకొని శాంతింపజేశారు. అనంతరం గ్రామంలో మూడు నెలలుగా ఉపాధి హామీ పథకం పనులు చేసినా బిల్లులు ఇవ్వలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఏపీవో మురళీకృష్ణ సమాధానం చెబుతూ గ్రామానికి రూ.5లక్షలు పేమెంట్లు రావలసి వుందన్నారు. కట్టిన మరుగుదొడ్లకు బిల్లులు కూడా ఇవ్వలేదన్నారు. మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికే పల్లెనిద్ర కార్యక్రమం జరుగుతోందని, అందరూ శాంతియుతంగా ఉండాలని కోరారు.స్థానిక హైస్కూల్‌లో అటెండర్, స్వీపరు సమస్య ఉందని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకురాగా ఇందుకు సంబంధించి అధికారి సమాధానం చెబుతుండగా, దీనిపై సంతృప్తి చెందని ప్రజలు మూకుమ్మడిగా లేచి వాదోపవాదాలు చేసుకున్నారు. అప్పటికే రాత్రి సుమారు 9-40 గంటలు కావడంతో సభను ముగించి రామకోవెలలో అధికారులు పల్లెనిద్ర చేశారు.

రోటరీక్లబ్ ఆఫ్ అనకాపల్లి ఎలైట్ కార్యవర్గం ప్రమాణస్వీకారం



కార్యవర్గ ప్రమాణస్వీకారం జరుగుతున్న దృశ్యం

నెహ్రూచౌక్: స్థానిక న్యూకాలనీలో గల రోటరీ హాల్‌లో శనివారం రాత్రి రోటరీక్లబ్ ఆఫ్ అనకాపల్లి ఎలైట్ ఆవిష్కరణ, చార్టర్ ప్రజెంటేషన్, కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ ఎస్‌వీఎస్ రావు (ఐపీడీజీ) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చార్టర్ అధ్యక్షుడిగా శ్రీరామదాసు గోవిందరావుకు చార్టర్‌ను అందించి ప్రమాణస్వీకారం చేయగా కార్యదర్శిగా కొణతాల వెంకటరావును ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 62 సంవత్సరాలు చరిత్ర ఉన్న రోటరీక్లబ్‌కు రోటరీక్లబ్ ఆఫ్ అనకాపల్లి ఎలైట్ పోటీ క్లబ్ కాదని అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.రవిరామ్‌జవహర్, రిటైర్డు ఏజీలు టి.రవి, కెఎల్ఎన్ కుమార్, క్లబ్ సలహాదారుడు తాకాశి ఉమామహేశ్వరరావు,అధికసంఖ్యలో క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

అచ్యుతాపురం: పురుగుల మందు తాగి యువకుడు దోసూరు ఉన్నత పాఠశాల భవనంపై మృతిచెందాడు. ఇందుకు సంబంధించి గ్రామస్థులతో పాటు పోలీసులు తెలిపిన వివరాలిలావున్నాయి. దోసూరుకు చెందిన తమరాన శ్రీనివాసరావుకు భార్య వరలక్ష్మితో పాటు కుమారుడు వినీష్, కుమార్తె చిన్ని వున్నారు. భార్యభర్తల మధ్య గొడవలు రావడంతో భార్య పిల్లలతో తుని వద్దగల వెలంపేటలో వుంటోంది. శుక్రవారం శ్రీనివాసరావు తన భార్య ఇంటికి వెళ్లి శనివారం సాయంత్రం తిరిగి దోసూరు వచ్చేశాడు. ఆదివారం ఉదయానికి దోసూరు ఉన్నత పాఠశాల భవనంపై మృతిచెంది వున్నాడు. పక్కనే పురుగుల మందుకి చెందిన నాలుగు సీసాలున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం మృతదేహానికి పోస్టుమార్టం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు.



సదస్సులో మాట్లాడుతున్న కవి అంశుమన్ కర్

గురజాడ మేధ అపూర్వం

సమాజం కోసం పనిచేసేవాడే కవి ● ఆయా పాత్రలో ఒదిగి రాయడం వల్లే జీవం

'కన్యాశుల్కం'పై వక్తల అభిప్రాయం ● రెండో రోజూ ఉత్సాహంగా వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం 'కన్యాశుల్కం' సమాజంలో ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాల సందర్భంగా ఏయూ ప్లాటినమ్ జూబ్లీ హాల్‌లో జరుగుతున్న కార్యక్రమానికి ఆదివారం పలువురు రచయితలు హాజరయ్యారు. నూటపాతికేళ్ల చరిత్ర కలిగిన కన్యాశుల్కం ఇప్పటికీ ప్రభావం చూపుతుందంటే.. ఆయన మేధ అసాధారణమైందని అతిథులు అభివర్ణించారు. రెండు రోజుల నుంచి ఉత్సవంలా సాగుతున్న ఈ కార్యక్రమాలకు దేశం నలుమూలల నుంచి రచయితలు, అభిమానులు, నాటకకర్తలు తరలివచ్చారు. కన్యాశుల్కం విశిష్టతను, ఇతర భాషల్లో ఆ అంశంపై చేసిన రచనలతో సామీప్యతను పలువురు వివరించారు. దీనిపై శోధించిన అంశాలను సభికులకు వివరించారు. ఇతర భాషల్లో సాగిన రచన కన్నా... గురజాడ ఏ విధంగా గొప్ప.. అన్న విషయాన్ని తమదైన శైలిలో వివరించారు... అందులోని కొత్త అర్థాలకు భాష్యం చెప్పారు. ఉదయం జరిగిన తొలి సదస్సుకు శేఖరమంత్రి ప్రభాకరరావు స్వాగత ఉపన్యాసం చేశారు. విజయచంద్ర అధ్యక్షత వహించారు. అనంతరం పలువురు కన్యాశుల్కంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గురజాడ అప్పారావు ప్రభావం తెలుగు సాహిత్యంలో ఎలా పెనవేసుకున్నది వివరించారు. ఆయన రచన చదివిన అంశుమన్ కర్ ఒక కవితను రాసి వినిపించారు.

సమాజం పట్ల ఆర్తితో రాశారు..



గురజాడ సమాజం పట్ల ఆర్తితో కన్యాశుల్కాన్ని రాశారు. ఆయన ప్రయోగించిన వివిధ భాషల పదజాలం కోసం మరో నిఘంటువే అవసరమని అందుకే అన్నారు. ఇందులోని ఏ దృశ్యాన్నైనా విడిగా ప్రదర్శించినా, చదివినా ఆనందించగలం. అలాంటి రచన ఇప్పటివరకు రాలేదు. లోకంలో వుండే పోకడలు, మనుషుల తీరు, సంఘర్షణలు అన్నీ ఇందులో ప్రతిఫలిస్తాయి. ఆయన నాటకం తొలిసారి ప్రదర్శితమైన విజయనగరంలోని బొంకులదిబ్బను అభివృద్ధి చేయాలి.

-డీవీ సూర్యారావు, రచయిత

సమాజం కోసం రాసేవాడే కవి

-ఆచార్య వెలమల సిమ్మన్న

గురజాడ అప్పారావు ఏ ప్రయోజనం కోసం కన్యాశుల్కాన్ని రాశారో.. అంతకంటే ఎక్కువ ప్రభావాన్నే చూపగలిగారు. ఇన్నేళ్లైనా దీనిని చదువుతున్నామంటే.. ఆయన సాహిత్యమెంత గొప్పదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన సాహిత్యానికి ఇన్నేళ్లు అని చేప్పలేం. తెలుగు జాతి ఉన్నంతకాలం కన్యాశుల్కం వుంటుందని నా అభిప్రాయం. కన్యాశుల్కాన్ని రసధ్వని కావ్యంగా అభివర్ణించవచ్చు. అన్నింటికన్నా ముఖ్యం సమాజం. ఆ సమాజం కోసం పాటుపడేవాడే కవి.

ఇప్పటికీ కన్యాశుల్కం ఉంది..

-అంబళ్ల జనార్ధన్, మహారాష్ట్ర

మరాఠీలో బాల్య వివాహాలపై గోవింద్ భళ్లాల్ రాశారు. కానీ కన్యాశుల్కంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాలకు మద్దతుగా, సమాజంలోని రుగ్మతలపై.. ఇలా అనేక అంశాలను స్పృశిస్తూ రాసి విజయం సాధించారు. ఈ విషయంలో గురజాడ గెలిచాడనే చెప్పాలి. ఇప్పటికీ సమాజంలో కన్యాశుల్కం ఉంది. ఎంతో అధ్యయనం చేసి గురజాడ దీనిని రాశారని స్పష్టమవుతుంది. సమాజానికి చెప్పాల్సిన విషయాలను తన పాత్రల ద్వారా ఎంతో చక్కగా వివరించారు.

ఎన్నో అభ్యుదయ అంశాలున్న కథ

-మిరియాల గౌతమ్, యువ కవి

ఆర్థిక, మత సంబంధాలు సమాజానికి ఎంతో మూలం. సమాజంలో మార్పులపై, వ్యవస్థలోని లోపాలపై కన్యాశుల్కంలో ప్రస్తావించడం వల్ల అన్ని వర్గాలను ఆకట్టుకోగలిగింది. అంతకంటే ప్రత్యేకమైంది.. వాడుక భాషలో దానికి రచన చేయడం వల్ల ప్రాణం పోసినట్టయిందిజ ఎన్నో అభ్యుదయ అంశాలున్న ఇలాంటి కథ మరొకటి లేదని కచ్చితంగా చెప్పవచ్చు. అందుకే ఇన్నేళ్లైనా దాని ప్రభావం సమాజం మీద కనిపిస్తూనే ఉంది.

కొరవడుతున్న నాటక ప్రక్రియ



నేడు నాటక రచనల్లో ప్రక్రియ కొరవడుతోంది. నాటక ప్రక్రియను, టెక్నిక్స్‌ను అధ్యయనం చేసి గురజాడ రెండోసారి కన్యాశుల్కం రాయడం వల్ల ప్రత్యేకత నిలుపుకుంది. ఇప్పుడంతా ప్రైజ్‌ల ఆధారంగా నాటక రచన సాగుతోంది. గురజాడ ఆనాడే ఆధునిక మహిళను అంచనా వేయగలిగారు గానీ... నిడివి పరంగా మోడరన్ థియేటర్‌ను అంచనా వేయలేకపోయారని నా అభిప్రాయం. కన్యాశుల్కంతో ఎంతో పరిశోధించిన ఆయన.. అంత నిడివి ఆధునిక కాలానికి సరికాదని ఊహించలేకపోయారు.

-సుబ్రహ్మణ్యం, ఢిల్లీ, ఆంధ్ర అసోసియేషన్

ఆ పాత్ర తనదైనట్టుగా భావించి..



గురజాడ కన్యాశుల్కంలో రాసిన అన్ని పాత్రల్లో ఆయన ఒదిగిపోవడం వల్లే ఆ నాటకానికి ఇంత గొప్పతనం చేకూరింది. కథలోని పాత్ర తనదే అయినట్టు రచయిత భావించడం వల్ల ఇన్నేళ్లు సజీవంగా ఉంది. ఇలాంటి రచనలు 125 ఏళ్లు కాదు.. మరో 1,250 ఏళ్లు గడిచినా.. చెక్కుచెదరవు.

ఆయన రెండో ఎడిషన్‌లో మధురవాణిని హీరోగా చేసి సమాజహితానికి ప్రయోగించారు. వేశ్య వృత్తిలో ఉన్న మహిళను ఆదుకోవాలంటే ఏం చేయాలి? గురజాడ ఆధునిక మహిళ పాత్ర ఏంటి? అన్నవి ఆసక్తికర అంశాలు.

-జగద్ధాత్రి, రచయిత్రి

బెంగాలీ రచనతో సామీప్యత



బెంగాలీ సాహిత్యంతో గురజాడ సాహిత్యాన్ని కలిపి చూస్తే.. గురజాడ రచన మహా అద్భుతమని చెప్పక తప్పదు. కన్యాశుల్కంపై బెంగాలీలో దీనబంధు మిత్రో రాసిన దాని కన్నా.. గురజాడ కన్యాశుల్కం అన్ని పాత్రలకు న్యాయం చేశారనిపించింది. ఆ ఇద్దరి రచనల మధ్య సామీప్యత ఉన్నా... గురజాడ రచనలో సామాజిక అంశాల ప్రస్తావన ఎక్కువగా ఉంది. కన్యాశుల్కం చదివాక గురజాడ మీద ఓ కవిత కూడా రాయాలనిపించింది. ఆయన అద్భుతమైన కవి.

-అంశుమన్ కర్, కవి





ఏయూ అసెంబ్లీ హాల్‌లో కన్యాశుల్కం నాటకాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న దాడి వీరభద్రరావు తదితర ప్రముఖులు

అబ్బురపరిచిన కన్యాశుల్కం

విశాఖ కల్చరల్, ఆగస్టు 27: గురజాడ కన్యాశుల్కం నూటపాతికేళ్ల జాతీయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏయూ అసెంబ్లీ హాల్‌లో మహాకవి గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకాన్ని సంక్షిప్తంగా ప్రదర్శించారు. మొజాయిక్ సాహిత్య సంస్థ సమర్పణలో విజయనగరం కళాకారుడు సన్యాసిరావు దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటకం సందేశాత్మకంగా సాగింది. సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపాలి, శుల్కం తీసుకుని ఆడపిల్లల అమ్మకాన్ని అరికట్టాలని సూచించడం, బాల్య వివాహాల నిషేధం, కుల దూషణ ఉండకూడదని, సంఘ సంస్కరణ కోసం గురజాడ రాసిన ప్రతి సంఘటనను హావభావాలు... హాస్య సన్నివేశాలతో ఆహూతుల హృదయాలను హత్తుకునేలా నాటక ప్రదర్శన సాగింది. నాటక ప్రదర్శన మధ్యలో పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లినా ప్రేక్షకులు నిరుత్సాహపడకుండా ఆద్యంతం తిలకించారు. ఈ నాటకంలో గిరీశంగా టి.అనిల్, రామప్ప పంతులుగా రాజగోపాల్, మధురవాణిగా మణిబాల, పూటకూళ్లమ్మగా బి.లక్ష్మి, సురభి విద్యావతి, బీవీఎస్ కృష్ణమోహన్, ఆదియ్య మాష్టారు, జొన్నలగడ్డ, తోద్బవ్, ఆర్.సత్యనారాయణ, ఇ.విజయ్‌కుమార్, మీనా తదితరులు తమ పాత్రలకు పూర్తి స్థాయిలో న్యాయం చేసి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. ముందుగా కళాకారులు, రచయితలు, అతిథులను ఘనంగా సత్కరించారు.

నాటక ప్రదర్శన అభినందనీయం

-మంత్రి గంటా శ్రీనివాసరావు

ఈ తరానికి కన్యాశుల్కం గొప్పతనాన్ని తెలియ జేయడానికి నాటకాన్ని ప్రదర్శించడం అభినందనీయమని రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి ఏయూ అసెంబ్లీ హాల్‌లో నాటకం తిలకించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాకినాడలో ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ నాటక ప్రదర్శన ఉందని తెలియడంతో చూసేందుకు వస్తానని నిర్వాహకులకు తెలియజేశానన్నారు. ఈ నాటకం చూస్తే ప్రేరణ కలుగుతుందని... ఈ కన్యాశుల్కం సజీవ రూపమన్నారు. ఇందులో పాత్రధారులు ఎంతోబాగా నటించారన్నారు. మహిళ అభ్యున్నతి గురించి ఆలోచించడం, బాల్య వివాహాలు చేస్తే అనర్థాలు వస్తాయని నాటకం ద్వారా హెచ్చరించారన్నారు. తెలుగు భాష ఉన్నతికి కృషి చేసిన మహాకవి గురజాడ ఆదర్శనీయులన్నారు. గురజాడ సాహిత్యం, ఆదర్శాలు పాఠ్యాంశంగా వున్నాయని, అయితే మరింత విపులంగా అందుబాటులో ఉంచగలిగితే విద్యార్థుల ఆలోచనలు మారుతాయని మంత్రి గంటా అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులను గంటా సత్కరించారు.




కళాకారులతో మంత్రి గంటా శ్రీనివాసరావు

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4}y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$
2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$
3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$
4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department
5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$
6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683
7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$
8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10+25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$
9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.
10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156+175+20a} \times b - 37440$
and $\frac{175}{156+175+20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}}y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$
12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$
13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$
14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$
15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు

అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూ‌ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in



తాజంగి గ్రామం

వణుకుతున్న తాజంగి

- వరుస మరణాలతో భయం..భయం..
- పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు స్పందించిన ఐటీడీఏ పీవో
- తక్షణమే వైద్య సేవలు అందించాలని లోతుగెడ్డ వైద్యాధికారికి ఆదేశం
- గ్రామంలో జ్వరపీడితులకు రక్త పరీక్షలు



జ్వరాలతో బాధపడుతున్న పావణి, లక్ష్మి

చింతపల్లి : మండలంలోని తాజంగి గ్రామం వరుస మరణాలతో వణికిపోతోంది. పక్షం రోజుల్లో ఆరుగురు గిరిజనులు ఇక్కడ మృతి చెందగా, 30 మంది వరకు ఆదివాసీలు జ్వరాలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. దీంతో ఎప్పుడు ఎవరి పరిస్థితి ఎలా ఉంటుందోనని హడలిపోతున్నారు. ఇదిలావుంటే, ఈ గ్రామంలో మరణాలపై ఆదివారం పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రవి పట్టన్‌శెట్టి తక్షణమే స్పందించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు చికిత్సలు జరపాలని లోతుగెడ్డ వైద్యాధికారిని ఆదేశించారు.

దీంతో తాజంగి పీహెచ్‌సీ పారామెడికల్ సిబ్బందితో కలిసి వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ గ్రామాన్ని సందర్శించారు. వ్యాధులతో మరణించిన వారి కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యాధులతో బాధపడుతున్న 68మంది ఆదివాసీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 32మంది జ్వరబాధితులకు రక్తపరీక్షలు చేశారు.



లేవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు

మంచాన పడిన ఇంటికొకరు

గ్రామంలో ప్రస్తుతం ఇంటికి ఒకరు చొప్పున వ్యాధులతో బాధపడుతున్నారు. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న వారికి పరీక్షలు జరిపి సెలైన్ బాటిళ్లను ఎక్కిస్తున్నారు. తాజంగి గ్రామంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యాధికారి వచ్చి వైద్య సేవలందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజంగి వైద్యాధికారి విధుల్లో కొనసాగుతున్నారా..? సెలవులో ఉన్నా అన్నది కూడా తెలియడం లేదు.



మృతుల కుటుంబాలతో మాట్లాడుతున్న వైద్యాధికారి సత్యనారాయణ

వ్యాధి సోకిన రెండు రోజుల్లో మరణం

తాజంగిలో వ్యాధి సోకిన రెండు రోజుల్లోనే మరణించారని ఆయా కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఆరోగ్యవంతులైన తమ వారికి ఆకస్మికంగా చలిజ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు రావడం రెండు రోజుల్లోనే మరణించడం జరిగిపోయిందని ఆయా కుటుంబాలు కన్నీరు మున్నీరవుతున్నాయి. వ్యాధి సోకిన వెంటనే మందులు వేసుకున్నప్పటికి వ్యాధులు అదుపులోకి రాలేదని చెబుతున్నారు.

ప్రస్తుతం 30 మంది జ్వరపీడితులు

గ్రామంలో ప్రస్తుతం 30 మంది జ్వరాలతో బాధపడుతున్నారు. వీరంతా బాగా నీర్సించి నడవలేని స్థితిలో ఉన్నారు. వి.హేమంత్ కుమార్, సిరిగం రాధకృష్ణ, కిల్లో పావని, కిల్లో లక్ష్మిలు తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు.



రాధాకృష్ణ

వీరికి చికిత్సలు అందిస్తున్నప్పటికీ కోలుకోవడానికి మూడు నుంచి నాలుగు రోజులు పడుతుందని వైద్యులు చెబుతున్నారు.

బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలి

గ్రామంలోని వారికి వ్యాధులు అదుపులోకి వచ్చే వరకూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలి. గ్రామంలో పలు రకాల వ్యాధులతో 52 మంది బాధపడుతున్నారు. జ్వరపీడితుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వ్యాధులు అదుపులోకి వచ్చే వరకూ మూడు రోజులపాటు వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలి.

- ఉగ్రంగి లక్ష్మణరావు,
కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు

తాజంగిలో వైరల్ జ్వరాలు

తాజంగిలో 32 మంది జ్వరబాధితులకు రక్తపరీక్షలు నిర్వహించాం. ప్రస్తుతం ఆదివాసీలు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల వైరల్ జ్వరాలు ప్రబలాయి. ప్రస్తుతం గ్రామంలో వ్యాధులు అదుపులోనే ఉన్నాయి.

- ఎల్.సత్యనారాయణ,
వైద్యాధికారి, లోతుగెడ్డ పీహెచ్‌సీ

పథకాలపై ప్రజలకు అవగాహనకే పల్లె నిద్ర

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

మాడుగుల : ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవేయడంలో అధికారులు విఫలమవుతున్నారని, దీనిని సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పల్లె నిద్రలో భాగంగా శనివారం రాత్రి మాడుగుల బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో బస చేసిన కలెక్టర్ తొలుత విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పథకాన్ని ప్రజల్లోకి చేరవేసేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పల్లె నిద్ర, గ్రామ సభ వంటి వాటిని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, నూరు శాతం మార్కులు పొందేలా కృషి చేయాలని ఇప్పటికే ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించడంతో పాటు వారికి ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తితే మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. శనివారం రాత్రి పల్లె నిద్ర అనంతరం ఆదివారం వేకువజాము 4.55 గంటలకు లేచి టీ తాగిన అనంతరం కలెక్టర్ విశాఖకు బయల్దేరి వెళ్లారు.



విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

మాడుగులలో సమస్యల పరిష్కారానికి వినతులు

మాడుగుల నియోజక వర్గానికి ప్రధాన కేంద్రమైనప్పటికీ సమస్యలు తీరడం లేదని పల్లె నిద్రకు ఇక్కడికి విచ్చేసిన కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు పలువురు వివరించారు. సమస్యలపై భారత నిర్మాణసేన అధ్యక్ష, కార్యదర్శులు గౌరీపట్టపు మహేష్, చక్రధరమహంతి మధు తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. మాడుగుల అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని వివరించారు. ముఖ్యంగా కోడూరు నుంచి ఖండివరం మీదుగా చీడికాడ రోడ్డు పనులకు నిధులు మంజూరైనా పూర్తి కాలేదన్నారు. మాడుగులకు మారుమూల ప్రాంతాల నుంచి కళాశాల, పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేవన్నారు. మాడుగులలో ఉన్న ముప్ఫై పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని, డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం మాడుగులలో ఏర్పాటు చేయాలని కోరారు. వీరితో పాటు మరికొంత మంది సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న భారత నిర్మాణసేన సభ్యులు

ముగిసిన జిల్లా స్థాయి చెస్ పోటీలు



విశాఖపట్నం (స్పోర్ట్సు): జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా అండర్-11 బాలుర, బాలికల చదరంగం పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర విభాగంలో వై.సాయి నిఖిల్, అర్జున్ కృష్ణన్ సురేష్, బాలికల విభాగంలో ఎం.వర్షిణి, ఏ.స్వాతి విజేతలుగా నిలిచారు. వాగ్దేవి స్కూల్లో జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, ఆర్బిటర్ ఎంవీఎస్ ప్రసాద్, వంశీకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన నలుగురు క్రీడాకారులు కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

ఇద్దరు టీచర్లకు జాతీయ అవార్డు

అనకాపల్లి/మాడుగుల రూరల్: జిల్లాలో ఇద్దరు టీచర్లు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక య్యారు. గొట్టేటి రవి (బయోలజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్- యూపీ పాఠ శాల, ఎండాడ, చినగదిలి మండలం), వైజీఎస్ చక్రవర్తి(ఎస్జీటీ- ప్రాథమిక పాఠ శాల, మారేడుపూడి, అనకాపల్లి)లకు ఈ అవార్డు లభించింది. ఈమేరకు కేంద్రమా నవ వనరుల మంత్రిత్వ శాఖలో పాఠ శాల విభాగం నుంచి అధికారికంగా స మా చారం వచ్చింది. ఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా యులను జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక చేస్తారు. జిల్లా నుంచి ఎంపికైన టీచర్లు సెప్టెంబరు 5న ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకుంటారు. అవార్డు, రూ.50 వేల నగదు, మెరిట్ సర్టి ఫికెట్, సిల్వర్ పతకం అందజేస్తారు.

అవార్డు బాధ్యతను పెంచింది

జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యుడిగా ఎంపికైన గొట్టేటి రవి 1990లో ఎస్జీటీగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అనేకచోట్ల పనిచేసిన రవికి 2002లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభిం చింది. పనిచేసే చోట పిల్లలకు బోధ నతోపాటు పాఠశాల అభివృద్ధికి కృషిచేసే రవి, ఎండాడ యూపీ పాఠశాలను కార్పొ రేట్ స్థాయికి తీసుకువచ్చారు. 2009లో బదిలీపై ఎండాడ వచ్చినపుడు అక్కడ 130 మంది పిల్లలు వుండేవారు. ప్రస్తుతం 500 మంది పిల్లలున్న పాఠశా లగా విస్తరించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నుంచి ఎండాడ పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. తాజాగా బదిలీల కౌన్సెలింగ్‌లో వి.మాడుగుల మండలం పెంటయ్యపాలెం యూపీ పాఠ శాల ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై రవి వెళ్లారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2002, 2012లో జిల్లా స్థాయి అవార్డులకు రవి ఎంపిక య్యారు. కాగా జాతీయ అవార్డుకు ఎంపిక కావడంపై రవి సంతోషం వ్యక్తం చేశారు. 27 ఏళ్లపాటు నిబద్ధత, అంకిత భావంతో పనిచేసినందుకు తగిన గుర్తింపు లభించిందన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల ప్రజల అభివృద్ధే లక్ష్యం

-శ్రీనివాస పార్శ్వ లీడ్ సీఎస్ఆర్ శ్రీనివాస్

కొత్తూరు: విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పు, పిల్లలకు మెరుగైన విద్యాబోధన చేయడం ద్వారా ప్రజలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని శ్రీనివాస పార్శ్వ లీడ్ సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) పీఎస్ఎం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని సుందరయ్యపేట పంచాయతీ శివారు అచ్చియ్యపేటలో గల ప్రజా చేతన కార్యాలయంలో ఏజెన్సీ ప్రాంతాల్లోగల శంకరన్ తాత ఆటల బడుల్లో పనిచేస్తున్న వాలం టరీ టీచర్స్‌కు ఇస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చేయడం కోసం శ్రీనివాస పార్శ్వ సీఎస్ఆర్‌లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజా చేతన వాలంటరీ ఆర్గనైజేషన్‌తో కలిసి చింతపల్లి మండ లంలో ఏ.శనివారం, జి.మాడుగుల మండలంలో గడుతూరు, సులబం, వంజరి, బంగారుబుడ్డి తదితర విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి ఏడాది గడచిందన్నారు. ఆయా విద్యా కేంద్రాల్లో అన్ని వయస్సుల వారికి మెరుగైన విద్యాబోధన చేసేందుకు ట్రైబల్ టీచర్స్‌ను వాలంటీర్లుగా నియమించామన్నారు. టీచర్ల సామర్థ్యం పెంపొందించేందుకు విద్యా నిపుణులతో మూడు నెల లకు ఒకసారి శిక్షణ ఇస్తున్నామని అందులో భాగంగా పిల్లలకు ఆటల ద్వారా పాఠ్యాంశాలను చదవటం, రాయడం, నేర్చుకో వడం తదితర అంశాలను టీచర్లకు నేర్పడం, విద్యా కేంద్రాల పరిస్థితులపై ఆరా తీయడం జరుగుతుందన్నారు. శ్రీనివాస పార్శ్వ అధినేత సురేష్ రాయుడు చిట్టూరి ముఖ్యంగా స్కూల్ ఎడ్యుకేషన్, పర్యావరణం, అగ్రికల్చర్, లైవ్లీహుడ్స్ తదితర వాటిని మరింత అభివృద్ధి చేసేందుకు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నెలట్ గ్రామంలో ఎడ్యుకేషన్, అగ్రికల్చర్, ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా తుల్లా గ్రామంలో డిజిటల్ లిటరసీ(డిజిటల్ యూనిటీ) తరగతుల ప్రారంభించనున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో విద్యానిపుణులు విద్యా రాఘవన్, సూర్య ప్రభ, ప్రజా చేతన కార్యదర్శి మారుతి రామలక్ష్మి, వివిధ ప్రాంతాల నుంచి ప్రజాచేతన విద్యా వలంటీర్లు పాల్గొన్నారు.




వలంటరీ టీచర్లకు శిక్షణ ఇస్తున్న దృశ్యం... (ఇన్‌సెట్‌లో) శ్రీనివాస పార్శ్వ లీడ్ సీఎస్ఆర్ శ్రీనివాస్





మాక్ ప్రదర్శనతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు... కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఫకీరప్ప, రవిశంకర్

అవగాహనతోనే ప్రమాదాలు దూరం

మాక్ ప్రదర్శనతో ఆలోచింపజేసిన విద్యార్థులు

విశాఖపట్నం: నిత్యం రోడ్డు ప్రమాదాలను చూస్తున్నా నగరవాసుల్లో ఎటువంటి మార్పు రాకపోవడంతో జూమ్ కార్స్ కెన్ ఫౌండేషన్, లోకల్ వైర్ విశాఖ ట్రాఫిక్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వినూత్నంగా అవగాహన కల్పించారు. తీరంలోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో 'భంగిమ'ల ద్వారా మాక్ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశాఖ డీసీపీ ఫకీరప్ప, ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ రవిశంకర్ నారాయణ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఫకీరప్ప మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలను కళ్లకు కట్టినట్టు చూపించడం అభినందనీయమ న్నారు. రవిశంకర్‌నారాయణ్ మాట్లా డుతూ ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనను త్వరలో వీడియో రూపంలో విడుదల చేస్తామని నిర్వాహకులు తెలిపారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ అతిక్రమణ, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ తదితర సమయాల్లో ప్రమాదాలు ఎలా జరుగు తాయో విద్యార్థులు వివరించారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.30
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.50
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.45
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.70
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.–
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.60
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.80
శనగ పప్పు	రూ.80
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.30
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	-----	-----
రెండో రకం	-----	-----
మూడో రకం	-----	-----

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విష యాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులే షన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమాను బంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌ల లాభిస్తాయి. మెయిల్స్ శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తు వులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కె టింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమా చారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషి స్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమి త్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహ రించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నా హాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ► ....
2. వియోనిగం ► ....
3. ఖాతంసుప్ర ► ....
4. చాపంయతి ► ....

చుక్కలు కలపండి




తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 26 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 26 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబరు 23 నుంచి డిసెంబరు 26 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు ఉన్నాయి (మధ్యలో సెప్టెంబరు 19,23,27,28, 29,30, అక్టోబరు1,7,14 తప్ప)
ఆర్జిత సేవలు : అక్టోబరు 28 వ తేదీ ఉన్నాయి.
కళ్యాణ మండపం: టీటీడీ కల్యాణ మండపం ఆగస్టు నెలలో 30,31, సెప్టెంబరు 1,2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15,16,17,19 ఖాళీ ఉంది.

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు,
ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం



APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 06333

చాపరాయిలో కేరింత!



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారి ఆదివారం కళకళలాడింది. వరుస సెలవులు రావడంతో సుదూర ప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో విచ్చేశారు. గత వారం రోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండడంతో పైనుంచి వరద నీరు చాపరాయిలో వచ్చి చేరుతోంది. దీంతో బురదగా రంగులో ఉన్న ఈ నీటిని ఆసక్తిగా తిలకిస్తున్నారు. కొందరు ఇందులో దిగి ఫొటోలకు ఫోజులిస్తున్నారు. ఆదివారం కొద్దిపాటి వర్షం పడినా పర్యాటకులకు ఎటువంటి ఆటంకం కలగలేదు. వాతావరణం కాస్త మబ్బుగా ఉండడంతో బ్యాంబో చికెన్, చికెన్ కబాబ్‌లకు విపరీతంగా డిమాండ్ ఏర్పడింది. - డుంబ్రిగుడ

బొర్రా గుహల్లో కాసింత..

ప్రకృతి అందాలతో అలరారుతున్న బొర్రా గుహలకు పర్యాటకుల సందడి తగ్గింది. ఈ ఆదివారం 3,500 మంది మాత్రమే సందర్శించగా, పర్యాటకాభివృద్ధి సంస్థకు రూ.2 లక్షల ఆదాయం వచ్చినట్టు మేనేజర్ బద్రి తెలిపారు. వినాయక చవితి నుంచి వరుస సెలవులు వచ్చినప్పటికీ పెద్దగా ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపలేదు. వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకుల సంఖ్య గత వారంతో పోల్చిచూస్తే సగానికి పైగా తగ్గింది.

- అనంతగిరి రూరల్





మ్యూజియంలో అంతంత!

పర్యాటకులు లేక అరకులోయలోని గిరిజన మ్యూజియం వెలవెల బోయింది. ప్రతి ఆదివారం వచ్చే పర్యాటకుల్లో కనీసం పదిశాతం మంది కూడా రాలేదు. గత శని, ఆది వారాలు సెలవు దినాలు కావడంతో పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఈ వారం పరిస్థితి భిన్నంగా కనిపించింది. దీంతో పర్యాటకులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు నిరాశ చెందారు. - అరకు రూరల్

ఐదు వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

- రాష్ట్రంలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో ఏర్పాటు
- విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి
- పరికరాలు అందజేసిన రోటరీ క్లబ్ సభ్యులు

అనకాపల్లి : ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఐదు వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఇక్కడి రోటరీ కల్యాణ మండపంలో ఆదివారం డిజిటల్ క్లాసులకు సంబంధించిన మెటీరియల్ రోటరీ క్లబ్ సభ్యులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న 51 పాఠశాలలకు డిజిటలైజేషన్ మెటీరియల్‌ను రోటరీ క్లబ్ సమకూర్చడం అభినందనీయమన్నారు. ఇప్పటికే ఈ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన బెంచ్‌లు, ఇతర మెటీరియల్ సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొల్పే డిజిటల్ తరగతులకు అవసరమయ్యే ఖర్చును 30 శాతం ఎన్ఆర్ఐలు, 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విజయనగరంలో ఉన్న శ్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దారని, అదే విధంగా అనకాపల్లి పట్టణంలో ఉన్న శ్మశానవాటికను కూడా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జీవీ రామారావు, నామినీ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరభద్రారెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.జగదీశ్వరరావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు పీవైఎన్ రావు, వి.రవిరామ్‌జవహర్, రోటరీ అనకాపల్లి శాఖ అధ్యక్షుడు బుద్ధ రమణాజీ, సెమినార్ చైర్మన్ కె.సతీష్, కార్యదర్శి రామ్మోహన్‌రావు, టీడీపీ నాయకులు డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ కేవీ సత్యవతి, కాయల మురళీ, కుమార్‌రాజా పాల్గొన్నారు.



వెదురుపర్తి పాఠశాలకు డిజిటల్ తరగతులకు అవసరమైన పరికరాలను అందిస్తున్న క్లబ్ సభ్యులు

అక్టోబర్ 2 నుంచి విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్



అక్టోబర్ రెండో తేదీ నుంచి విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయనున్నట్టు మంత్రి చెప్పారు. ముందుగా భీమిలి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. భీమిలి నియోజకవర్గంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 70 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వీరందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి అన్ని రకాల రక్త పరీక్షలు చేయించి వారికి అనారోగ్య సమస్యలు ఉంటే అవసరమైన వైద్యం అందిస్తామని వివరించారు.

అప్పన్న రూపంలో ఆదిదేవుడు



అనకాపల్లి పట్టణంలో వినాయక నవరాత్రి వేడుకలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గంగిరేవి చెట్టు వద్ద సింహాద్రి అప్పన్న రూపంలో కొలువుదీరిన గణనాథుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు.

- అనకాపల్లి టౌన్

చింతపల్లిలో మూగబోయిన ఫోన్లు

చింతపల్లి: మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ సెల్ ఫోన్లు, ల్యాండ్‌లైన్లు మూగబోయాయి. ఆదివారం మధ్యాహ్నం నుంచి బీఎస్ఎన్ఎల్ 2జీ, 3జీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కాగా ల్యాండ్‌లైన్లు కూడా పని చేయడం లేదు. దీంతో చింతపల్లి ప్రజలకు ఇతర ప్రాంతాలతో సమాచార ప్రక్రియ స్తంభించిపోయింది. ఆదివారం సెలవు కావడంతో సెల్ సంకేతాలు తెగిపోవ డానికి గల కారణాలను చెప్పేందుకు బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో స్థానికులకు ఇబ్బందులు తప్పలేదు.

కొత్తవి నిర్మించరు.. పాతవి పట్టించుకోరు!

ధారకొండ పాఠశాలకు భవనాల కొరత

ఎనిమిది తరగతులకు రెండే గదులు

శిథిల వరండాలోనే బిక్కుబిక్కుమంటూ చదువులు

అసంపూర్తిగా వదిలేసిన నూతన భవనం

ఆ భవనాలను చూస్తే గుండె ఝల్లుమంటుంది. లోపలకు అడుగిడితే పరిస్థితి భయానకంగా ఉంటుంది. ఒక్క క్షణం కూడా అక్కడ ఉండలేమనిపిస్తుంది. ఒకవేళ సాహసం చేసి ఉన్నా, ఏ క్షణంలో కూలిపోతుందోనని మనసు తట్టి లేపుతుంది. ఇంత దయనీయమైన స్థితిలో అమాయక గిరిజన విద్యార్థులు చదువులు సాగిస్తున్నా..! పాలకులు, అధికారులకు చీమ కుట్టినట్టయినా లేకపోవడం జనాలను కలచి వేస్తుంది. ఇదీ ధారకొండ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో దుస్థితి!


కూలిపోయే దశకు చేరిన ఓ తరగతి గది

సీలేరు: ధారకొండ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులను తరగతి గదుల కొరత పట్టి పీడిస్తున్నది. ఈ విద్యాలయంలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకూ ప్రస్తుతం 136 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారు. వారికి సరిపడా తరగతి గదులు లేవు. ఉన్నవి పూర్తిగా శిథిల స్థితికి చేరాయి. అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియని భయానక పరిస్థితిలో ఉన్నాయి. దీంతో ఆ భవనాలను వినియోగించలేని పరిస్థితి. అలాగే తరగతి గదుల లోపల పశువుల శాలలను తలపించే విధంగా వాతావరణం ఉంది. అయినప్పటికీ ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఆ భవనాల వరండాల్లోనే తరగతు లను నిర్వహించాల్సి వస్తున్నది. కొన్ని తరగతుల విద్యార్థులను బయట కూర్చోబెట్టి విద్యా బోధన చేస్తున్నారు. ఈ క్రమంలో వర్షాలు కురిసినా, ఎండలు కాసినా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ పట్టించుకునే నాథులే లేకపోవడం వారి దౌర్భాగ్యంగా స్థానికులు చెప్పుకుంటున్నారు.

శిథిల భవనాలు తొలగించకపోతే ప్రమాదం

ఈ పాఠశాలను 1973లో ప్రారంభించి నప్పుడు రేకుల షెడ్డుతో కూడిన ఒక భవనం నిర్మించారు. ఇప్పటికి 44 సంవత్సరాలు కావస్తుం డడంతో అది కూలిపోయే దశకు చేరింది. ఈ షెడ్డును పదేళ్లుగా విని యోగించకపోయినప్పటికీ అధికారులు తొలగించే చర్యలు చేపట్టడం లేదు. దీంతో గాలివానలకు ఇది కూలి పోయే ప్రమాదం ఉందని, పిల్లలు ఖాళీ సమయాల్లో ఆ రేకుల షెడ్డు పక్కనే సంచరిస్తుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.



ఎనిమిది తరగతులకు ఇద్దరే ఉపాధ్యాయులు

ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు బోధన చేసేందుకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే ఉన్నారు. సమావేశాలు, సెలవులు, ఇతరత్రా పనుల నిమిత్తం ఎవరైనా బయటకు వెళ్తే, ఉన్న ఒక్క ఉపాధ్యాయుడే మొత్తం పిల్లలకు పాఠా లను బోధించాలి. ఇలాగైతే ఏ స్థాయిలో విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి పాఠశాల నూతన భవనం పూర్తి చేయాలని, పాత వాటికి మరమ్మతు పనులు చేపట్టాలని, ఉపాధ్యాయులను పూర్తి స్థాయిలో నియమించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



అసంపూర్తిగా నూతన భవనం


రెండేళ్లుగా పూర్తికాని అదనపు భవనం

విద్యార్థులకు తరగతి గదుల సమస్య ఉందని అనేక సార్లు అధికారులకు స్థానికులు, ఉపాధ్యా యులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు 2015లో రెండు తరగతి గదులు ఉండే ఒక భవనాన్ని మంజూరు చేశారు. అయితే నిధులు సక్రమంగా మంజూరు కాకపోవడంతో సం బంధిత కాంట్రాక్టర్ ఆ భవనాన్ని మధ్యలో వది లేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు కూడా ఈ భవన నిర్మాణంపై పెద్దగా శ్రద్ధ చూపకపోవడంతో అది అసంపూర్తిగా మిగిలిపోయింది. దీంతో రెండు తరగతి గదుల్లోనే ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకూ తరగతులు నిర్వహించాల్సి వస్తున్నది.


గిడ్డి ఈశ్వరిని పరామర్శిస్తున్న అరకు ఎమ్మెల్యే కిడారి

ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని పరామర్శించిన కిడారి సర్వేశ్వరరావు

పాడేరు రూరల్: కాలుకు తగిలిన గాయంతో ఇబ్బంది పడుతూ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని అరకులోయ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఆదివారం పరామర్శిం చారు. నంద్యాలలో జరిగిన ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే మేడ మెట్లు దిగే సమయంలో ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. నడవ లేని పరిస్థితిలో క్యాంపు కార్యాలయంలో ఉన్న ఈశ్వరిని అరకు ఎమ్మెల్యే కిడారి పరామర్శించి త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు, పెదబయలు ఎంపీపీ ఉమామహేశ్వరరావు, టీడీపీ నాయకులు రొబ్బి రాము, పాండురంగస్వామి, ఉల్లి రామారావు పాల్గొన్నారు.

తాజంగికి అదనపు వైద్య బృందాలను పంపాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలరాజు

చింతపల్లి: తాజంగి గ్రామ పంచాయతీకి అదనపు వైద్య బృందాలను పంపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు డిమాండ్ చేశారు. గ్రామంలో వరుస మరణాలపై ఆదివారం పత్రికల్లో ప్రచు రితమైన కథనాలకు ఆయన స్పందించారు. ఈ మేరకు తాజంగిని గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. మాజీ సర్పంచ్ పెనుమల కాంతమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు ఉగ్రంగి లక్ష్మణరావుతో కలిసి జ్వరాలతో మరణించిన గిరి జనుల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అలాగే వ్యాధులతో బాధ పడుతున్న రోగుల వద్దకు వెళ్లి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ, తాజంగిలో ఇప్పటి వరకూ తొమ్మిది మంది మరణించారని, 36 మంది జ్వరా లతో బాధ పడుతున్నారని చెప్పారు. ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి అందుబాటులో లేరన్నారు. ఈ విషయంలో వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందిం చాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

తాజంగి మరణాలపై మంత్రికి ఫిర్యాదు

చింతపల్లి: తాజంగిలో గిరిజనులు మృతి చెందిన ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీని వాస్‌కు ఫిర్యాదు చేస్తామని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకుల గాంధీ తెలిపారు. శివారు గ్రామాల్లో వ్యాధులతో బాధ పడుతున్న గిరిజనులకు సకాలంలో వైద్యం అందక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. తాజంగికి ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉన్నప్పటికీ సిబ్బంది స్పందించక పోవడం విచారకరమన్నారు. వైద్యాధికారి వారం రోజు లుగా పీహెచ్‌సీకి రాకుండా రిజిస్టర్‌లో సంతకాలు చేశారని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లా మని తెలిపారు. గిరిజనుల మరణాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నిమజ్జనాల్లో అప్రమత్తత అవసరం

కొయ్యూరు: వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ ఉదయ్‌కుమార్ సూచిం చారు. నిమజ్జనాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున కొండవాగు, జలాశయాల్లో పుష్కలంగా నీరు చేరిందని, వాటిలోకి దిగకూడదని సూచించారు. అలాగే మద్యం తాగి ఊరేగింపులో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అసభ్యకర నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాలపై ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పించామని సీఐ వివరించారు. ఆయన వెంట కొయ్యూరు, మంప ఎస్ఐలు రుఖ్మాంగదరావు, శ్రీనివాస్ ఉన్నారు.

13 ఎన్ఆర్ఎస్‌టీసీ కేంద్రాలు మంజూరు

కొయ్యూరు: పాఠశాలలు లేని బడీడు పిల్లలు ఉన్న 13 గ్రామాలకు ఎన్ఆర్ఎస్‌టీసీ (నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్లు) మంజూరయ్యాయని ఎంఈవో బోడనాయుడు తెలిపారు. మండలంలోని పారికలు, గంపరాయి, టేకురాయి, మునసల, టెంకలపణుకులు, కొర్రపాడు, జోడుమామిడి, కొమ్మునూరు, దడవగొయ్యి, జ్యోతులమామిడి, పిట్టలపాడు, ఈదులబంద, లోయలపాలెం గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ కేంద్రాల్లో వలంటీర్లుగా డీఎడ్, బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులను నియమిస్తామన్నారు. అర్హులైన వారు ఈ నెల 30వ తేదీలోగా మండల విద్యా శాఖ కార్యాలయానికి విద్యార్హత ధ్రువపత్రాలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440439662 సెల్ నంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు నూతన పంటల సాగుపై శిక్షణ

గూడెంకొత్తవీధి: చింతపల్లి యువజన శిక్షణ కేం ద్రంలో నూతన పంటల సాగుకు ఎంపిక చేసిన రైతులకు సోమవారం శిక్షణ ఇస్తామని పాడేరు ప్రాజెక్టు ఉద్యాన శాఖ అధికారి ప్రభాకరరావు తెలిపారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల్లో యాపిల్, డ్రాగన్‌ఫ్రూట్, స్ట్రాబెర్రీ, ఆప్రికాట్ పంటలను సాగు చేసేం దుకు వంద మంది రైతులను ఎంపిక చేశామన్నారు. ఈ పంటల సాగు పద్ధతులను వారికి వివరిస్తామన్నారు. మరో 15 రోజుల అనంతరం హిమాచల్‌ప్రదేశ్ శాస్త్రవేత్త లతో శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.

ఆంధ్రజ్యోతి
మాడుగుల
4
విశాఖపట్నం। సోమవారం 28 ఆగస్టు 2017
మాడుగుల • దేవరాపల్లి •కె.కోటపాడు • చీడికాడ

మాడుగుల ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-224233
ఎంపీడీఓ	9000 01928
తహసీల్దార్	88977 01286

సినిమా గైడ్

సాయిసిరిమేక్స్	అర్జున్ రెడ్డి
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	వివేకం



మాడుగుల రూరల్‌లోని వరి పొలాల్లో చేరిన నీరు



మాడుగుల రూరల్ : పొలాల్లో చేరిన వర్షం నీరు



చీడికాడ మండలంలోని వరహాపురంలో నీటితో కళకళలాడుతున్న పొలాలు

వర్షానందం!

- నియోజకవర్గంలో భారీ వర్షం
- నీటితో కళకళలాడుతున్న పొలాలు

మాడుగుల రూరల్/చీడికాడ/దేవరాపల్లి : నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం భారీ వర్షం పడింది. కాలువలు, పంట పొలాల్లో నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం ఉబాలకు ఎంతోమేలు చేస్తుందని భావిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాతావరణం సాధారణంగానే ఉంది. ఆ తరువాత ఆకాశమంతా ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షం కురిసింది. మెరుపులు, ఉరుములతో సుమారు గంటన్నర సేపు కుండపోతగా పడింది. దీంతో పొలాల్లో భారీగా నీరు చేరింది. రెండు రోజులుగా భారీ వర్షాలు పడుతుండడంతో ఖరీఫ్ పనులు ఊపందుకుంటున్నాయి. మాడుగుల, చీడికాడ మండలాల్లో కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన వర్షం 6గంటల వరకు పడింది. వరి, చెరకు పొలాల్లో నీరు అధికంగా చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అలాగే దేవరాపల్లిలో 15 మిలీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షం వరితో పాటు సరుగుడు, కూరగాయల పంటలకు ఉపయోగపడుతుందని రైతులు భావిస్తున్నారు.



చీడికాడలో బురదమయమైన రోడ్డు



దేవరాపల్లిలో కురుస్తున్న వర్షం

కోటవీధిలో దొంగతనాలు

చోడవరం టౌన్: స్థానిక కోటవీధిలో దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.ఇంటి ముందు నిలిపి ఉంచిన వాహనాల విడిభాగాలు చోరీకి గురవుతున్నాయన్నారు. పట్టపగలు ద్విచక్రవాహనాల్లో పెట్రోల్ చోరీకి గురవుతున్నాయన్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించి చిల్లర దొంగతనాలు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులకు పోటీలు రేపు

చోడవరం రూరల్: మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం వెంకన్నపాలెం గ్రంథాలయంలోవిద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాహకులు పాము అర్జునరావు ఆదివారం తెలిపారు. ఆ రోజు సాయంత్రం ఆరు నుంచి జరిగే ఈ పోటీల్లో తె లుగు భాషకు సంబంధించిన అంశాలపై క్విజ్, వ్యాసరచ న, వక్తృత్వపోటీలు,ఆరో తరగతి, అంతకన్నా ఎక్కువ తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొన వచ్చునని తెలిపారు.

కుంకుమ అలంకరణలో స్వయంభూ విఘ్నేశ్వరుడు



చోడవరం టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి వారు ఆదివారం భక్తులకు కుంకుమ అలంకరణలో దర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, చలపతి, స్వామిని కుంకుమతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలోభక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఏ. కోడూరులో అధికారుల పల్లెనిద్ర

కె. కోటపాడు : మండలంలోని ఎ. కోడూరు గ్రామంలో శనివారం రాత్రి అధికారులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ఆర్. పూర్ణిమాదేవి జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా గ్రామసభ నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. మెనూ ప్రకారం భోజనం అందితుందా ?లేదా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి, మరుగుదొడ్ల సదుపాయంపై ప్రశ్నించారు. అనంతరం రాత్రి అక్కడే బస చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఎస్. అప్పా రావు, ఎంఈవో టి. మధుమూర్తి, జల వనరుల శాఖ ఏఈ జి. సత్యంనాయుడు, పంచాయతీ కార్యదర్శి ఎన్. రాము నాయుడు, హెచ్‌డబ్ల్యూవో ఈర్లె గోవింద్, పాల్గొన్నారు.



హాస్టల్‌లో నిద్రిస్తున్న అధికారులు



లక్షపత్రిపూజ నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా లక్షపత్రి పూజ

చోడవరం టౌన్: పట్టణంలోని కోఆపరేటివ్ కాలనీ ఇందిరా పార్కు వద్ద నెలకొల్పిన గణేశునికి బాలగణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లక్షపత్రి పూజ నిర్వహించారు. గణేషునికి ఇష్టమైన వివిధ పత్రులతో అర్చకులు, భక్తులు పూజలు నిర్వహించారు.



సహస్రలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో సహస్రలింగార్చన

చోడవరం రూరల్: మండలంలోని పీఎస్ పేట బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీగణపతి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో సహస్ర లింగార్చన నిర్వహించారు. 126వ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రముఖ వేదపండితులు ధవళ రామం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో గణేష్ మాలధారణ భక్తులు పాల్గొన్నారు.



పాటదారులకు లడ్డూ అందజేస్తున్న నిర్వాహకులు

పలుచోట్ల అన్నదానాలు

చీడికాడ : చీడికాడ గ్రామంలో జరుగుతున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎనిమిది చోట్ల అన్నసమారాధనలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వర్గీయ బొడ్డు మోదినాయుడు కుటుంబీకులు ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను దాత ఎల్. అశోక్ ఏర్పాటు చేయగా, ఆదివారం జరిగిన పాటలో పైల నరసింహనాయుడు, బొడ్డు అప్పలనాయుడు రూ.1800లకు దాన్ని సొంతం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్రా అప్పారావు,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు, కోనాం జలాశయం చైర్మన్ గండి మునసినాయుడు, మాజీ సర్పంచ్ పోతల చిన్నంనాయుడు, పాల సంఘం డైరెక్టర్ పరువాడ రామారావు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

చోడవరం టౌన్: స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం కళావేదికపై శనివారం రాత్రి స్వరమాలిక విశాఖపట్నం వారిచే నిర్వహించిన సంగీత విభావరి(అమృత వర్షిణి) ఆర్కెష్ట్రా పలువుర్ని అలరించింది. రోలుగుంట తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం అప్పలనాయుడును ఘనంగా సత్కరించారు.



భగవద్గీతను ఆలపిస్తున్న అప్పలనాయుడు

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	అర్జున్ రెడ్డి
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	వివేకం

కుండపోత...పిడుగుల మోత



చోడవరంలో వర్షం

- చెరువులను తలపిస్తున్న పొలాలు
- మునిగిన వరి నారు
- చోడవరం వీధులు జలమయం
- రావికమతం మేదర కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరు



రావికమతం మేదరవీధిలో నిలిచిన వర్షపు నీరు

చోడవరం/రావికమతం/బుచ్చెయ్యపేట: అల్పపీడన ప్రభావంతో ఆదివారం సాయంత్రం పట్టణంలో భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటలకు ఉరుములు మెరుపులతో మొదలైన వర్షం గంటన్నరకు పైగానే కొనసాగింది. ఉరుములతో పాటు పిడుగులు కూడా పడడంతో స్థానికులు ఆందోళన చెందారు. భారీ వర్షం కురవడంతో పంట పొలాల్లోనికి భారీగా నీరు చేరింది. గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే నిండిన పంటపొలాలు తాజాగా కురిసిన భారీ వర్షంతో చెరువులను తలపిస్తున్నాయి. మండల పరిధిలో సింహాద్రిపురం రేవళ్ల, పి.ఎస్.పేట ప్రాంతాల్లో పంట పొలాలు చెరువులను తలపించేలా పారుతున్నాయి. ఇప్పటికే వరినాట్లు పూర్తయిన పొలాలు నీటమునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం సాయంత్రం



వడ్డాదిలో కురుస్తున్న వర్షం

కురిసిన భారీ వర్షానికి పట్టణ పరిధిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ పూర్ణా థియేటర్ పరిసరాలు, రెల్లికాలనీ, ఆంధ్రాబ్యాంకు, నౌడువీధుల్లో వర్షపు నీరు రోడ్లపై పారింది. రావికమతం మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ వర్షం తోడవడంతో మండల కేంద్రంలో పలు డ్రైనేజీలు నీటితో నిండి వీధుల్లోకి నీరు చేరింది. అలాగే మేదరకాలనీ ఇళ్లలోకి నీరు చేరింది. పలు ప్రధాన వీధుల్లో నీరు నిలిచిపోవడంతో పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నాట్లుపడిన వరిపొలాలు నీటితో నిండి చెరువుల్లా దర్శనమిస్తున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే వరి నాట్లు మునిగి కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. బుచ్చెయ్యపేట మండలంలో ఆదివారం మూడు గంటల పాటు భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు కురిసిన వర్షంతో పొల్లాల్లో నీరు చేరింది. వడ్డాది, బంగారుమెట్ట, ఎల్‌బిపీ.అగ్రహారం, బుచ్చెయ్యపేట, రాజాం గ్రామాల్లో పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. ఐదు రోజులుగా భారీ వర్షం కురుస్తుంది.

రాజాంలో పెట్రోల్ బంకు ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

బుచ్చెయ్యపేట : రాజాంలో ఐఓసీ పెట్రోల్ బంక్‌ను చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఓసీ చీఫ్ మేనేజర్ పరిమళ సాహూ, అసిస్టెంట్ మేనేజర్ బి.శ్రీకాంత్, ఫీల్డ్ అధికారి అశోక్, డీలర్ వెయ్యిదలాల కృష్ణారావు, సర్పంచ్‌లు నాగులాపల్లి సత్యనారాయణ, కె.సత్యనారాయణ, మలిరెడ్డి బాబ్జి, ఎంపీటీసీ సభ్యుడు మరిసా సతీష్, టీడీపీ నాయకుడు పూతి కోటేశ్వరరావు, ఎస్‌ఐ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి : ఎంపీడీఓ

రోలుగుంట : ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీఓ కె.శచీదేవి తెలిపారు. శనివారం మండలంలోని కొండపాలెంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీధులన్నీ అధికారులు కలియ తిరిగారు. వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పల్లెనిద్ర కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. రాత్రి 9 గంటలకే అధికారులు వెళ్లిపోవడంపై పలువురు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ రామ్మోహన్‌రావు, సర్పంచ్ సూర్యసన్యాసిదేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

గుడ్డిప గ్రామ వీధులకు జీవనదుల పేర్లు



వీధిల్లో ఏర్పాటు చేయడానికి తీసుకొచ్చిన బోర్డులు

రావికమతం: విభేదాలకు కారణమవుతున్న ఇంటిపేర్లు, రాజకీయ నాయకుల పేర్లు స్థానంలో వీధులకు జీవనదుల పేర్లు నిర్ణయించడం అభినందనీయమని రావికమతం ఎస్‌ఐ బి.రామకృష్ణ అన్నారు. గుడ్డిప గ్రామంలో పలు వీధులకు ఆ గ్రామ యువకులు నిర్ణయించిన కావేరి, యమున, భగీరథ, బ్రాహ్మణి, గంగ, కృష్ణ, తదితర నదుల పేర్లతో పిలిచే బోర్డులను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ జీవనదుల పేర్లను వీధులకు నిర్ణయించడం వల్ల సంబంధిత వీధులు అభివృద్ధి చెందుతాయన్నారు. రాజకీయ నాయకుల ఇంటిపేర్లను వీధులకు నిర్ణయించడం వల్ల గ్రామంలో వర్గవిభేదాలు తలెత్తుతాయన్నారు. గుడ్డిప యువకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గల్లా అన్నపూర్ణ, ఉపసర్పంచ్ గల్లా రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

హిందూ మతంపై దాడులను అరికట్టాలి

చోడవరం టౌన్: హిందువుల ధర్మంపై జరుగుతున్న దాడులను, అసత్య ప్రచారాలను అరికట్టాలని సమరసతా సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ లక్కందాసు రామకృష్ణ కోరారు. ఆదివారం స్థానిక శివాలయం వీధి సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ఆవరణలో సమరసతా సేవా ఫౌండేషన్ మండల సమావేశాన్ని నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రొంగళి పరశురాం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ధర్మ ప్రచారానికి యువత ముందుకు రావాలని, హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకోరాదని, దేవాయ ఆస్తులను, ఆదాయాన్ని ధర్మ ప్రచారానికై వినియోగించాలన్నారు. గ్రామాలలో అన్యమత ప్రచారాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేసన్ ఉత్తరాంధ్రా ధర్మ ప్రచారక్ రేజేటి నర్సింహాచార్యులు, మండల ధర్మ ప్రచారకులు కూర్మదాసు మాలిబాబు, మండలంలోని 32 గ్రామాలకు చెందిన ధర్మప్రచారకులు తదితరులు పాల్గొన్నారు.

దుడ్డుపాలెం గ్రామాభివృద్ధికి కృషి : ఎంపీడీఓ

చోడవరం టౌన్: మండలంలోని దుడ్డుపాలెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీడీవో జి.వి.చిట్టిరాజు అన్నారు. శనివారం రాత్రి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంత వరకు జరిగిన అభివృద్ధి పనులు, చేపట్టవలసిన పనులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పలువురు యువకులు కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.వెంకటేశ్వరరావు, తహసీల్దారు కె.వి.ఎస్.రవి, వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామ సర్పంచ్ గొలగాన వరలక్ష్మీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాపు సమాఖ్య మండల అధ్యక్షునిగా సాలాపు



చోడవరం: అఖిల భారత కాపు సమాఖ్య మండల శాఖ అధ్యక్షునిగా సాలాపు నరసింహమూర్తి నియమితులయ్యారు. మండలంలోని జన్నవరం గ్రామానికి చెందిన నరసింహమూర్తిని మండల శాఖ అధ్యక్షునిగా రాష్ట్ర నేతలు నియమించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి, ప్రభుత్వం కాపులకు అందజేసే పథకాల్లో అర్హులకు పథకాలు అందేందుకు తమ శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. త్వరలో మండల శాఖ కార్యవర్గం నియమిస్తామన్నారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

బీసీ సంక్షేమశాఖ డీడీ నాగేశ్వరరావు



విద్యార్థులతో మాట్లాడుతున్న డీడీ

చోడవరం రూరల్: వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని గోవాడలో బాలికలు, బాలుర వసతి గృహాలు, చోడవరంలో కళాశాల బాలుర వసతిగృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న మెనూతోపాటు హాస్టల్ గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 54 వసతి గృహాలు ఉండగా వాటిలో 40 వరకూ సొంత భవనాల్లో నడుస్తుండగా మరో 14 అద్దె భవనాలలో ఉన్నాయన్నారు. ఈ ఏడాది తగరపువలసలో కొత్తగా మూడు వసతి గృహాలు ఏర్పాటు చేయగా, వచ్చే ఏడాదికి మరో మూడు వసతి గృహాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిచామని ఆయన చెప్పారు.

కేవీకే భూముల్లో వరినాట్లను అడ్డుకున్న వీఆర్వో



నిలిపివేసిన వరి నాట్లు

బుచ్చెయ్యపేట : కొండెంపూడి రెవెన్యూ పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రానికి సేకరించిన భూముల్లో జరుగుతున్న వరినాట్లును, గ్రావెల్ తవ్వకాలను ఆదివారం వీఆర్వో వంశీ అడ్డుకున్నారు. కేవీకే ఏర్పాటుకు ప్రభుత్వ బంజర్లు, డిఫారమ్ పట్టాలకు చెందిన ఆక్రమణదారులు, లబ్ధిదారుల నుంచి సేకరించిన 50 ఎకరాల భూములను తహసీల్దార్ కె.వి.వి.శివ వ్యవసాయశాఖ జేడీకి అడ్వాన్సు పొజిషన్‌గా అప్పగించిన విషయం విదితమే. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ బంజర్లు ఆక్రమణదారుల, డిఫారం పట్టాల లబ్ధిదారులకు నష్టపరిహారం అందించడానికి తగిన చర్యలు పూర్తి చేశారు. ఈ దశలో ఆ భూముల్లో ఆది సత్యనారాయణ వరినాట్లు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న వీఆర్వో వంశీ వరినాట్లును అడ్డుకున్నారు. భూములన్నీ కేవీకే కేటాయించినట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా భూముల్లో వరినాట్లు చేపట్టకూడదని హెచ్చరించారు. అలాగే ఈ భూములో జేసీబీతో మట్టి తీసి ట్రాక్టరు లోడింగ్ చేస్తున్న పనులను కూడా అడ్డుకున్నారు. వీటిపై వీఆర్వో తహసీల్దార్ కె.వి.వి.శివకి ఫిర్యాదు చేశారు.

సుజలస్రవంతి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని పోస్టు కార్డు ఉద్యమం

బుచ్చెయ్యపేట : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సుజల స్రవంతి సాధన పోరాట సమితి చోడవరం నియోజకవర్గం నాయకులు అడపా నర్సింహమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం గంటికొర్లాం, పొట్టిదొరపాలెంలో రైతుల నుంచి పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ నెల 9వ తేదీన పెదపూడి నుంచి సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను సత్వరంగా ప్రారంభించాలని పోరాట సమితి అధ్యక్షుడు కొణతాల రామకృష్ణ లక్ష పోస్టుకార్డుల ఉద్యమాన్ని ప్రారంభించిన విషయం విదితమే. నియోజకవర్గాలు వారిగా సాధన సమితి నాయకులకు పోస్టుకార్డుల ఉద్యమం బాధ్యతలను అప్పగించారు. దీనిలో భాగంగా గంటికొర్లాం, పొట్టిదొరపాలెం గ్రామాల్లో 300 మంది రైతుల నుంచి పోస్టుకార్డులపై సంతకాలను సేకరించి పోస్టాఫీసు డబ్బాల్లో వేశారు. ఈ సంతకాల సేకరణలో మాజీ సర్పంచ్ శనివాడ వెంకటరాజారావు, పొట్టిదొరపాలెం పీఏసీఎస్ అధ్యక్షుడు దేముడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

అధ్వానంగా నాగాపురం రోడ్డు



బురదమయంగా ఉన్న నాగాపురం రోడ్డు

కృష్ణాదేవి పేట: సీహెచ్‌నాగాపురం తారురోడ్డు పనులు ప్రారంభించి నప్పటికీ నత్తనడకగా సాగడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మూడు కిలోమీటర్ల తారురోడ్డు బురదమయంగా తయారైంది. ఈ తారురోడ్డు నిర్మాణ పనులకు ప్రపంచ బ్యాంకు నిధులు రూ.1.30 కోట్లు మంజూరైన విషయం విదితమే. అప్పటి నుంచి మట్టిని తీసి రోడ్డుకు ఇరువైపులా వేయడం తప్ప పనులు ముందుకు సాగడంలేదు. దీంతో రాకపోకలు సాగించే ప్రజల కష్టాలు వర్ణనాతీతం. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోగులు వైద్యసేవలు పొందాలంటే వాహనాల రాకపోకలు జరగడంలేదు. బురదలో ద్విచక్రవాహనాలు దిగబడి వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనులు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా ఇరువైపులా మట్టిని వేయడం తప్పా మెటల్ ఇతర సామగ్రి వేయలేదు. దీంతో గత రోడ్డు కన్నా అధ్వానంగా మారింది.అధికారులు స్పందించి ఈ రహదారి పనులు వేగవంతంగా జరిగేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని కుమారుపురం, నాగాపురం ప్రజలు కోరుతున్నారు.

నింజాస్ విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ



క్రీడా పరికరాలు అందజేస్తున్న నింజాస్ ఆకాడమీ గౌరవాధ్యక్షుడు సన్యాసిపాత్రుడు


నర్సీపట్నం టౌన్: నింజాస్ ఆకాడమీలో శిక్షణ పొందుతున్న బాక్సింగ్,కరాటే, స్కేటింగ్ చేసే అభ్యర్థులకు శిక్షణకు అవసరమైన క్రీడాపరికరాలను నింజాస్ ఆకాడమీ గౌరవాధ్యక్షుడు చింతకాయల సన్యాసిపాత్రుడు ఆదివారం పంపిణీ చేశారు. నింజాస్ ఆకాడమీ కార్యదర్శి దేవాడ బంగారునాయుడు రూ.10వేలతో కొనుగోలు చేసిన బాక్సింగ్ గ్లౌవ్స్, పాడ్స్, స్కేటింగ్ పరికరాలను, బాక్సింగ్ యూనిఫారమ్‌లు, ఫైటింగ్‌గార్డ్స్ తదితర క్రీడా పరికరాలను క్రీడాకారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులున్నప్పటికీ సరైన క్రీడా పరికరాలు లేకపోవడంతో పలువురు క్రీడాకారులు ప్రతిభ ఉన్నప్పటికీ క్రీడలకు దూరమవుతున్నారన్నారు. అలాంటి వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో పరికరాలను కొనుగోలు చేసి అందిస్తారన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సైతం వెలుగులోకి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నింజాస్ ఆకాడమీ కోచ్ కె.అబ్బు, శేఖర్, మౌనిక పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

గొలుగొండ: మండలంలోని ముంగర్లపాలెం, జోగంపేట గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తజోగంపేటలో లడ్డూ వేలంపాట 45వేల రూపాయలకు గ్రామస్థులంతా పాడారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సాయంత్రం వినాయక నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తప్పుదోవ పట్టిస్తున్న మీ కోసం పరిష్కార వేదిక

నర్సీపట్నం: ప్రజలు తమ సమస్యలను, అధికారుల అవినీతికి సంబంధించిన అంశాలపై మీకోసం కాల్‌సెంటర్‌కు ఫిర్యాదుచేస్తే తక్షణమే పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రవేశపెట్టిన పరిష్కార వేదిక ఫిర్యాదుదారులను తప్పుదోవ పట్టిస్తోంది. ఫిర్యాదు చేసిన తేదీ నుంచి నెలరోజుల్లోగా సదరు సమస్యను పరిష్కరించాల్సి వుండగా సమస్య పరిష్కారం కాకపోయినప్పటికీ ఫిర్యాదుదారులకు మీ సమస్య పరిష్కారమైందంటూ నెలరోజులు దాటిన వెంటనే మేసేజ్‌లు వస్తున్నాయి. పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కె.శివనారాయణరాజు నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీల్లో జరిగిన అక్రమాల గురించి, పట్టణంలో గల ఒక ప్రైవేటు


మీ మీకోసం దరఖాస్తు నంబర్:
11003-7709187 ను పరిష్కరించడమైనది,
వివరాలకొరకు ఆన్ లైన్ 'మీకోసం' లో
చూడగలరు లేదా 1100/ 1800-425-4440
(టోల్ ఫ్రీ) కు కాల్ చేసి తెలుసుకోగలరు .
ధన్యవాదాలు – 'మీకోసం'
6:59 PM
మీ మీకోసం దరఖాస్తు నంబర్:
11003-7740340 ను పరిష్కరించడమైనది,
వివరాలకొరకు ఆన్ లైన్ 'మీకోసం' లో

ఫిర్యాదు పరిష్కారమైనట్టుగా వచ్చిన మేసేజ్

ఉన్నత పాఠశాల విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న వైనం గురించి పరిష్కార వేదికకు ఫిర్యాదు చేశారు. అయితే సదరు సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు ఇంతవరకూ నిర్దిష్టంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోయినప్పటికీ తాను ఫిర్యాదుచేసిన సమస్యలు పరిష్కరించినట్టుగా ఆదివారం తనకు వచ్చిన మేసేజ్‌లో పేర్కొనడంతో ఆశ్చర్యపోవాల్సి వచ్చిందని శివనారాయణరాజు వాపోయారు. ఇదే విషయాన్ని తాను మళ్లీ మేసేజ్‌లో పేర్కొన్న 1800-425-4440 నంబర్‌కు కాల్‌చేసి అడగగా మీ సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టిపెట్టారని త్వరలో పరిష్కారం అవుతాయని అయితే ఫిర్యాదు చేసి నెలరోజులు పూర్తయినందున ఆ విధంగా మేసేజ్‌లు పంపించాల్సి వచ్చిందని పేర్కొనడం గమనార్హం.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

నర్సీపట్నం టౌన్: పట్టణంలోని 22వవార్డు ఇందిరా మార్కెట్‌లో, 23వవార్డు శివపురంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద, 8వవార్డు రామారావుపేటలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల ఉత్సవాలు ఆదివారం పూర్తికావడంతో పలుచోట్ల వినాయక నిమజ్జనాలు ఘనంగా మేళతాళాల మధ్య ప్రారంభమయ్యాయి. మరికొన్ని చోట్ల పంచరాత్రులు, నవరాత్రులు పేరిట ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా జరుపుతున్నారు.

ఇందిరా మార్కెట్‌లో అన్నసమారాధన

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఇందిరామార్కెట్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. నర్సీపట్నం మండలాధ్యక్షురాలు సుకల రమణమ్మ, ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు సుకల అప్పలనాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇందిరా మార్కెట్‌లో పూజలందుకుంటున్న వినాయకుడు

బలరామ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించాలి

నర్సీపట్నం టౌన్: భగవాన్ బలరామ్ జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించాలని బీజేపీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త కాళ్ల సుబ్బారావు అన్నారు.ఆదివారం పట్టణంలోని కేఎన్‌ఆర్ మీడియా పాయింట్ వద్ద వ్యవసాయ రంగానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకువచ్చిన భగవాన్ బలరామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భాద్రపద శుద్ధ షష్టిరోజున బలరామ్ జయంతిని దేశవ్యాప్తంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. యమునా నదిని తన నాగలితో దారిమళ్లించి దేశంలోని పంట పొలాలన్నీ సస్యశ్యామలం చేసిన మహనీయుడని కొనియాడారు. .పట్టణశాఖ అధ్యక్షుడు పి.అరవింద్‌కుమార్‌రాజు, సీహెచ్ నూకేశ్వరరావు, ఆడారి గణేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రభాకర్, అప్పలనాయుడు, రమణ పాల్గొన్నారు.

ఉపాధి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

గొలుగొండ: మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరుగుతున్నాయని సీపీఎం నర్సీపట్నం డివిజన్ కార్యదర్శి డి.సత్తిబాబు, గొలుగొండ మండల నాయకులు ఎస్.నారాయణమూర్తి ఆరోపించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. కూలీల సొమ్ము ఉపాధి సిబ్బంది ఖాతాల్లోకి జమకావడమేమిటని ప్రశ్నించారు.

ఇటీవల పెదబయలు మండలంలో ఎంపీడీవో నుంచి వీఆర్పీ వరకు లబ్ధిదారులకు చెందాల్సిన సొమ్మును కాంట్రాక్టర్లు, సప్లయర్స్ పేరిట ఉపాధి సిబ్బంది వారి ఖాతాల్లోకి నిధులు మళ్లించిన విధంగానే గొలుగొండ మండలంలోనే పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. 18,83,358 రూపాయల ఉపాధి నిధులను గొలుగొండ ఎంపీడీవో, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు తమ బంధువుల ఖాతాల్లోకి జమచేసిన విషయం తేటతెల్లమైందన్నారు.

కొత్తయల్లవరం గ్రామంలో నాటిన మొక్కల పెంపకంలో పలు అవకతవకలు జరిగాయన్నారు. దారిమళ్లిన నిధుల విషయమై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చిరంజీవి, ఆర్.వై.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంఘ నిర్మాణానికి పుస్తక నిర్వహణే ప్రాధాన్యం

మెప్మా టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కిషోర్‌బాబు

నర్సీపట్నం టౌన్: సంఘం సక్రమంగా నిర్వహించడానికి, నిర్మాణానికి పుస్తక నిర్వహణ ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కిషోర్‌బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాలకు పొదుపు సంఘాల పుస్తక నిర్వహణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం పెదబొడ్డేపల్లి మెప్మా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పుస్తక నిర్వహణ సులభతరం చేసి నూతన పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. నర్సీపట్నంలో మున్సిపాలిటీలో 39 స్లమ్ లెవల్ సమాఖ్యలు నడుస్తున్నాయన్నారు.ఒక్కొక్క సమాఖ్యలో 10-20 వరకు సంఘాలుంటాయన్నారు. పొదుపు, అప్పులు, జమలు దారిమళ్లకుండా వుండాలంటే ఆడిట్ ప్రతీ ఏడాది కచ్చితంగా జరగాలన్నారు. అందువల్ల ప్రతీ సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించి ప్రైవేటు ఏజెన్సీ ద్వారా ఆడిట్ చేయించాల్సి ఉందన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో 39 సమాఖ్యల రిసోర్స్‌పర్సన్‌లతో పాటు టీఎంసీ వరలక్ష్మి, డీఆర్పీలు రాజశేఖర్, తిరుమలరావు, సీఆర్పీలు లలిత, సత్యరామలక్ష్మి, వెంకటలక్ష్మి, డీఈవో మురళి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పైపు లీకేజీ ..నిత్యం తాగునీరు వృథా

నాతవరం: గుమ్మిడిగొండ వద్ద తాండవ నది నుంచి మండల కేంద్రమైన నాతవరం నీటి పథకానికి తాగునీరు సరఫరా అయ్యే పైపులైను గుమ్మిడిగొండ సమీపంలో లీకేజీ అయ్యి నిత్యం తాగునీరు వృథాగా పోతోంది.వారంరోజుల నుంచి తాగునీరు ఇక్కడ వృథాగా పోవడంతో నాతవరంలో ఉన్న మూడు తాగునీటి ట్యాంక్‌లకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా కాలేదని గ్రామస్థులు తెలిపారు. గుమ్మిడిగొండ సమీపంలో లీకేజీల రూపంలో అధికంగా పోతున్న నీటిని కొంతమంది ఉదయం సాయంత్రం వేళల్లో తాగునీరుగా ఉపయోగిస్తున్నప్పటికీ రాత్రివేళల్లోనూ మిగతా సమయాల్లోనూ నీరు వృథాగా పోతోందని గుమ్మిడిగొండ గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి గుమ్మిడిగొండ వద్ద తాగునీరు లికేజీల రూపంలో వృథాగా పోకుండా లీకేజీలను



గుమ్మిడిగొండ వద్ద పైపు లీకేజీ నుంచి వృథాగా పోతున్న నీరు

అరికట్టి నాతవరం తాగునీటి పథకాలకు సక్రమంగా నీరు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు

పాయకరావుపేట పోలీస్ స్టేషన్	08854 254044
ఎంపీడీవో కార్యాలయం	9441953611
తహసీల్దార్ కార్యాలయం	9441836336
వెలుగు ఏపీఎం	9866074067

సినిమా గైడ్

గౌతమ్ : వివేకం
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

నీరు లేక మరుగుదొడ్లు నిరుపయోగం

- జానయ్యపేట హైస్కూల్‌లో బాలికల అవస్థలు
- చాలీచాలని వసతి
- వరండాపై తరగతులు



రన్నింగ్ వాటర్ లేక నిరుపయోగంగా మరుగుదొడ్లు



వరండాలో విద్యార్థులకు బోధన

నక్కపల్లి : మండలంలోని జానకయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 410 మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో 216 మంది బాలికలు ఉన్నారు. పాఠశాలలో వసతి సమస్యతోపాటు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది. దీంతో బాలికలు అనేక అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో మరుగుదొడ్లను సర్పంచ్ కురందాసు నూకరాజు, హెటెరో యాజమాన్యం సంయుక్తంగా నిర్మించారు. ఈ పాఠశాల ఆవరణలో నీటి ఎద్దడి లేకుండా వుండేందుకు హెటెరో యాజమాన్యం బోర్‌వెల్ కూడా తవ్వించింది. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేకపోవడం, నీటి నిల్వచేసే వాటర్ ట్యాంకు పనిచేయకపోవడంతో నిరుపయోగంగా వున్నాయి. దీని వల్ల బాలికలు పడుతున్న ఇబ్బంది వర్ణణాతీతం. ఈ స్కూల్‌లో ఆరు నుంచి పది తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల నిర్వహణకు పది గదులు ఉండాలి. అయితే వీటికి ఎనిమిది తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. దీంతో రెండు సెక్షన్ల విద్యార్థులకు వరండాలోనే విద్యాబోధన చేస్తున్నారు. ఈ పాఠశాలలో ఉన్న మరో భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ సమస్య వచ్చింది. మరో రెండు తరగతి గదులతో పాట , ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్‌లు, గ్రంథాలయం ఏర్పాటుకు తరగతి గదులు అవసరం ఉన్నాయి. మరో నాలుగు గదులతో కూడిన భవనాలను మంజూరు చేస్తే వసతి సమస్య తీరుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు సైకిళ్లు పెట్టుకోవడానికి స్టాండ్ లేకపోవడంతో సైకిళ్లు పాడవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎండలకు పంక్చర్లు అవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

మరుగుదొడ్లు వినియోగంలోకి తెస్తా



నేను ఇటీవలే బదిలీపై ఈ స్కూల్‌కు వచ్చాను. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక ట్యాంకును నిర్మించి, పైపులైన్లు ఏర్పాటు చేయాలి. రన్నింగ్ వాటర్‌ను త్వరలోనే ఏర్పాటు చేసి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకు వస్తాం. ల్యాబ్‌కు, అదనపు తరగతి గదులకు కొత్త భవనాలు మంజూరు చేయాలి. ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్లాం.

కె.కృష్ణమోహన్, హెచ్‌ఎం

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు



మా స్కూల్‌లో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం నుంచి పాఠశాల విడిచిపెట్టే వరకూ ఇబ్బందులు పడుతునే ఉన్నాం. తాగునీరు కూడా పూర్తి స్థాయిలో లేదు. మరుగుదొడ్లు లేక మేము పడుతున్న బాధ ఎవరికీ చెప్పుకోలేకపోతున్నాం. **కె.వసంత,** 9వ తరగతి

అధికారులు స్పందించాలి



విద్యాబోధన బాగుంది. మంచి ఫలితాలు వస్తున్నాయి. కాని మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. సైకిల్ స్టాండ్ లేదు. దీని వల్ల మా సైకిళ్లు పంక్చర్లు పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా స్కూల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

సిరిపిల్లి ఉమ, 9వ తరగతి

రూ.32 కోట్ల డ్వాక్రా రుణాలు

ఉషాదేవి, ఏపీఎం, పాయకరావుపేట

ఇంటర్వ్యూ



పాయకరావుపేట : మండలంలో ఈ ఏడాది 1,540 డ్వాక్రా గ్రూపులకు రూ.32 కోట్ల రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఏపీఎం కె.ఉషాదేవి తెలిపారు. ఆమెతో నిర్వహించిన ఇంటర్వ్యూ....

ప్ర : డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి ద్వారా ఎంత రుణాలు మంజూరు చేశారు?

జ : స్త్రీనిధి ద్వారా ఈ ఏడాది రూ.3.2 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే ఇప్పటి వరకు రూ.82 లక్షలు ఇచ్చాం.

ప్ర : చంద్రన్న బీమాలో ఎంతమంది చేరారు ?

జ : మండలంలో 24 పంచాయతీల్లో 50 వేల మంది చంద్రన్న బీమాలో చేరారు. వీరందరికీ త్వరలో రెన్యువల్ చేయాల్సి ఉన్నందున గ్రామాల్లో సీఏలు ఇంటింటికి వచ్చి రెన్యువల్ చేస్తారు.

ప్ర : రహదారులకు ఇరువైపులా ఎన్ని కిలోమీటర్లు మొక్కలు నాటారు ?

జ : ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో రహదారులకు ఇరువైపులా 22 కిలోమీటర్లు మొక్కలు నాటాలని లక్ష్యం. ఇప్పటి వరకు కిలో మీటరుకు 400 మొక్కలు చొప్పున 18 కిలోమీటర్లు పరిధిలో వేశాం.

ప్ర : ఊరూరా పశుగ్రాసం క్షేత్రాలు ఎంతవరకు ప్రారంభించారు ?

జ : మండలంలో ఈ ఏడాది 120 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు వేయాల్సి ఉంది. తీర ప్రాంతంలోని ఆరు పంచాయతీలు తప్పించి మిగిలిన 18 పంచాయతీల్లో ఐదు ఎకరాలు చొప్పున 90 ఎకరాలు రైతుల నుంచి లీజుకు తీసుకుని పశుగ్రాసం విత్తనాలు వేశాం. పశుగ్రాసం వేసిన రైతుకు లీజు సొమ్ము ఏడాదికి రూ.25 వేలతోపాటు పశుగ్రాసం అమ్మకం ద్వారా మరో రూ.48 వేల వరకు ఆదాయం వస్తుంది.

ప్ర : పండ్ల తోటలు పెంపకానికి ఎన్ని ఎకరాలకు మొక్కలు ఇచ్చారు ?

జ : మండలంలో ఈ ఏడాది 50 ఎకరాల్లో కొబ్బరి, మామిడి, జీడి మామిడి, సపోట మొక్కలు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 270 కొబ్బరి, మామిడి 70, జీడీ మామిడి 1,155 మొక్కలు పంపిణీ చేశాం.

పోస్టాఫీసులో నిలిచిన ఆన్‌లైన్ సర్వీసులు

పాయకరావుపేట : స్థానిక పోస్టాఫీసులో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో పది రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎల్.టి.కాలనీలో కొత్త భవనంలోకి పోస్టాఫీసును మార్చారు. నెట్‌వర్కు సక్రమంగా పనిచేయకపోవడంతో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. అత్యసవర సేవల కోసం తుని వెళ్లాలని సిబ్బంది సూచిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులు మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడం వల్ల డబ్బులు డిపాజిట్ చేయాలన్నా, విత్‌డ్రా చేయాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోస్టాఫీసులో అన్ని సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై పోస్టుమాస్టర్ సీహెచ్.వెంకటేశ్వరరావును వివరణ కోరగా నెట్‌వర్కు కనెక్షన్ ఇచ్చే సంస్థ సిబ్బంది రాకపోవడం వల్లే ఆన్‌లైన్ సేవలు పునరుద్ధరణ కాలేదన్నారు.

నేడు కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పాయకరావుపేట : మండలంలో ఈ ఏడాది కాపు కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలను సోమవారం నిర్వహించనున్నామని ఎంపీడీఓ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు హాజరు కావాలని ఆయన కోరారు.

బలరామ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించాలి

నర్సీపట్నం టౌన్: భగవాన్ బలరామ్ జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించాలని బీజేపీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త కాళ్ల సుబ్బారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కేఎన్‌ఆర్ మీడియా పాయింట్ వద్ద వ్యవసాయ రంగానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకువచ్చిన భగవాన్ బలరామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యమునా నదిని తన నాగలితో దారిమళ్లించి దేశంలోని పంట పొలాలన్నీ సస్యశ్యామలం చేసిన మహనీయుడని కొనియాడారు.

మంగవరం కాలువ గండి పూడ్చివేత



గండి పూడ్చే పనులు చేస్తున్న రైతులు

పాయకరావుపేట : పట్టణంలోని ముఠా ఆనకట్ట వద్ద మంగవరం కాలువకు పడిన గండి పూడ్చి వేత పనులను ఆదివారం సాయంత్రానికి రైతులు పూర్తి చేశారు. దీంతో కాలువల ద్వారా నీటి ప్రవహం ప్రారంభమైంది. మండలంలో సుమారు ఐదు వేల ఎకరాల తాండవ ఆయకట్టు భూములకు నీరందించే మంగవరం కాలువకు ముఠా ఆనకట్ట సమీపంలో గండిపడిన విషయం విదితమే. దీన్ని గుర్తించిన ఆయకట్టు రైతులు ఆరట్లకోట, మంగవరం, సత్యవరం, మాసాహెబ్‌పేట, గోపాలపట్నం, పెంటకోట, నక్కపల్లి మండలం గునుపూడి రైతులు శనివారం ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో గండి పూడ్చే పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. గండిపడిన ప్రాంతంలో సర్వేబాదులు పాతి ఇసుక బస్తాలు వేశారు. కాలువలో నీటి ప్రవాహం ప్రారంభమైన తర్వాత గండి పూడ్చిన పక్కనే కాలువగట్టుకి మరో గండిపడింది. దీంతో ఇరిగేషన్‌శాఖ ఏఈ సత్యనారాయణ దొర గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించి జేసీబీ సాయంతో గట్టును పటిష్టం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆవ కాలువ చైర్మన్ గణపర్తి చంద్రనరసింహారావు(దొరబాబు), ఎం.ఎస్.పేట కాలువ చైర్మన్ బోయిడి పుత్రసత్యనారాయణ, గోపాలపట్నం సర్పంచ్ దంతులూరి సుధాకర్ వర్మ, బాబా రాజు, కంకిపాటి వెంకటేశ్వరరావు, వెలుగుల అప్పారావు, నూకరాజు తోపాటు ఆయకట్టు గ్రామాల రైతులు, ఇరిగేషన్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గట్టును పటిష్టం చేయాలి : సీపీఎం

పాయకరావుపేట మండలంలో ఐదు వేల ఎకరాలకు సాగునీరందించే మంగవరం కాలువ గట్లను శాశ్వత ప్రాతిపదికన పటిష్టం చేయాలని సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం పాయకరావుపేటలోని ముఠా ఆనకట్ట సమీపంలో మంగవరం కాలువకు గండిపడిన ప్రాంతాన్ని, గండిపూడ్చే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలం తుపానులో కొట్టుకుపోయిన మంగవరం కాలువ గట్టు స్థానంలో సీసీ లైనింగ్ ఏర్పాటు చేసిన అధికారులు నదివైపు గట్టును పూర్తిస్థాయిలో పటిష్టం చేసి ఉంటే ప్రస్తుతం కాలువకు గండిపడి ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్‌శాఖ అధికారులు స్పందించి మంగవరం కాలువ గట్లను శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించాలని కోరారు. ఆయన వెంట సీపీఎం మండల కన్వీనర్ కె.దాసు, డివిజన్ కమిటీ సభ్యుడు పి.వెంకటస్వామి ఉన్నారు.

నారు చిగుళ్లు తుంచితే తెగుళ్లు నివారణ : ఏఓ



వరినారు చిగురు తుంచివేతపై శిక్షణ ఇస్తున్న ఏఓ సౌజన్య

పాయకరావుపేట : నాట్లు వేసే ముందు వరి నారు మొక్కల ఆకుల చిగుళ్లు తుంచి వేయాలని, దీనివల్ల తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి డి.సౌజన్య తెలిపారు. నారు ఆకుల కొనలను తుంచి నాట్లు వేసుకోవడం వల్ల ఆకు కొనల్లో పురుగులు పెట్టే గుడ్లు తొలగిపోతాయని చెప్పారు. నాట్లు పూర్తయిన నెల రోజుల వరకు పంటకు ఎటువంటి చీడపీడలు ఆశించవని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరినాట్లు వేస్తున్న రైతులు దమ్ములో భాస్వరం ఎరువులు వేసుకుంటే భూసారం మెరుగుపడుతుందని, తద్వారా పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. నారు కోయడానికి వారం రోజుల ముందు నారుమడిలో కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లుకుంటే కాండం తొలిచే పురుగును నివారించవచ్చని సూచించారు. రైతులు తాము చెప్పిన సస్యరక్షణ పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు.

ఆ ఆరే ప్రధానం!



- పట్టణవాసులను వేధిస్తున్న దీర్ఘకాలిక సమస్యలు
- మూడేళ్లుగా నరకయాతన
- గుక్కెడు నీటికి అల్లాడుతున్న జనం
- అధ్వాన రోడ్లతో ప్రయాణ కష్టాలు
- వర్షం పడితే రోడ్లపైకి మురుగు
- అస్తవ్యస్తంగా డ్రైనేజీలు
- ఆక్రమణలతో యానాద్రి కాలువ
- చోద్యం చూస్తున్న అధికారులు
- పరిష్కారానికి ప్రజల వేడుకోలు

ఎలమంచిలి : మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి ఏళ్లు గడుస్తున్నా...ప్రజలను సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. వార్డుల్లో నెలకొన్న చిరు సమస్యల గురించి అటుంచితే దీర్ఘకా లిక సమస్యల పరిష్కారంలో అటు పాలకులు గాని, ఇటు అధికారులు గాని పట్టించుకున్న పాపానపోవడం లేదు. మేజర్ పంచాయతీగా ఉన్న ఎలమంచిలిని మూడేళ్ల క్రితం 24 వార్డులతో మున్సిపాలిటీగా మార్చారు. ప్రస్తుతం ఇక్కడ సుమారు 42 వేల జనాభా ఉన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య, రోడ్లు, కాలువలు, కోతులు, పందుల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీటి పరిష్కారానికి పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.



చినుకు పడితే ఇక్కడి షరామామూలే

అధ్వానంగా రోడ్లు, కాలువలు

చినుకు పడితే చాలు డ్రైనేజీల్లోని నీరంతా రోడ్లపైకి వస్తోంది. లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నా సరే ఇంకనూ అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో చినుకు పడితే చాలు కొన్ని చోట్ల మురుగునీరంతా వర్షం నీటితో కలిసి రోడ్డుపైకి వస్తోంది. విలీన వార్డుల్లోనూ ఈ ఇబ్బంది ఉంది.లక్షలాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇంకనూ అంతర్గత రహదారులు అధ్వానంగానే కనిపిస్తున్నాయి. వీటితో పాటు ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు పార్కులు ఏర్పాటు, క్రీడా మైదానం అభివృద్ధి, తదితర సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకోవడం లేదు.



పరమేశ్వరి థియేటర్ వద్ద పాడైన రోడ్డు

ప్ర'జల' కష్టాలు

పట్టణ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తాగునీరు సరఫరా చేయడంలో పాలకులు, అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అన్ని వార్డుల్లోనూ ఈ సమస్య ఉంది. చాలాచోట్ల వీధి కొళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగాపోతోంది. కొన్నిచోట్ల కొళాయిలు ఏర్పాట్లు చేయకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. సాధారణంగా ఎక్కడైనా వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయి. కానీ ఇక్కడ కాలంతో సంబంధం లేకుండా ప్రజలు అన్ని వేళల గుక్కెడు నీటికి అల్లాడుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి కోట్లాది రూపాయలతో మెగా రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. కానీ ఇప్పటివరకు దానికి మోక్షం కలగలేదు.



కాలం ఏదైనా... నిత్యం ఇవే ఇబ్బందులు



యానాద్రి కాలువ

అభివృద్ధికి నోచుకోని యానాద్రి కాలువ

పట్టణంలో రెండున్నర కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న యానాద్రి కాలువ ఆధునికీకరణకు నోచుకోకపోవడంతో దోమల ఉత్పత్తి కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ కాలువ చాలావరకు ఆక్రమణకు గురవ్వడంతో వెడల్పు తగ్గింది. దీంతో ఏ మాత్రం వర్షం పడినా.. కాలువలోని నీరంతా చుట్టు పక్కల ఉన్న కాలనీల్లోకి చేరుతోంది. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, పాలకులు, అధికారులు చెబుతున్నా.. ఇప్పటివరకు మోక్షం కలగలేదు.

విచ్చలవిడిగా పందులు

పట్టణ ప్రజలకు ఇది ప్రధాన సమస్యగా మారింది. ఏ వీధిలో చూసినా.. ఏ రోడ్డులో చూసినా..పందులే కనిపిస్తున్నాయి. వీటిని శివారు ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నా.. ఎవరూ స్పందించడం లేదు. గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులు పందుల పెంపకందారులతో సమస్యలు నిర్వహించి, వాటిని దూరంగా తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ వారు వినకపోవడంతో సమస్య యథావిధిగా కొనసాగుతోంది.



ఏ వీధిలో చూసినా..పందుల సంచారమే

వా'నరకం'

పట్టణవాసులకు వానరమూక కష్టాలు తీరని సమస్యగా మారింది. రోజురోజుకూ వానర మూక సృష్టించే అలజడికి జనం విలవిల్లాడుతున్నారు. ప్రధానంగా కొత్తపేట కాలనీ, రామ్ నగర్, ఏఎస్ఆర్ కాలనీ, యానాద్రి కాలనీ, మిలట్రీ కాలనీ, గాంధీనగర్, నెహ్రూనగర్ కాలనీల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రజలు ఇంతలా భయపడుతున్నా.. అటు పాలకులు గాని,ఇటు మున్సిపల్ అధికారులు గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో స్థానికులు కోతులతో పడరాని పాట్లు పడుతున్నారు. వాటి దాడిలో పదుల సంఖ్యలో గాయపడుతున్నారు. గతంలో వార్డు సందర్శన కార్యక్రమానికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ దృష్టికి పలు వార్డుల ప్రజలు కోతుల సమస్యను తీసుకువచ్చారు.నెల రోజుల్లో వాటి తరలింపునకు చర్యలు తీసుకుంటామన్న ఆయన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.



వానరమూకతో ఇబ్బందులు

ప్రతి ఊరిలోనూ జనసేన జెండా



సమావేశంలో మాట్లాడుతున్న చిరంజీవి

మునగపాక : జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా (వచ్చేనెల 2వ తేదీ) ప్రతి ఊరిలోనూ పార్టీ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టి చిరంజీవి పిలుపునిచ్చారు. ఆదివారం మునగపాక పీఏసీఎస్ సమావేశ మందిరంలో జనసేన మండల సమన్వయకర్త పెంటకోట స్వరూప్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అన్యాయంపై పోరాటం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో కరణం శ్రీహరి, పి. రాము, మళ్ల జగపతి, కట్టెంపూడి సతీష్, నానాజీ, ప్రసాద్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి ఉండాలి

మునగపాక : యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎస్ఐ స్వామినాయుడు సూచించారు. నాగులాపల్లిలోని వినాయక యూత్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల యువతకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ స్వామినాయుడు

రోడ్డుపై మురుగు



ఎలమంచిలి రోడ్డు పక్కన మురుగు

అచ్యుతాపురం : మండల కేంద్రంలోని ఎలమంచిలి రోడ్డులో ఎక్కడికక్కడే మురుగునీరు పేరుకుపోయింది. అచ్యుతాపురం జంక్షన్ నుంచి మండల కాం ప్లెక్స్ రోడ్డుకి ఇరువైపులా కాలువలు లేకపోవడంతో ఇళ్లల్లోని వాడుక నీరుతో పాటు వర్షంనీరు రోడ్డుపైకి వస్తోంది. ఆ నీరంతా దిగువ ప్రాంతమైన అచ్యుతాపురం జంక్షన్‌లో చేరుతుండడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అచ్యుతాపురం జంక్షన్ నుంచి అన్ని శాఖల అధికారులు మండల కాంప్లెక్స్‌కు ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఎవరూ ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డుకి ఇరువైపులా కాలువలు నిర్మించాలని పలువురు

పలు గ్రామాల్లో అన్నదానాలు

మునగపాక : వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మునగపాక, నాగులాపల్లి, అరబుపాలెం గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. నాగులాపల్లి టీచర్స్ కాలనీలోని ఐదో వీధిలో బొడ్డేడ రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన పూజ, అన్నదాన కార్యక్రమంలో ఎంపీపీ ఆడారి మంజు పాల్గొన్నారు. వినాయకగుడి వద్ద జరిగిన కార్యక్రమంలో విశాఖఅర్బన్ టీడీపీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర, మద్దాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మునగపాకలోని టెక్కలి వారి కల్లాల వద్ద, శ్రీరామనగర్‌లోనూ, అరబుపాలెంలోని దొడ్డివారి వీధిలోనూ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.



నాగులాపల్లిలో వినాయకునికి పూజలు చేస్తున్న ఎంపీపీ ఆడారి మంజు, తదితరులు

ఒకటిన కశింకోట మండల సమావేశం

కశింకోట రూరల్ : కశింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ ఒకటో తేదీన జగనుందని ఎంపీడీవో బీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పంచదార్ల లక్ష్మి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాల్సిందిగా కోరారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- అర్జున్‌రెడ్డి
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - ఆనందో బ్రహ్మ
షిర్డీసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : వివేకం

విద్యారంగాన్ని కాపాడుకుందాం

◆ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వద్దు ◆ స్వయం పోషక్ స్వాతంత్ర పాఠశాలల చట్టాన్ని వ్యతిరేకిద్దాం ◆ అన్నివర్గాలకు ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం పిలుపు





సదస్సుకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం

అనకాపల్లి రూరల్ : విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని విద్యా వికాస రాష్ట్ర కన్వీనర్, ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం ఆరోపించారు. ఇక్కడి వివేకానంద చారిటబుల్ ట్రస్టు హాలులో విద్యా వికాస వేదిక-జన విజ్ఞాన వేదిక విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'స్వయం పోషక స్వాతంత్ర పాఠశాలల చట్టం-2017 ఎవరికోసం... ఎందు కోసం' అంశంపై ఆదివారం ఏర్పాటైన సదస్సులో మాట్లాడారు. విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిన స్వయం పోషక్ స్వాతంత్ర పాఠశాలల చట్టం-2017 పాఠశాల విద్యా వ్యవస్థను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా ఉందన్నారు. అలాగే ఫీజులను ఇష్టాను ముబ్బడి పెంచుకునేందుకు అవకాశం ఈ చట్టం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇది అమలు జరిగితే విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి నియంత్రణ కూడా ఉండదన్నారు. ప్రమాదకరమైన ఈ చట్టం మూలంగా చిన్న, మధ్య తరగతి ప్రైవేటు స్కూల్స్ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్ని ప్రమాదాలకు కారణమైన ఈ చట్టాన్ని అందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా పునరాలోచించాలని కోరారు.

హిమశేఖర్ విద్యా సంస్థల అధినేత కె.జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిటీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కేవీపీఎస్ ప్రకాశరావు, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు జి.సింహాద్రప్పుడు, పీఆర్‌టీయూ నాయకులు బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, యూపీఎఫ్ నాయకులు కేకే జాజులు, డీటీఎఫ్ నాయకులు జి.మధు, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి పి.రాధారాణి, విద్యా వేత్తలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలరించిన ఇమామ్ సంగీత కచేరి



అనకాపల్లి టౌన్ : వివేకానంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇక్కడ ఏర్పాటైన ప్రముఖ సంగీత విద్వాంసుడు షేక్ ఇమామ్ సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. త్యాగరాజ, అన్నమయ్య, రామదాసు కీర్తనలు, బాలమురళీకృష్ణ కీర్తనలు తన చక్కని గళంలో పాడి వినిపించారు. అనంతరం ఇమామ్‌ను ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.వి షణ్ముర్తి, కేవీ సత్యవతిలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.కోటారావు, జెనర్జీ, బల్లా నాగభూషణం, గౌరీపతి, నల్లల దేముళ్లు, బుద్ద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

3న వీఆర్ఏల 'చలో విజయవాడ'



అనకాపల్లి రూరల్ : గ్రామ రెవెన్యూ సహాయకుల రిలే దీక్షలకు మద్దతుగా సెప్టెంబర్ మూడో తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు కోరారు. సీపీఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వీఆర్‌ఏల సమస్యలపై విజయవాడలో ఈ నెల 24 నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, ఈ దీక్షలకు మద్దతుగా విశాఖపట్నం జిల్లా వీఆర్‌ఏలంతా మూడో తేదీన జరిగే చలో విజయవాడకు తరలి రావాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.సాంబశివరావు, విశాఖ డివిజన్ అధ్యక్షుడు పి.అప్పలరాజు, రామకృష్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాకారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మూలపేట పాఠశాలలో స్వచ్ఛభారత్



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న గ్రామస్థులు

కొత్తూరు : సత్యనారాయణపురం పంచాయతీ శివారు మూలపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని హెచ్ఎం కొణతాల ఫణిభూషన్ శ్రీధర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని పరిసరాలను గ్రామంలోని యువకులు శుభ్రపర్చారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో జేసీబీ యంత్రంతో పాఠశాల ఆటల మైదానం చదును చేశారు. గ్రామ నాయకులు కోరాడ మహేష్‌బాబు, కోన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపుపై హర్షం



మాట్లాడుతున్న గ్రామీణ వైద్యుల సంఘం నేతలు

కొత్తూరు : ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవో నంబరు 465ను జారీ చేయడం పట్ల విశాఖ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కొత్తూరు గ్రామంలో గల ప్రభుజ్యోతి క్లినిక్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ఆర్‌ఎంపీలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి ధ్రువపత్రాలు ఇచ్చేందుకు ఆదేశాలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.సత్యనారాయణ, ఎస్.పూర్ణ చందు, టి.ప్రభుకుమార్, సీహెచ్ నాగేశ్వరరావు, ఎం.ఎం. నాయుడు, సతీష్, భాస్కర్, మాధవరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరెసా జయంతి

అనకాపల్లి టౌన్ : పట్టణంలోని మెయిన్ రోడ్డులోని కన్యకాపరమేశ్వరీ ఆలయ జంక్షన్‌లో ఆదివారం థెరెసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మళ్ల సురేంద్ర, కొణతాల రత్నకుమారి, కొణతాల పూర్ణచంద్రరావు, విల్లూరి శ్రీనివాసరావు, కర్రి సన్యాసినాయుడు, అర్రెపు కామేష్, పీలా శ్యామ్, కేవీఎన్వీ సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రామాలయ వార్షికోత్సవం

అనకాపల్లి : పట్టణంలోని మెయిన్ రోడ్డులో చేపల బజారు వద్దనున్న రామాలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మళ్ల సురేంద్ర, రామాలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనం

నెహ్రూచౌక్ : శారదా నదిలో ఆదివారం రాత్రి పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనాలు జరిగాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు ఎటువంటి అంత రాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జీవీఎంసీ అధికారులు నిమజ్జనాలను పర్యవేక్షించారు.

దిగి వస్తున్న ఉల్లి

కూరగాయల ధరల్లో హెచ్చుతగ్గులు




అనకాపల్లి టౌన్ : ఉల్లి ఘాటు తగ్గుముఖం పట్టింది. కొత్త ఉల్లిపాయలు మార్కెట్‌కు దిగుమతి అవుతుండడంతో ధరలో మార్పు కనిపించింది. కొత్తవి కిలో రూ.25, పాతవి రూ.30లకు విక్రయిస్తున్నారు. ఆదివారం హోల్‌సేల్ మార్కెట్‌లో పాత ఉల్లిపాయలు పది కిలోలు రూ.280కాగా, కొత్తవి రూ.220కి అమ్మకాలు జరిగాయి. బంగాళాదుంపల బస్తా రూ.420, 28 కిలోల టొమేటో బాక్సు రూ.1100కు విక్రయాలు చేపట్టారు. దొండకాయలు పది కిలోలు రూ.250, క్యారెట్ 350, క్యాబేజీ 150, బీన్స్ 550, బీట్‌రూట్ 300, మిర్చి 450, గోరుచిక్కుడు 220, బరబాటి 320, చేమదుంపలు 250, దోసకాయ 200, కాకరకాయలు 300, అల్లం బస్తా రూ.2550 పలికాయి. ఉల్లి కొత్తవి మార్కెట్‌లోకి అందుబాటులోకి రావడంతో ధర స్వల్పంగా తగ్గిందని ప్రముఖ వర్తకుడు యల్లపు రాము తెలిపారు.

ధర తగ్గిన కూరగాయలు : గత వారం కిలో రూ.35 పలికిన ఉల్లిపాయలు ఈ వారం రూ.30కి తగ్గాయి. అల్లం 60 నుంచి 50, చేమదుంపలు 40 నుంచి 30లకు తగ్గగా, క్యారెట్ 40 నుంచి 45, ఆనపకాయ చిన్నది పది నుంచి 15, ఆనపకాయ పెద్దది 15 నుంచి రూ. 20లకు పెరిగాయి.

ధర నిలకడగా ఉన్న కూరగాయలు : గత వారం మాదిరిగానే ఈ వారం కూడా బంగాళాదుంపలు కిలో రూ.15కు అందుబాటులో ఉన్నాయి. టొమేటో 50, తెల్ల వంకాయలు 30, నల్ల వంకాయలు 30, బీరకాయలు 30, బెండకాయలు 30, దొండకాయలు 30, క్యాబేజీ 25, బీన్స్ 70, కొబ్బరికాయ చిన్నది పది, కొబ్బరికాయ పెద్దది 15, బీట్‌రూట్ 40, మిర్చి 50, గోరుచిక్కుడు 30, బరబాటి 40, దోసకాయ 30, కాకరకాయలు 40, అరటికాయలు మూడు రూ.20లకు అందుబాటులో ఉన్నాయి.

సీఏ పాసైన విద్యార్థినికి సత్కారం



కొత్తూరు : తుమ్మపాల విద్యార్థిని నడిపల్లి శ్రీస్నిగ్ధ సీఏ పాసైన సందర్భంగా తుమ్మపాల అవతార్ మెహర్‌బాబా మందిరంలో తూర్పు కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం ఆదివారం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులంతా ఈమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షుడు రాపర్తి వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆనపరెడ్డి అప్పారావు, కోశాధికారి బుదిరెడ్డి నరసింగరావు, డాక్టర్ చంటి, జిల్లా నాయకులు యడ్ల త్రినాధరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
పాడేరు
విశాఖపట్నం ● సోమవారం 28 ఆగస్టు 2017
పాడేరు । చింతపల్లి । గూడెంకొత్తవీధి । కొయ్యూరు । జి.మాడుగుల

పేదలకు మెరుగైన జీవనోపాధి కల్పిద్దాం

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు రూరల్: ఏజెన్సీలో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి మెరుగైన జీవనోపాధి కల్పించాల్సి ఉందని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో వెలుగు అధికారులు, సిబ్బందితో ఆదివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రూ.50 వేలు లోపు ఉండే యూనిట్ల ఏర్పాటుకు వెలుగు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా 3,068 యూనిట్లు ఏర్పాటుకు గ్రౌండ్ చేయాలన్నారు. పీటీజీ తెగల కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. సంప్రదాయ జీవనోపాధికి భిన్నంగా టెంట్ హౌస్‌లు, మినీ ఆటోలు, డీటీపీ, జెరాక్స్ షాపులు, నిర్మాణ రంగంలో సెంట్రింగ్ మెటీరియల్, వ్యవసాయ రంగంలో పవర్ టిల్లర్లు, అనుబంధ రంగాలలో పౌల్ట్రీ వంటి యూనిట్లు నెలకొల్పేలా గిరిజనులను ప్రోత్సహించాలన్నారు. మీ-సేవ, ఈ-సేవ యూనిట్లు నెలకొల్పేందుకు అనుమతి పొందిన లబ్ధిదారులకు సైతం ఈ పథకం వర్తింపజేయాలని పీవో సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

గిరి యువతకు స్వయం ఉపాధి శిక్షణ

గిరి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు పీవో చెప్పారు. బ్యాంకు క్లరికల్, రైల్వే బోర్డు పరీక్షలకు హాజరయ్యే యువతకు ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 29వ తేదీన పాడేరు యువజన శిక్షణ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన యువతకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో పెందుర్తి మండలం వేపగుంటలో శిక్షణ అందిస్తామన్నారు. ఈ సమావేశాల్లో వెలుగు ఏపీడీ యు.సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ప్రసాద్, వెలుగు డీపీఎంలు, ఏపీఎంలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


రోగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

220 మందికి వైద్య సేవలు

పాడేరు రూరల్: పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో 220 మందికి సేవలు అందించారు. ఆదేరు పట్టణంలో ఉన్న నాలుగు వాసవీ క్లబ్‌ల ప్రతినిధులు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మండల కేంద్రానికి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై సేవలను పొందారు. ఈ శిబిరంలో 210 మంది రోగులకు రక్త పరీక్షలను చేపట్టారు. అలాగే 150 మందికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. విశాఖకు చెందిన వైద్యులు ఎ.రామకృష్ణనాయుడు, ఎల్.శివకుమార్, డీవీఎస్‌డీ కీర్తి రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ గవర్నర్ కిలగర్ల శేషగిరిరావు, నాలుగు క్లబ్‌ల ప్రతినిధులు రోగులకు పాలు, రొట్టెలు, పండ్లను అందించారు.

స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు పరీక్ష


వ్యాసరచన పరీక్ష రాస్తున్న విద్యార్థినులు

కొయ్యూరు: మండలంలోని తోటలూరు గ్రామంలో 'స్వచ్ఛభారత్ అమలులో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై ఆదివారం వ్యాసరచన పరీక్ష నిర్వహించారు. రావణాపల్లి, వైఎన్ పాకలు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు ఈ పరీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రుత్తల శివ, కాకర చంద్రరావు, పొదుగు శ్రీను, మాదల ప్రసాద్, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందని సరుకులు

జి.మాడుగుల: మండలంలో లువ్వాసింగి పంచాయతీ పరిధిలోని వంట్రంగిపాడు, సోవలు గ్రామాల్లో నాలుగు నెలలుగా అంగన్‌వాడీ సరుకులు అందడం లేదని గ్రామస్థులు తెలిపారు. ఆయా గ్రామాల్లో సుమారు 25 మంది చిన్నారులు, పది మంది గర్భిణులు ఉన్నప్పటికీ పౌష్టికాహారం అందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఐసీడీఎస్ అధికారులు కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు. ఈ విషయమై పలుమార్లు సీడీపీవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.



పాడేరులో హోరున కురుస్తున్న వాన... భారీ వర్షానికి రహదారి కనిపించక లైట్ల వెలుగులో వెళ్తున్న వాహనదారులు

పాడేరులో కుండపోత

భారీ వర్షానికి జలమయమైన పట్టణ రహదారులు

పాడేరు రూరల్: పట్టణంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం నాలుగు గంటలకు ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై కుండపోతగా వాన పడింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు రాకపోకలకు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారిలో నీరు నిల్వ ఉండిపోవడంతో చెరువును తలపించింది. పీఎంఆర్సీ రోడ్డులో మురికి కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నీరు ఏరులై పారింది. దీంతో రహదారి బురదమయంగా మారింది. అలాగే మబ్బులు పట్టడంతో రహదారులు కనిపించక వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణాలు సాగించారు. ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడతాదని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

జి.మాడుగులలో...

జి.మాడుగుల: మండలంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ కాయగా, సాయంత్రం వాతావరణం మారిపోయి దాదాపు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వాన పడింది. దీంతో వీధులు, రోడ్లన్నీ జలమయ్యాయి. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీడీవో

పాడేరు రూరల్: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో మధు మోహన్‌కుమార్ చెప్పారు. గుత్తులపుట్టు పంచాయతీ కేంద్రంలో శనివారం రాత్రి పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి బోధన, మెనూ తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి విజయ, ప్రత్యేకాధికారి చెండా లచ్చన్న, డీటీ వి.త్రినాథరావునాయుడు, ఎంఈవో సీహెచ్.సరస్వతీదేవి, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, హెచ్ఎం భవానీ పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

కొత్తపల్లి జలపాతం వెలవెల

జి.మాడుగుల: ప్రముఖ పర్యాటక కేంద్రం కొత్తపల్లి జలపాతం పర్యాటకులు లేక వెలవెలబోయింది. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో జలపాతంలో వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఆదివారం పర్యాటకుల సంఖ్య తగ్గిందని జలపాతం నిర్వాహకులు తెలిపారు.



పాడేరులో నిమజ్జనానికి తీసుకు వెళ్తున్న గణేష్ ప్రతిమ... చింతపల్లిలో ఊరేగిస్తున్న వినాయక విగ్రహం

ఉత్సాహంగా గణేష్ విగ్రహాల నిమజ్జనాలు

పాడేరు రూరల్: గణనాథుని విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. తుంపాడ, కుజ్జెలి, కిండంగి, నక్కలపుట్టు, లగిశపల్లి, డి.గొందూరు, కరకపుట్టు, గుత్తులపుట్టు, చింతలవీధి, అడారిమెట్ట ప్రాంతాల నుంచి వినాయక ప్రతిమలను థింసా నృత్యాలు, డప్పువాయిద్యాల నడుమ పాడేరు మీదుగా ఊరేగిస్తూ మత్స్యగెడ్డకు వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా జీసీసీ బ్రాంచి కార్యాలయ సమీపంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

చింతపల్లిలో...

చింతపల్లి: మండల కేంద్రంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను భక్తులు ఆదివారం నిమజ్జనం చేశారు. సాయిబాబా దేవాలయం, హనుమాన్ జంక్షన్, రామాలయం వీధి, ఏపీఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలను నృత్య వాయిద్యాలతో ఊరేగిస్తూ చౌడుపల్లి చెరువు, చిన్నగెడ్డ వాగుల్లో నిమజ్జనం చేశారు.


ఆనందపురం జంక్షన్


ఆనందపురం-కొత్తవలస రోడ్డు

విస్తరణ జరిగేనా..?

- హామీలకే పరిమితమైన ఆనందపురం-కొత్తవలస రోడ్డు విస్తరణ
- ఇరుకు రహదారితో పాట్లు
- నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు
- తరచూ ప్రమాదాలతో వాహనచోదకులు భయాందోళన

కె.కోటపాడు : మండలంలోని ఆనందపురం-కొత్తవలస రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుంతా ఇరుగ్గా ఉండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడమే కాకుండా తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఇటీవల ఈ రోడ్డుకి మరమ్మతులు చేపట్టారు. కానీ విస్తరణ పనులు చేపట్టలేదు. దీంతో ఈ రహదారిలో ప్రయాణించే వేలాది మంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు పొడవునా ఇరుగ్గా ఉండడంతో ఎదురుగా వాహనం వస్తే తప్పించలేని స్థితి. ఈ రోడ్డులో కొత్తవలస, పెందుర్తి, విశాఖ తదితర ప్రాంతాలకు దేవరాపల్లి, విజయనగరం జిల్లా వేపాడ మండలం నుంచి వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రోడ్డు విస్తరణ చేపట్టకపోవడంతో వాహన చోదకులు నరకయాతన పడుతున్నారు. వర్షాలు పడినప్పుడు మార్గమధ్యలో చెట్లు కూలిపోతే ఇక అంతే సంగతులు. గంటల కొద్ది రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించిపోతోంది. సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఆనందపురం జంక్షన్ ప్రయాణికులతో రద్దీగా ఉంటోంది. మామూల రోజుల్లోనే ఇక్కడి రోడ్డుపై గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పలుమార్లు స్థానికులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఆందోళనలు చేపట్టారు. కానీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి రోడ్డు విస్తరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మోదకొండమ్మకి ప్రత్యేక పూజలు

మాడుగుల : మండల కేంద్రంలోని మోదకొండమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులు ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ఇబ్బంది లేకుండాఏర్పాట్లు చేశారు.

మరేపల్లికి మూడు బోర్లు మంజూరు

దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామానికి మూడు బోర్లు మంజూరయ్యాయని జన్మభూమి కమిటీ సభ్యుడు కిల్లి గోవింద తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన బోర్లు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రామాలయం వద్ద, నాగిరెడ్డి అప్పలనాయుడు పశువుల పాక వద్ద, విశాఖ డెయిరీ పాల కేంద్రం వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నెక్కల్ల శ్రీనివాసరావు, కిల్లి సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి

సీపీఎం కరపత్రాల పంపిణీ



నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

దేవరాపల్లి : రైతులు పండిస్తున్న పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి. వెంకన్న, మండల కార్యదర్శి సీహెచ్‌రాజు మాట్లాడుతూ రైతు సమస్యలపై ఈ నెలాఖరు వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. టీడీపీ, బీజేపీ మూడున్నరేళ్ల పాలనలో రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ముఖ్యంగా బీజేపీఅధికారంలో ఉన్న ఎనిమిది రాష్ట్రాల్లో రైతు ఉద్యమాలు పెరిగాయని చెప్పారు.బీజేపీ అధికారంలోకి వస్తే సోమనాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తామని, పంటలకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదన్నారు. దీనిపై తాము పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కాశీపేరయ్య,నందిపల్లి దేముళ్లు, కాశి సన్యాసి, ఈ. నరసింహమూర్తి, నందిపల్లి తాతబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి అయ్యన్న పూజలు

దేవరాపల్లి : మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి హీరో మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెయ్యి చేతుల గణపతిని మంత్రి అయ్యన్నపాత్రుడు సోమవారం సాయంత్రం సందర్శించనున్నారు. ఈ మేరకు ఉత్సవ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, విశాఖ రెడ్ ఎఫ్ఎం ప్రతినిధులు కూడా హాజరవుతారని తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

దేవరాపల్లి : మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో బాలు టిఫిన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడ్ని ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బాధితులను ఆదుకుంటాం


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గవిరెడ్డి సన్యాసినాయుడు

చీడికాడ : నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా..తాము అండగా ఉంటామని జీఎస్ఎన్ ట్రస్ట్ ఛైర్మన్ జి. సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని వరహాపురంలో ఈనెల24న పిడుగు పడి బాలిబోయిన రాములమ్మ, మిస్కా పార్వతి మృతి చెందిన విషయం విధితమే. ఈమేరకు ఆదివారం ఆయన ఈ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పునఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరైనా ప్రమాదాలకు గురైతే ఆ కుటుంబానికి తమ వంతు సహాయం అందజేస్తామన్నారు. పిడుగుపాటు బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమాతో సంబంధం లేకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి చెరో రూ.5లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబు, కె. కోటపాడు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, ట్రస్టు కార్యదర్శి ఎల్‌పీ నాయుడు, ట్రస్టు సభ్యులు గేదెల జగన్నాథం, బండారు సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం


కొండపాలెంలో హోమాలు చేస్తున్న దృశ్యం

రోలుగుంట : స్థానిక లక్ష్మిగణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎనిమిది మంది దంపతులు పాల్గొన్నారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంటు సూర్య సన్యాసి దేముళ్లు, జోగాడ రమణ, గాలి అర్జున తదితరులు పాల్గొన్నారు.

చదువే కాదు..ఆటలూ ముఖ్యమే


క్రీడాకారులను అభినందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎస్ఐ, తదితరులు

దేవరాపల్లి : విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని యాదవ యూత్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, ఎస్ఐ డి.ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కాగా పోటీల్లో విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన 30 జట్లు పాల్గొన్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన రాజాం గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలవడంతో నిర్వాహకులు వారికి రూ.5 వేల ప్రథమ బహుమతి అందించారు. ద్వితీయ బహుమతి దేవరాపల్లికి చెందిన వైష్ణవి జట్టుకి రూ. 3 వేలు, తృతీయ బహుమతి కింద తామరబ్బ పంచాయతీ పాతబొడ్డపాడు జట్టుకి రూ. 2 వేలు ఇచ్చారు. అంతకుముందు జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి దేవరాపల్లి జట్టుకు క్రీడా దుస్తులు అందజేశారు. పోటీలు పీఈటీలు గోకాడ రామునాయుడు, శంకర్ పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల దొంగలు అరెస్ట్


అరెస్టు చేసిన యువకులతో ఎ. కోడూరు పోలీసులు

కె.కోటపాడు : మండలంలోని మేడిచర్ల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లు చోరీకి పాల్పడిన ఇద్దరు యువకులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఎ.కోడూరు ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు..గత ఏడాది ఫిబ్రవరిలో మేడిచర్ల ఉన్నత పాఠశాలలోని 11 కంప్యూటర్లు చోరీకి గురయ్యాయి. పాఠశాల ఉపాధ్యాయుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఈశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఆదివారం అదే గ్రామానికి చెందిన పొట్లాడ వెంకటరమణ, బొడ్డు నారాయణపాత్రును అరెస్ట్ చేసి, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు.


వ్యాపార వీధిలో రోడ్డుపై మురుగునీటితో కలిసిన వర్షపు నీరు


సాయిలక్ష్మి థియేటర్ ఎదురుగా రోడ్డుపై వర్షపునీరు

చెరువులను తలపిస్తున్న
రహదారులు

చోడవరంటౌన్: పట్టణంలోని ఇటీవల కురిసిన వర్షాలతో చోడవరంలోని పలు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో కాలువలు పూడుకుపోవడం, ఆక్రమణలకు గురికావడంతో ఏ మాత్రం వర్షం పడినా కాలువల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ముఖ్యంగా ఆంధ్రాబ్యాంకు రోడ్డు, షిర్డీసాయి ఆలయ ప్రాంతం, ప్రేమసమాజం రహదారి, సాయిలక్ష్మీ థియేటర్ రహదారి, రెల్లివీధి, చోడవరం ప్రధాన రహదారి తదితర ప్రాంతాలలో పూర్తిగా జలమయమవుతున్నాయి. వర్షం పడేటప్పుడు రహదారులు జలమయమవుతున్నాయి. అలాగే రహదారికి పక్కనే ఉన్న వీధి కుళాయి పైపుల్లోకి మురుగునీరు చేరుతుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


రెల్లి వీధిలో వర్షపునీరు


బోళ్ల వీధిలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు


ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపునీరు


లక్షపత్రిపూజ నిర్వహిస్తున్న అర్చకులు

గణపతికి ఘనంగా లక్షపత్రి పూజ

చోడవరం టౌన్: పట్టణంలోని కోఆపరేటివ్ కాలనీ ఇందిరా పార్కు వద్ద నెలకొల్పిన గణేశునికి బాలగణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లక్షపత్రి పూజ నిర్వహించారు. గణేషునికి ఇష్టమైన వివిధ పత్రులతో అర్చకులు, భక్తులు విశేషపూజలు నిర్వహించారు. అంతకుముందు మండపంలో రుద్రాభిషేకాకం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో సహస్రలింగార్చన


సహస్రలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

చోడవరం రూరల్: మండలంలోని పీఎస్ పేట బ్రాహ్మణవీధిలో గల లక్ష్మీగణపతి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో సహస్ర లింగార్చన నిర్వహించారు. 126వ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రముఖ వేదపండితులు ధవళ రామం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో గణష్ మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

కుంకుమ అలంకరణలో
స్వయంభూ విఘ్నేశ్వరుడు



చోడవరం టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి వారు ఆదివారం భక్తులకు కుంకుమ అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, చలపతి, స్వామి వారిని కుంకుమతో అలంకరించి విశేష పూజలు నిర్వహించా రు. అధిక సంఖ్యలోభక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి ప్రథమ వార్షికోత్సవం


కొండపాలెంలో హోమాలు చేస్తున్న దృశ్యం

రోలుగుంట : స్థానిక లక్ష్మిగణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎనిమిది మంది దంపతులు పాల్గొన్నారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంటు సూర్య సన్యాసి దేముళ్లు, జోగాడ రమణ, గాలి అర్జున తదితరులు పాల్గొన్నారు.

కోటవీధిలో దొంగతనాలు

చోడవరం టౌన్: స్థానిక కోటవీధిలో దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇంటి ముందు నిలిపి ఉంచిన వాహనాల విడిభాగాలు చోరీకి గురవుతున్నాయన్నారు. పట్టపగలు ద్విచక్రవాహనాల్లో పెట్రోల్ చోరీకి గురవుతున్నాయన్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించి చిల్లర దొంగతనాలు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

అలరించిన సంగీత విభావరి

చోడవరం టౌన్: స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం కళావేదికపై శనివారం రాత్రి స్వరమాలిక విశాఖ పట్నం వారిచే నిర్వహించిన సంగీత విభావరి(అమృత వర్షిణి) ఆర్కెస్ట్రా పలువుర్ని అలరించింది. రోలుగుంట తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం అప్పలనాయుడును ఘనంగా సత్కరించారు.


భగవద్గీతను ఆలపిస్తున్న అప్పలనాయుడు

విద్యార్థులకు పోటీలు రేపు

చోడవరం రూరల్: మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం వెంకన్నపాలెం గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వా´వాకులు పాము అర్జునరావు ఆదివారం తెలిపారు. ఆ రోజు సాయంత్రం ఆరు నుంచి జరిగే ఈ పోటీల్లో తెలుగు భాషకు సంబంధించిన అంశాలపై క్విజ్, వ్యాసరచన, వకృత్వపోటీలు,ఆరో తరగతి, అంతకన్నా ఎక్కువ తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొన వచ్చునని తెలిపారు.

గణేష్ మండపాల వద్ద అన్న సమారాధన



చోడవరం రూరల్: మండలంలోని అంభేరుపురం గ్రామం మగతా కల్లాల వద్ద ఆదివారం భారీ అన్నసమారాధన గావించారు. ముందుగా విఘ్నేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి మత్స్యరాజు, ఎంపీటీసీ సభ్యుడు సూరిశెట్టి గోవింద, విశాఖ డెయిరీ డైరెక్టర్ దాడి గంగరాజు, కనిశెట్టి రాము నాయుడు, గ్రామపెద్దలు వేగి శ్రీను, వేగి ముత్యాలనాయుడు, గ్రామ ఉపసర్పంచ్ శరగడం ప్రసాద్, యేడువాక సత్యారావు, యేడువాక లక్ష్మణకుమార్‌తో పాటు అంభేరుపురం, గోవాడ, గజపతినగరం గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం గణేషుని అనుపు మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిఎస్.పేటలోని బొడ్డపాటి లక్ష్మణరావు ఇంటి సమీపంలో స్టార్‌బాయ్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద అన్నసమారాధన నిర్వహించారు.

చోడవరం టౌన్‌లో......

చోడవరం పట్టణంలోని పిల్లావారితోట అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోని గణేష్ మండపం వద్ద భారీ అన్నసమారాధన గావించారు. జి.సాంబ, కె.రామునాయుడు, బి.శ్రీను, సకలా సూరిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అధ్వానంగా సంత స్థలం

మాకవరపాలెం: సంత స్థలం అధ్వానంగా వుండడంతో చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో వున్న సంతను ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నారు. ఈ సంతకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వస్తారు. సంత నిర్వహించే ప్రదేశం తుప్పలు, చెత్తతో దర్శనమివ్వడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంతలో బురదతో పాటు చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రతీ ఏటా లక్షల్లో ఆదాయం వస్తున్నా మండల పరిషత్ అధికారులు సంతలో మౌలిక వసతులు కల్పించడంలేదని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యలోపం అధికంగా వుండడంతో సంతలో దుకాణాలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతోందని, దీంతో రోడ్లపై దుకాణాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొంటున్నారు. రోడ్లపై దుకాణాలు నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పోలీసులు దుకాణాలను తొలగిస్తున్నారు. ప్రతీ మంగళవారం ఆశీలు చెల్లించినా సంతలో దుకాణాలు నిర్వహించలేని పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి సంతను శుభ్రం చేయాలని వ్యాపారులు కోరుతున్నారు.

జువాలజీ పోస్టు భర్తీ చేయరూ!

కృష్ణాదేవిపేట : గొలుగొండ మండలం కేడీపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ పోస్టు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.కళాశాలలోతరగతులు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా.. జువాలజీ సిలబస్ జరగడం లేదు. గతంలో ఇక్కడ కాంట్రాక్ట్ అధ్యాపకురాలిని నియమించారు. ప్రస్తుతం ఆమెను కొనసాగించే ఉత్తర్వులు జారీ కాలేదు. దీంతో ప్రథమ, ద్వితీయ సంవత్సరం (300 మంది) విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

బురదమయంగా కస్తూర్బా పాఠశాల రోడ్డు



బురదతో వున్న కస్తూర్బా పాఠశాల రోడ్డు

మాకవరపాలెం: కస్తూర్బా పాఠశాల రోడ్డు బురదమయంగా వుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు విడుదలైనప్పుడు రహదారి స్థలం లేదని అధికారులు షాకులు చెప్పి పనులు చేయకుండా వదిలేశారు. తీరా నిధులు వెనక్కి వెళ్లినప్పుడు రోడ్డు పనులకు అడ్డంకి లేదని అదే అధికారులు చెపుతున్నారని బీమబోయినపాలెం సర్పంచ్ సూరెడ్డి తలుపులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి అయ్యన్నపాత్రుడు నిధులు మంజూరు చేసినప్పటికీ రోడ్డు నిర్మాణం చేసే స్థలం వివాదంలో వుందని అధికారులు చేతులెత్తేయడంతో నేటికీ పనులు పూర్తిచేయలేకపోయామన్నారు. రహదారి మొత్తం బురదగా మారడంతో పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండకు ఆనుకొని పాఠశాల వుండడం వల్ల రాత్రిపూట పాములు, పురుగులతో ఇబ్బందులు పడుతున్నామని పాఠశాల ప్రత్యేక అధికారి శరితాదేవి తెలిపారు.

పాడైన పైపులైన్లు..నీరు లేక ఇక్కట్లలో ప్రజలు

కృష్ణాదేవిపేట: గొలుగొండ మండలం సీహెచ్‌నాగాపురంలో మూడురోజులుగా ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై అధికారులకు, పాలకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుమారు మూడు వేల మంది జనాభా వుండగా నాలుగు బోర్లు, వాటర్ ట్యాంకు వుంది. ట్యాంకు పైపులైన్లు మరమ్మతులకు గురికావడంతో పబ్లిక్ కుళాయిల ద్వారా ప్రజలకు నీరు అందడంలేదు.

అరకొర సేవలతో అవస్థలు

- అలస్యంగా తెరుచుకుంటున్న కార్యాలయాలు
- దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్న అధికారులు
- మంత్రుల పర్యటనలు, పల్లెనిద్ర కార్యక్రమాల సమయాల్లో పూర్తిస్థాయిలో హాజరు
- పూర్తిస్థాయిలో ప్రజలకు అందని సంక్షేమ పథకాలు
- పట్టించుకోని జిల్లా స్థాయి ఉన్నతాధికారులు

మాకవరపాలెం: ఉద్యోగులు సకాలంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ప్రజలకు సేవలు అందించాలని ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా ఇక్కడ మాత్రం ప్రజలకు అరకొర సేవలు అందుతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం బయోమెట్రిక్ విధానం అమలు చేసినప్పటికీ అధికారుల తీరు మాత్రం మారలేదని చెప్పాలి. చిన్న పనికైనా నాలుగైదుసార్లు ప్రదక్షిణలు చేస్తే తప్ప పనులు కావడంలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఒకే చోట రెవెన్యూ, మండల పరిషత్, ఉపాధి శాఖ, వెలుగు, వ్యవసాయశాఖ, విద్యుత్, పోలీస్, ఆరోగ్యం, హౌసింగ్, పశువైద్య, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖలు వున్నాయి.ఈ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం బయోమెట్రిక్ విధానం అమలు చేసినప్పటికీ వారు తీరులో మార్పు రాలేదు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై కూడా ఉదాసీనత చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో అధికారుల తీరు ఇలా వున్నా ఇక్కడ వున్న పాలకులకు పట్టకపోవడం గమనార్హం.

అనకాపల్లి నుంచి రాకపోకలు

ఇక్కడ పనిచేస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనకాపల్లి నుంచి ప్రతి రోజూ బస్సులో వస్తూ వెళుతుంటారు. దీనికి తోడు ఉదయం 11గంటలకు తలుపులు తెరిచి సాయంత్రం నాలుగు గంటలకే తలుపులు



మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయం

మూసివేస్తారు. ఎంపీడీవో స్థాయి నుంచి అటెండర్ వరకు దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడకు ప్రతి రోజు లబ్ధిదారులు ఉపాధి జాబ్‌కార్డులు, పింఛను, పారిశుధ్యం, ప్రభుత్వ పథకాలు వంటి సమస్యలపై వస్తున్నా వారి సమస్యలు పూర్తికాకుండానే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. దీంతో సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ సమావేశాలు, సమాచారం ప్రజలకు చేరడం లేదనే వాదన వినిపిస్తోంది. మన గ్రామం- మన విశాఖ వంటి కార్యక్రమం గురువారం నిర్వహించాల్సి వుండగా శనివారం నిర్వహించడం విశేషం.

అధ్వానంగా వైద్య సేవలు

ఇక వైద్య సేవలు మరీ అధ్వానంగా వున్నాయి. విశాఖపట్నం నుంచి వైద్యులు రాకపోకలు జరపడంతో వైద్య సేవలు అంతంతమాత్రంగా అందుతున్నాయి. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నర్సీపట్నం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సివస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ విశాఖపట్నం నుంచి ప్రతీ రోజూ 11 గంటలకు చేరుకుంటోంది. వున్న కొద్దిపాటి సమయం కూడా సమావేశాలకు రెవెన్యూ ఫైళ్లు చూసేందుకు సరిపోతుంది. దీంతో ప్రజల సమస్యలు చాలావరకు పెండింగులో వుంటున్నాయి. రెవెన్యూ శాఖలో వున్న సిబ్బంది దూర ప్రాంతాల నుంచి రాకపోకలు జరపడంతో భూములు అన్‌లైన్‌తో పాటు గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నాయిని రైతులు పేర్కొంటున్నారు. ట్రాన్స్‌కో అధికారులు ప్రజలకు అందుబాటులో వుండరని వినియోగదారులు తెలిపారు. స్థానికంగా వుండకపోవడంతో రాత్రి సమయాల్లో విద్యుత్ అంతరాయం కలిగితే మరునాడు ఉదయం వరకు వేచి వుండాల్సిందేనని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు సమావేశాలకు కూడా ఈ శాఖ అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. పశువైద్య శాఖ అధికారులు రైతులకు అందుబాటులో వుండకపోవడంతో ప్రైవేట్ వైద్య సిబ్బంది ద్వారా రైతులు పశువు సేవలను పొందుతున్నారు. వీరు ఉదయం 11 గంటల వరకు కార్యాలయం తెరవరు తెరిచినా వైద్యాధికారి వుండరు అనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు ప్రభుత్వం రైతులకు పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నా రైతులకు తెలియకపోవడం గమనార్హం. ఇదిలావుండగా వ్యవసాయశాఖ అధికారులు దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.దీంతో ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా రైతులకు చేరలేదని ఆరోపిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి, పంచాయతీరాజ్ శాఖ అధికారి విశాఖపట్నం నుంచి వస్తుంటారు. వీరు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి. వీరు దూర ప్రయాణాల వల్ల ప్రభుత్వ అభివృద్ధి పనులు చేసిన వారు బిల్లుల కోసం మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

పెరుగుతున్న రెవెన్యూ సమస్యలు

పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు కూడా దూర ప్రాంతాల నుంచి ప్రయాణాలు చేసి రావడం, మళ్లీ మధ్యాహ్నమే ఇంటిబాట పట్టడంతో గ్రామాల్లో పారిశుధ్యం పనులతో పాటు రెవెన్యూ సమస్యలు పెరుగుతూనే వున్నాయి. అధికారుల పనితీరును చూసే మండల ప్రత్యేక అధికారి మండలానికే రావడమే గగనంగా మారింది. ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రమే వస్తుంటారు. అది కూడా రెండు నెలలకు ఒక సారి మాత్రమే మండలానికి హాజరుకావడం విశేషం. ఇదే అదును చూసి మండల ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా దూరప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

తూతూ మంత్రంగా గ్రామసభలు

కృష్ణాదేవిపేట: గ్రామాల్లో అధికారులు తూతూ మంత్రంగా గ్రామ సభలను నిర్వహిస్తున్నారు. ఈ సభలకు అధికారులు హాజరు కావడంలేదు. దీంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ఏఎల్‌పురం పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ఆడిట్ నిర్వహించి గ్రామసభను నిర్వహించారు.



ఏఎల్‌పురం గ్రామసభలో అధికారులు లేని దృశ్యం

ఈ సభకు ఉపాధి హామీ పథకం సిబ్బంది, వెలుగు సిబ్బంది తప్ప మండల స్థాయి అధికారులు ఎవరూ పాల్గొనలేదు. ఉపాధి హామీ పథకం పింఛన్లు ఇతర వివరాలకు సంబంధించి ఆడిట్ నిర్వహించి ప్రజలకు ఈ గ్రామసభల ద్వారా అధికారులు వివరించాల్సి వుంది. అధికారులు రాకపోవడంతో ప్రజలు వెనుదిరిగారు.ఇటువంటి గ్రామసభలు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. చంద్రన్న బీమా నగదు త్వరితగతిన రాలేదని లబ్ధిదారులు ఈ సభల్లో ఫిర్యాదు చేశారు.ఇప్పటికైనా సంబంధిత డివిజన్, జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామాల్లో నిర్వహించే ఉపాధి హామీ పథకం గ్రామసభలు అధికారులతో ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

300 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు

కృష్ణాదేవిపేట: పాతకృష్ణాదేవిపేటలో ఎన్‌ఆర్ఐ రఘు ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఆదివారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కేజీహెచ్, స్టీల్‌ప్లాంట్‌లో ప్రముఖ వైద్య నిపుణులు రోగులకు వైద్యసేవలందించారు. ఈ శిబిరానికి ఏఎల్‌పురం, పాతకేడీపేట, నాగాపురం, కుమారపురం, పల్లావూరు తదితర గ్రామాల నుంచి రోగులు పాల్గొన్నారు. వీరికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో స్థానిక సత్యసాయిబాబా సభ్యులు అన్న సమారాధన చేసి 60 మంది నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాసరావు, శైలజారాణి, ప్రకాశరావు, ఎన్‌ఆర్ఐ రఘు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



ఇందేశమ్మవాక వద్ద ప్రవాహిస్తున్న వరహానది

ఉధృతంగా ప్రవహిస్తున్న వరహా, సర్పా నదులు

కోటవురట్ల: వరహా, సర్పా నదుల్లో నీటి ప్రవాహం ఉధృతమైంది. గత మూడు రోజులుగా నది పరివాహక ప్రాంతంతోపాటు మండలంలో కూడా భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. రెండు వైపులా గట్టులకు సమాంతరం నీరు ప్రవహించడంతో నదీ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తమయ్యారు. ఈ రెండు నదులకు వరద ముంపు వచ్చే అవకాశం ఉందని ఆయా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం కూడా భారీ వర్షం కురిసింది. మండలంలో గెడ్డలు, వాగులు, పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలో తాండవ, దుగ్గాడ కాలువల్లో నీరు పారుతుండడంతో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

కుండపోత...

మండలంలో ఆదివారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. సుమారు గంటన్నరపాటు గొట్టివాడ, పాతరోడ్డు, రామచంద్రపురం, పందూరు గ్రామాల్లో భారీ వర్షం పడింది. పాతరోడ్డు జంక్షన్ సమీపంలో ఉరుములతోపాటు పిడుగులు పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.



దుగ్గాడ కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం

ఇంటర్వ్యూలు పూర్తి : ఎంపీడీఓ

కోటవురట్ల: వివిధ కార్పొరేషన్ల ద్వారా మండలానికి 285 యూనిట్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ సుబ్బలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని, బ్యాంకు అధికారులు అంగీకరించిన అభ్యర్థుల జాబితాను స్టీరింగ్ కమిటీ ఆమోదంతో రుణాలకు సిఫారసు చేస్తామని చెప్పారు. వచ్చే నెల 30 నాటికి కొత్త రుణాల మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. 285 యూనిట్లకు 924 మంది అభ్యర్థులు రుణాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకున్నారని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 63 యూనిట్లు, మంజూరు కాగా 197 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 110 యూనిట్లు మంజూరు కాగా 369 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని ఆమె తెలిపారు. కాపు కార్పొరేషన్ ద్వారా 100 యూనిట్లు మంజూరు కాగా 316 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 8 యూనిట్లు మంజూరు కాగా, 20 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఎస్టీలకు నాలుగు యూనిట్లు మంజూరు కాగా, 20 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు.

ఒడ్డిమెట్టలో లక్ష్మీగణపతి హోమం

నక్కపల్లి : మండల పరిధి ఒడ్డిమెట్ట వినాయక ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష్మీగణపతి హోమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ వేదపండితుడు గాడేపల్లి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పండితులు హోమాన్ని నిర్వహించారు. అంతకుముందు అర్చకుడు జయంతి గోపాలకృష్ణ స్వామివారికి పూజలు చేశారు. సోమవారం కూడా పెద్ద ఎత్తున భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు.

హోమక్రతువుకు అయ్యే ఖర్చులనుపాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అందజేశారని దేవవర ం సర్పంచ్ దేవర సత్యనారాయణ చెప్పారు.



ఒడ్డిమెట్ట ఆలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్న పండితులు



ఉన్నత పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

అపూర్వ కలయిక

- నక్కపల్లి ఉన్నత పాఠశాల వేదిక
- 27 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

నక్కపల్లి : నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1989-90కి చెందిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు కలుసుకున్నారు. సుమారు 27 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరంతా ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పాతజ్ఞాపకాలు నెమర వేసుకున్నారు. పరిచయం చేసుకునే వరకూ కొందరు గుర్తుపట్టుకోలేకపోయారు. పలు ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమకు చదువునేర్పిన సరస్వతీ నిలయం వేదిక కావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పలువురు అన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల్లో ప్రసాదరావు, సూర్యనారాయణమూర్తి, శేషాచార్యులు సహా స్థానిక తెలుగు పండితులు డాక్టర్ వేదాల గాయత్రీదేవి, ఎన్.వి.ఎస్.ఆచార్యులను పూర్వపు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికలను బహూకరించారు.



విశ్రాంత ఉపాధ్యాయుడు శేషాచార్యులను సత్కరిస్తున్న దృశ్యం

రూ. 8 వేలకు దక్కించుకున్న పది కిలోల లడ్డూ

నక్కపల్లి : మండలంలోని రాజయ్యపేట గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం లడ్డూ ప్రసాదం వేలం నిర్వహించారు. రాజయ్యపేట యువ సేవా సంఘం నిర్వహించిన వేలం పాటలో అదే గ్రామానికి చెందిన పిక్కి కోటి రూ.ఎనిమిది వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిక్కి తాతియ్యలు, మాజీ సర్పంచ్ గోసల కాసులమ్మ, గ్రామస్థులు పిక్కి రాంబాబు, ఎం.నగేష్, గంగరాజు, ఎం.రాంబాబు, పి.రమణ, పోతురాజు, చిన్నారి పాల్గొన్నారు.



లడ్డూ వేలం వేస్తున్న దృశ్యం

మండల సమావేశం రేపు

కోటవురట్ల: స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో మంగళవారం ఎంపీపీ అయ్యిపురెడ్డి వరహాలమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ సుబ్బలక్ష్మి తెలిపారు. సమావేశానికి సభ్యులు, మండల స్థాయి అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలని కోరారు.

రేవుపోలవరంలో రంగవల్లి పోటీలు

ఎస్.రాయవరం : మండలంలోని రేవుపోలవరం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భాగంగా ఆదివారం సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను వేశారు. సుమారు 50 మంది యువతులు, మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. సాయంత్రం వారికి బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహకాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ అధ్యక్షుడు సీహెచ్ మాధవస్వామి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలు జరుగుతున్న దృశ్యం

ప్రభుత్వ ఐటీఐలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

పాయకరావుపేట : స్థానిక ప్రభుత్వ ఐటీఐలో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి కోపా(కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్) ట్రేడ్‌లో భర్తీ కాకుండా మిగిలి ఉన్న 9 సీట్లకు మూడవ విడత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎం.కనకారావు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు తమ ఐటీఐ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


రాజుకోడూరులో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు

జోరుగా... హుషారుగా..!

- వర్షాలతో ఊపందుకున్న ఖరీఫ్ పనులు
- ముమ్మరంగా నారుతీత, దమ్ములు
- అదును దాటిపోతుండడంతో శరవేగంగా నాట్లు వేస్తున్న రైతులు
- పొంగి ప్రవహిస్తున్న మేజర్, మైనర్ శారదా నదులు

రాంబిల్లి : మండలంలో ఇటీవల పడిన వర్షాలతో ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా శారదా నది పరి వాహక ప్రాంతాల్లోని రైతులు నారుతీత, దమ్ములు శరవేగంగా చేపడుతున్నారు. మండ లంలో చాలామంది రైతులు వర్షాధారంగానే పంటలు సాగిస్తున్నారు. అయితే ఖరీఫ్ ప్రారంభంలో కరుణించిన వరుణుడు తరువాత ముఖం చాటేశారు. నదులనే నమ్ముకొని రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధమైన తరుణంలో నీరు లేక రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఆకుమడులు ఎండి పోయే స్థితికి రావడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మండలంతో పాటు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు పడడంతో మేజర్, మైనర్ శారదా నదులు జోరుగా ప్రవహిస్తున్నాయి. దీంతో పొలాలు, కాలువలు నీటితో కళకళలాడుతు న్నాయి. వారం రోజులుగా రైతులు పొలాలను నాట్లు వేసేందుకు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. మండ లంలోని సుమారు 9600 ఎకరాల్లో వరినాట్లు వేసేందుకు రైతుల లక్ష్యం కాగా కేవలం సుమారు 600 ఎకరాల్లో వరినాట్లు పడినట్లు వ్యవసాయాధికారి గాయత్రి తెలిపారు.నాట్లు వేసే రైతులకు అవసరమైన సూచనలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కాగా 100 నుంచి 150 కేజీల సింగిల్ సూపర్ పాస్ఫేట్‌ను దమ్ములో వేసి కలయదున్ని తరువాత నాట్లు వేసుకోవాలన్నారు.ఉడుపులు అయిన తరువాత 20 కేజీల జింకును ఇసుకలో కలిపి వేయాలన్నారు. ఉడుపులు ఉడిసిన వారం తరువాత 30 కేజీల పోటాష్ వేయాలన్నారు. సింగిల్ సూపర్ పాస్ఫేట్,జింక్‌ను కలిపి ఒక్కసారే వేయరాదన్నారు. జింకు వాడటం వలన సూక్ష్మపోషకాల సమస్యలు తలెత్తవ న్నారు. జిప్సం వాడటం వలన చౌడు సమస్యలను నివారించవచ్చున న్నారు. తద్వారా భూమి సారవంతమై మంచి దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారిణి గాయత్రి తెలిపారు.


ఫంచదార్లలో నాట్లు వేస్తున్న మహిళలు


నారాయణపురంలో నారుతీత


కొత్తూరు వద్ద మేజర్ శారదా నది పరవళ్లు

350 మందికి నేత్ర వైద్య పరీక్షలు


కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం : మండల కేంద్రంలోని ప్రశాంతి పాలి టెక్నిక్ కళాశాల ఆవరణలో ఆదివారం నేత్ర వైద్య శిబిరం జరిగింది. బ్రాండిక్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 350 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, 70 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ భారత ప్రతినిధి దొరస్వామి మాట్లాడుతూ ఇప్పటివరకు తాము 18 వైద్య శిబిరాలు నిర్వహించి, 200 మందికి కళ్ల ద్దాలు పంపిణీ చేశామన్నారు.

మునగపాకలో ముగ్గుల పోటీ



మునగపాక : మండల కేంద్రంలోని సాంబశివ కో వెల వద్ద గణేష్ నేతాజీ యూత్ ఆధ్వర్యంలో శని వారం రాత్రి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో వంద మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకులు కోరుకొండ గోపీ, దాడి సాంబశివ, బి. గణేష్, బూడిద శ్రీను, బీరా శ్రీను, ఆడారి పోలి సన్యాసిరావు, వెలగా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మండల ప్రత్యేకాధికారి శంకరరావు

రాంబిల్లి: ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని మండల ప్రత్యేకాధికారి శంకరరావు సూచించారు. శనివారం రాత్రి రాంబిల్లిలో జరి గిన 'ప్రజలే ముందు-పల్లె నిద్ర' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా శాఖా పరంగా పంచాయతీలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనుల గురించి వివరించారు. అనంతరం స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండలదేవునిపా లెం, వాడరాంబిల్లి గ్రామస్థులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, కొండలు ఆక్రమణకు గురవుతుండడంతో పశు గ్రాసం కొరత ఏర్పడుతుందన్నారు. అలాగే రాంబిల్లిలో పేరుకు 24 గంటల ఆస్పత్రి ఉన్నా.. రోగులకు సక్ర మంగా వైద్య సేవలందడం లేదని చెప్పారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, వైద్యం కోసం వెళ్లే వారిపై దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ప్రత్యేకాధికారి ప్రజా సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పీహెచ్‌సీలో సిబ్బంది రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూ చించారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని ఆదే


సమస్యలు వింటున్న అధికారులు

శించారు. మరోసారి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. అనంతరం అధికారులు రాంబిల్లి పీహెచ్ సీని, కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎంపీడీవో నిర్మల, ఈఓపీఆర్డీ పద్మజ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఉమా మహేష్, వైద్యాధికారిణి అనూష, వెలుగు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు శివ, పార్వతీబాయి. సర్పంచ్ పి. కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

అచ్యుతాపురం రూరల్ : మండలంలో పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది. తిమ్మరాజుపేటలో అశోక్ లిటిల్ సోల్జర్స్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనంలో గిరిజన యువతులను ఆహ్వానించి థింసా నృత్యం నిర్వహించారు. అలాగే ఉప్పవరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా అన్నదానం చేశారు.

తప్పిన ప్రమాదం

అచ్యుతాపురం రూరల్ : అనకాపల్లి నుంచి లోడుతో పూడిమడక వైపు వెళ్తున్న లారీ ఆదివారం అచ్యుతాపురం జంక్షన్‌కు సమీపంలోని హైస్కూల్ వద్ద ప్రమాదానికి గురైంది. లారీ వెనుక రెండు చక్రాలు ఊడి పోయాయి. సెలవు కావడంతో ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

సిట్ ఫిర్యాదులపై విచారణ

రాంబిల్లి : సిట్‌కు వచ్చిన ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతు న్నామని తహసీ ల్దార్ ఆదిమహేశ్వరావు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో జడ్‌చింతువా పంచాయతీ పరిధిలోని లోవపాలెం నుంచి సిట్‌కు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, విచా రణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదిమ హేశ్వరావు మాట్లాడుతూ ఇప్పటివరకు మండ లం నుంచి సిట్‌కు 22 ఫిర్యాదులు అందాయని, అందులో 15 దరఖాస్తులపై విచారణ జరిపి, కలెక్టర్‌కు నివేదిక అందజేశామని చెప్పారు. మరో 7 ఫిర్యాదులపై విచారణ నిర్వహిస్తున్నా మని ఆయన చెప్పారు.

ఆకట్టుకుంటున్న కురుక్షేత్ర వినాయకుడు


కురుక్షేత్రంలో కృష్ణుడు పాత్రలో విఘ్నేశ్వరుడు

అచ్యుతాపురం : పూడిమడక శివారు కడపాలెంలో యువ యూత్ ఏర్పాటు చేసిన కురుక్షేత్ర వినాయకుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సెట్‌లో కురు క్షేత్రం చివరి ఘట్టంలో కర్ణుడు, అర్జునుడు, శ్రీకృష్ణుడు మధ్య జరిగిన సన్నివేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే కడపాలెంలోయువస్టార్ యూత్ ఏర్పాటు చేసిన గోపికా గణపతి కూడా భక్తులను ఆకట్టుకుంటోంది.

భూముల వివరాల నమోదులో నిర్లక్ష్యం

మునగపాక : మండలంలోని రెవెన్యూ సిబ్బంది నిర్ల క్ష్యం వల్ల రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. పల్లపు ఆనందపురం, కుమారపురం, నాగవరం గ్రామాల్లో భూములు ఒకరు చేస్తుంటే...రికార్డుల్లో వేరేవార పేర్లు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్, డిజిటల్ విధా నం అని చెప్పడం తప్ప ఇంతవరకు ఈ భూముల వివ రాలు సరి చేయడం లేదు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు ఇవ్వమని వీఆర్‌ఓలను అడుగు తుంటే నోటరీ చేయించుకొని రావాలని చెబుతున్నారు. దీంతో రైతులకు,రెవెన్యూ సిబ్బందికి తరు చూ గొడవలు జరుగుతున్నాయి. ఈ రకంగానే కుమారపురంలో భూమి లేని వ్యక్తికి రికార్డుల్లో భూమి ఉన్నట్టుగా నమోదై ఉంది. భూమి ఉన్న వ్యక్తికి భూమి చూపించడం లేదు.ఈ విష యమై ఆయన అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసి నా.. పట్టించుకోవడం లేదని సంబంధిత రైతు అల్లవరపు రమణబాబు ఆరోపిస్తున్నారు.


పార్కు జంక్షన్ వద్ద..


చేపల బజారు రామాలయంలో..


వేల్పుల వీధిలో..


రింగు రోడ్డులో..

గం గణాధిపతయేనమః

అనకాపల్లి టౌన్/ కశింకోట రూరల్ : వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా అనకాపల్లి, కశింకోట మండలాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన స్వామి భక్తులతో విశేష పూజలందుకుంటున్నారు. పట్టణంలోని గవరపాలెం గంగిరేవు చెట్టు వద్ద సింహాద్రి అప్పన్న రూపంలో, పార్కు జంక్షన్ వద్ద కాణిపాకం వినాయకుని సెట్‌లో, చేపల బజారు వద్ద రామాలయంలో సర్పం నీడలో, చిననాలుగు రోడ్ల జంక్షన్‌లో నెమలి పింఛం ఆకారంతో దర్శనమిస్తున్నారు. అలాగే, వేల్పుల వీధి రామాలయం వద్ద

అనకాపల్లి, కశింకోట మండలాల్లో ఆకట్టుకుంటున్న వినాయక విగ్రహాలు

చైనా వస్తువులు మత్తులో పడ వద్దంటూ సందేశాన్నిచ్చేలా, సంతోషిమాత ఆలయ ముఖద్వారం, బొత్సవారి వీధి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రింగు రోడ్డులోని 17 అడుగుల వినాయకుడ్ని కొలిచేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

వినాయకుడ్ని దర్శించుకున్న మంత్రి గంటా, ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : పట్టణంలోని పూడిమడక రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్సు పక్కన ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి, కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.


పూడిమడక రోడ్డులోని వినాయక మండపంలో మంత్రి గంటా, ఎమ్మెల్యే పీలా పూజలు


సంతోషిమాత ముఖద్వారం వద్ద..


బొత్సవారి వీధిలో..


గోవర్ధన గిరిపై..


కశింకోట గోవిందరావు కాలనీలో..

బాధితులకు అందని ద్రాక్షలా 'ఎన్‌ఎఫ్‌బీఎస్'

అనకాపల్లి : జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్‌ఎఫ్‌బీఎస్) బాధితులకు అందని ద్రాక్షలా మారిందని అమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ కొణతాల హరినాథ్‌బాబు ఒక ప్రకటనలో ఆరోపించారు. భర్త చనిపోయిన భార్యకు ఈ పథకం ద్వారా రూ.20 వేలు ఇస్తున్నారని వివరించారు. అయితే చనిపోయిన వ్యక్తికి 15 ఏళ్ల కొడుకు ఉంటే ఈ పథకం వర్తించదని సంబంధిత జీవోలో పేర్కొనడం విచారకరంగా పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా అందించాలని కోరారు.

అధికారుల సమీక్ష వాయిదా

కశింకోట రూరల్ : ఇక్కడి ఆర్‌ఈసీఎస్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం జరగాల్సిన మండల అధికారుల సమీక్ష సమావేశం వాయిదా పడినట్టు ఎంపీడీవో బీవీ సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మళ్లీ ఎప్పుడు నిర్వహించేది పత్రికాముఖంగా త్వరలో తెలియజేస్తామని వివరించారు.

అధికార పార్టీ నాయకుల వైఖరి మారాలి

సీపీఎం నాయకుల డిమాండ్

అనకాపల్లి రూరల్ : అనకాపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, పి.జగన్నాథం కోరారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

అధికారుల పర్యటనల సమయంలో టీడీపీ నాయకుల జోక్యం అధికంగా ఉంటోందని ఆరోపించారు. ఈ కారణంగా ప్రజా సంఘాలు, ప్రజలు తమ గోడును అధికారులకు వినిపించుకునే అవకాశం లేకపోతోందన్నారు. సీఎం చంద్రబాబు జన్మభూమి కమిటీలు రద్దు చేసినట్లు ప్రకటించినా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వారితోనే పలు కార్యక్రమాలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలతో కమిటీలు ఏర్పాటుచేసి అభివృద్ధిపై సమీక్షలు నిర్వహించాలని కోరారు. అలాగే పట్టణ జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులను నియమించాలని, జీవో నంబరు 279ను శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూరగాయల మార్కెట్‌లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

పట్టణంలో బురద నీటి సమస్య పరిష్కరించాలి

అనకాపల్లి : పట్టణానికి వారం రోజులుగా తాగు నీరు బురదమయంగా వస్తున్నా జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పట్టించుకోకుండా వెళ్లిపోయారని ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు ఒక ప్రకటనలో ఆరోపించారు. శనివారం జీవీఎంసీ కమిషనర్ అనకాపల్లి పట్టణంలో పర్యటించినప్పటికీ ప్రధానమైన తాగునీటి సమస్యపై దృష్టి సారించ లేకపోయారని వాపోయారు. స్థానిక అధికారులు కూడా ఈ సమస్యను వివరించేలేదని పేర్కొన్నారు. తక్షణమే ఈ విషయమై దృష్టి సారించకుంటే అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి సత్యవతి

5 నుంచి ఆశ వర్కర్ల సమస్యలపై సమ్మె

అనకాపల్లి రూరల్ : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ ఐదో తేదీ నుంచి మూడు రోజుల పాటు సమ్మె చేపట్టనున్నట్టు ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.సత్యవతి తెలిపారు. ఆదివారం ఇక్కడ ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. ఆశా వర్కర్లకు నెలకు ఆరు వేల రూపాయల వేతనం చెల్లించాలని, గౌరవ వేతన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, పని భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్ల సాధనకు చేపడుతున్న సమ్మెను అంతా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు బి.రామలక్ష్మి, రొంగలి గణేశ్వరమ్మ, బంగారు అనురాధ, ఆర్.అరుణ, డి.వరలక్ష్మి, ఎస్.పద్మ, పి.సుజాత తదితరులు పాల్గొన్నారు.